సమాలోచన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
2-1-2026 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 332 పేజీలు: 16 వెల: 6.50

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# ఎపి 'సన్‌రైజ్ స్టేట్'

## పర్యాటకంగా ఆకర్షణీయం

### అరకులోయ కాఫీతోటలు, గిరిజన సంస్కృతికి ఎంతో ఆదరణ

### ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పర్యాటక ఆకర్షణీయ ప్రాంతమని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఇక్కడ సహజ సౌందర్యాలతో ఆకర్షణీయంగా, మనోహరంగా ఉంటాయని పేర్కొన్నారు. సూర్యోదయ రాష్ట్రంగా ఎపి ప్రకృతి అందాలను పంచుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2026 నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. జనవరి 1వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రఖ్యాత అరకు లోయలో ఉదయించిన తొలి సూర్యోదయం వీడియోను ఆయన సామాజిక మాధ్యమం "ఎక్స్"(ట్వీటరు) వేదికగా పంచుకున్నారు. ఈ అద్భుతమైన దృశ్యాలతో పాటు, రాష్ట్రాన్ని సన్‌రైజ్ స్టేట్‌గా అభివర్ణిస్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొగమంచు కప్పిన కొండల నడుమ నుంచి బంగారు వర్ణంలో ఉదయిస్తున్న సూర్యుడి దృశ్యాలు ఈ వీడియోలో కనువిందు చేశాయి. పోస్ట్ చేసిన కొద్ది సమయంలోనే ఈ వీడియోకు వేలాది వ్యూస్ రావడంతో పాటు, నెటిజన్ల నుంచి సానుకూల స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అద్భుత కానుకగా పలువురు కామెంట్లు చేశారు. తూర్పు కనుమలలో నెలకొని ఉన్న అరకు లోయ కాఫీ తోటలు, గిరిజన సంస్కృతి, ఉత్కంఠభరితమైన ప్రకృతి దృశ్యాలకు ప్రసిద్ధి. దేశంలోనే తొలి సూర్యోదయం పడే రాష్ట్రాల్లో ఒకటి కావడంతో పాటు, >>2

# ఆ ఐదు భూములకు విముక్తి

**22 ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములు నిషేధిత జాబితానుంచి తొలగింపు**

**మరో 4 రకాల భూములపై త్వరలో నిర్ణయం**

**రెండు నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపైనా నిర్ణయానికి అవకాశం**

**ఫేక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు చేస్తాం**

**మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్**



**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ కొత్త సంవత్సర కానుక నిచ్చింది. 22ఎ జాబితాలో ఉన్న 5 రకాల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. ఈమేరకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరంలో తొలి ఫైలుపై సంతకం చేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులకు, భూయజమానులకు ఉపశమనం కల్గించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశంతో గురువారం ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. మరో నాలుగు రకాల భూములపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశంలో చర్చించి వెనువెంటనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

మాజీ, ప్రస్తుత సైనికోద్యోగులకు మరియు స్వాతంత్ర్య సమర యోధులకు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 18.06.1954 కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రయివేట్ పట్టా భూములను 22ఎ జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అదే విధంగా కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచితే ఆ కొంత భూమిని సబ్ డివిజన్‌చేసి దాన్ని మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచి మిగిలిన భూమినంతా కూడా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. అయితే షరతులగల పట్టా భూములు, సర్వీసు ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుండి తొలగించినప్పటికీ రీసర్వే సమయంలో మరలా 22ఎలో చేర్చిన చుక్కల భూములు, గతంలో 22ఎ జాబితా నుండి తొలగించని చుక్కల భూములపై వెనువెంటనే గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అయితే ఐదు రకాల భూములకు సంబంధించి దాదాపు ఎనిమిది రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రమున్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలని అన్నారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ లేదా 10(1) రిజిస్టర్,అడంగల్స్, ఎస్ఎఫ్ఎ లాంటి పాత రెవెన్యూ రికార్డులు లేదా ఎసైన్మెంట్ రిజిస్టర్లు లేదా డీఆర్ రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్ లేదా రిజిస్ట్రేషన్ పత్రాలు లేదా 8ఎ రిజిస్టర్లు లేదా డికెటీ పట్టాల్లో ఏదైనా ఒకటిఉన్నా 22 ఎ జాబితా నుండి తొలగించాలన్నారు. అధికంగాపత్రాలు కావాలంటూ భూయజమానులను తిప్పుకోవద్దని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ భూములపైనా ఇప్పటికే జీవోఎం చాలాసార్లు చర్చించిందని, రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**ఈ యేడాది భూ నామ సంవత్సరం**

గత ప్రభుత్వం, వైఎస్సార్సీ నేతలు పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని, వాటిన్నింటిపైనా గత ఏడాదిన్నర కాలం నుండి సమగ్రంగా విచారణ చేయిస్తాన్నామని చెప్పారు. ఈ >>2

# ప్రభుత్వ బడులకు ఇక మహర్దశ

## రాష్ట్రంలో 935 స్కూళ్లకు ప్రధాని పథకం అమలు

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూ ఇయర్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది.కనీస వసతులు లేని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 2020 జాతీయ విద్యా విధానం ద్వారా సకల సౌకర్యాలు కల్పించడంతో పాటుగా నాణ్యమైన విద్యను సైతం అందించేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని వర్చువల్‌గా జరిగిన సమావేశంలో ఎపి ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కి తెలియచేసింది.

ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద రాష్ట్రంలోని 935 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసినట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయా స్కూళ్ల భవనాలు మౌలిక వసతులు, డిజిటల్ సౌకర్యాలు, అత్యాధునిక ల్యాబ్స్‌తో పాటు స్మార్ట్ తరగతి గదులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది.





**బాలబాలికలు అనారోగ్యానికి గురికావడంపై న్యాయస్థానం సీరియస్**

**నెలకు ఎన్ని హెల్త్ క్యాంప్‌లు? ఎన్నిసార్లు వైద్యపరీక్షలు?**

**అన్ని వివరాలతో నివేదిక ఇవ్వండి: హెల్త్ సెక్రటరీ, కమిషనర్‌కు హైకోర్టు ఉత్తర్వులు**

# సంక్షేమ హాస్టళ్లలో బాలల మరణాలా?

## 2016 నుంచి 45 మంది మరణించడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**విజయవాడ, జనవరి1,ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిధిలోని వసతి గృహాల్లోని బాలబాలికలు అనారోగ్యానికి గురవటంపై దాఖలైన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. 2016 నుంచి నేటి వరకు 45 మరణాలు సంభవించడం ఆందోళనకు గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. నెలకు హెల్త్ క్యాంపులు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు, వైద్యపరీక్షలు ఎన్నిసార్లు చేస్తున్నారో పూర్తి వివరాలు అందించాలని న్యాయస్థానం వైద్యారోగ్య శాఖను ఆదేశించింది. మృతులు కుటుంబాలకు పరిహారం చెల్లింపులో అనుసరిస్తున్న విధానమేమిటి, ఇప్పటి వరకు ఎందరికి పరిహారం చెల్లించారు వివరాలతో నివేది ఇవ్వాలని స్పష్టం చేసింది. నెలకు ఎన్నిసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారో వివరాలతో పాటు హెల్త్ క్యాంపుల ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణను కోర్టు ముందుంచాలని వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌ను ఆదేశించింది. విచారణను జనవరి 21కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, నిరంతర పర్యవేక్షణ కోసం ఎఎన్‌ఎం,హెల్త్ వాలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పి.రంజిత్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిధిలోని వసతి గృహాల్లోని బాలబాలికలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, నిరంతర పర్యవేక్షణ కోసం ఎఎన్‌ఎం (ఆగ్జలరీ నర్స్ మిడ్‌వైవ్స్), హెల్త్ వాలంటీర్లను నియమించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఉత్తరాంధ్ర కమిటీ ఆఫ్ గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధి పి.రంజిత్‌కుమార్ హైకోర్టులో పిల్ వేశారు. మృతుల కుటుంబాలకు రూ.20లక్షల పరిహారం చెల్లించేలా ఆదేశించాలని కోరారు. పిటిషనర్ తరఫు న్యాయవాది శ్రీకాంత్ వాదనలు వినిపించారు. 2016 నుంచి ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో 45 మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. అనారోగ్యానికి గురైన >>2

# అంతర్గత భద్రతపై పూర్తిస్థాయి నిఘా

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంతర్గత భద్రతపై పోలీస్‌శాఖ పూర్తిస్థాయిలో నిఘాను పెట్టింది. రాష్ట్రంలో ఉగ్రవాద సంస్థలకు సహకరిస్తున్న వారెవరు? వారికి ఏ రకమైన సహకారం వీరందిస్తున్నారు? స్థానికంగా ఉన్న వీరికి ఆయా సంస్థలకు ఎలా సంబంధాలు ఏర్పడ్డాయి? వంటి అంశాలపై ఇతర రాష్ట్రాల నిఘా వర్గాలతో కలిసి ఇటీవల రాష్ట్రంలో సంయుక్త ఆపరేషన్లు నిర్వహించాయి. ఇటువంటి కేసులకు సంబంధించి విజయనగరం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి కుట్రలో భాగస్వామ్యమయ్యారనే ఆధారాలతో సిరాజ్ రహిమాన్, సయ్యద్ సమీర్ అనే ఇద్దరు పాకిస్తాన్‌కు చెందిన ఎహెచ్ఐఎం గ్రూప్‌తో సంబంధాలున్నట్లు గుర్తించిన తెలంగాణ, ఆంధ్రా పోలీసులు జాయింట్ ఆపరేషన్ ద్వారా వారిని అరెస్టు చేశారు. దీంతో ప్రశాంతంగా ఉండే విజయనగరం జిల్లా ఒక్కసారిగా కంగుతింది. అన్నమయ్య జిల్లాలో అల్ ఉమా ఉగ్రవాదులతో సంబంధాలుండటంతో పాటు 1998 కోయంబత్తూరు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లో సంబంధాలుండి 1999లో నకిలీ డాక్యుమెంట్లతో స్థానికంగా ఉన్నవారిని >>2

# వాట్సప్ గవర్నెన్స్‌లోకి ద్రవిడ వర్సిటీ

## ఇక పరీక్షల ఫలితాలు 'మనమిత్ర' యాప్‌లో

**కుప్పం, జనవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ (మనమిత్ర)లో కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం భాగస్వామ్యమైంది. వర్సిటీలో ఇక నిర్వహించే అన్ని పరీక్షల ఫలితాలను విద్యార్థులకు వాట్సప్ ద్వారా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ పోస్టర్‌ను ప్రభుత్వ విప్, కడప పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఉపకులపతి ఆచార్య ఎం.దొరసామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్ కుమార్, అకడమిక్ డీన్ ఆచార్య కేశవమూర్తి, పరీక్షల నియంత్రణాధికారి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం >>2

# రేషన్ షాపుల్లో గోధుమ పిండి పంపిణి

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా ఇవాల్టి నుండి రేషన్ కార్డుదారులకు గోధుమ పిండి పంపిణీ చేస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లోని కార్డుదారులకు కిలో రూ.20కు గోధుమ పిండిని అందిస్తున్నామని ఎపి పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ ఎండి ఢిల్లీ రావు తెలిపారు.

ఇప్పటి వరకు దాదాపు 1800 టన్నుల గోధుమలను కేంద్రం ప్రభుత్వం నుంచి మన రాష్ట్రం తీసుకోలేదన్నారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి గోధుమలు తీసుకొని, వాటిని మిల్లుల ద్వారా కాకుండా పాత పద్దతిలో (తిరగలి ద్వారా)పిండి పట్టించి కార్డు దారులకు ఇస్తున్నామని చెప్పారు. దీని వల్ల గోధుమ పిండిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో గోధుమ పిండి పంపిణీ విజయవంతమైతే తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు.

# గ్రామీణ ప్రగతి పరుగులు

## పల్లెపండుగ 2.0తో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలు

## ఐదు జిల్లాల పరిధిలో అమరజీవి జలధారలు

## వన్యప్రాణి సంరక్షణకు హనుమాన్: డి.సిఎం పవన్



**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నామని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ప్రతి అడుగులో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ.. గ్రామీణాంధ్రప్రదేశ్ ప్రగతిని ముందుకు తీసుకుని వెళ్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ లక్ష్యాలను అనుగుణంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను అభివృద్ధి పథంలో నిలపుతున్నామ న్నారు. ఈ మేరకు డిసిఎం పవన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమాచార పత్రాన్ని అనుసరించి పవన్ కల్యాణ్ 2025లో తన పరిధిలోని ప్రతి శాఖపై, వాటిలోని విభాగా లపై నిరంతర పర్యవేక్షణచేస్తూ అభివృద్ధి కార్య క్రమాలను చేపటారు. పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు ఉప ముఖ్య మంత్రి సృష్టించారు ఫిబ్రవరి 2025 నాటికి ఆ గ్రామ సభల లక్ష్యాలు పల్లెపండగ 1.0 ద్వారా పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రోడ్లు, 22,500 మినీ గోకులాల, 15 వేలకు పైగా నీటి తొట్టెలు, లక్షకు పైగా ఫారం పాండ్స్ నిర్మించారు.

**పట్టాలెక్కిన అడవి తల్లి బాట**

పోరాట యాత్రలో గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి కష్టాలు తెలుసుకున్న పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. డోలీ మోతల రహిత గిరిజన గ్రామాలు లక్ష్యంగా అడవి తల్లిబాట కార్యక్రమాన్ని ఏప్రిల్ 2025లోపట్టాలెక్కించారు. పిఎం జన్మన్, ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 625 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అరకు నియోజకవర్గం, పెదపాడు గ్రామం ఈబృహత్తర కార్యక్రమానికి వేదికగా నిలిచింది. అడవి తల్లి బాటతో గిరిశిఖర గ్రామాలకు రోడ్లు వచ్చాయి..

**రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలతో పల్లెపండగ 2.0**

పల్లెపండగ 1.0 విజయం తాలూకు స్ఫూర్తితో అక్టోబర్ 26వ తేదీన పల్లెపండగ 2.0కి శ్రీకారం చుట్టారు. పల్లెపండగ 2.0కి రెట్టింపు నిధులతో రెట్టింపు అభివృద్ధి లక్ష్యంగా >>2



## మాజీ మంత్రి జోగి ఖాతాల్లోకి

# భారీగా నగదు మళ్లింపు!

## నకిలీ మద్యం కేసులో సిట్ నిర్ధారణ

### తాజాగా మూడో ఛార్జిషీటు కోర్టుకు సమర్పించిన సిట్

### ప్రధాన నిందితుడు అద్దేపల్లి నుంచి విడతలవారీగా జోగి ఖాతాలకు నిధులు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ కేసులో సిట్ మరో అనుబంధ చార్జిషీట్‌ను విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసింది.ఈ చార్జిసీట్‌లో స్కామ్‌లో అత్యధిక భాగం నిధులు మాజీ మంత్రి జోగి రమేష్ దక్కినట్లు స్పష్టం చేసింది. నకిలీ మద్యం కేసులో మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో 23 మంది అరెస్టయ్యారు. తాజాగా వేసిన చార్జిషీట్‌తో కలిపితే మొత్తం 24 మందిపై అభియోగాలు మోపారు. ఈ ముఠాకు సీసాలు, మూతలు సరఫరా చేసిన మనోజ్‌ను అరెస్టు చేయకపోయినా అతని పాత్రపై అభియోగపత్రం వేశారు. జోగి రమేష్‌కు ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలలో నకిలీ మద్యం తయారీ కేసుల్లో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు నుంచి విడతల వారీగా రూ.1.18 కోట్లు ముట్టిందని సిట్ తేల్చింది. అందులో రూ.45.06 లక్షలను జోగి రమేష్ ఆదేశాల మేరకు ఆయన సోదరుడు జోగి రాముకు నేరుగా అందజేయగా, మరో రూ.72.90 లక్షలను స్వర్ణ డెవలపర్స్ (జోగి రమేష్ సొంత సంస్థ) బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు గుర్తించింది.

సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు స్వర్ణ డెవలపర్స్ ఖాతా నుంచి జోగి రమేష్ వ్యక్తిగత ఖాతాలోకి భారీ మొత్తాల్లో మళ్లింపులు జరిగినట్లు నిర్ధారించింది. స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో డబ్బులు జమైన ప్రతి సందర్భంలోనూ అంతకు కొద్ది రోజుల ముందే ఏఎన్ఆర్ బార్ బ్యాంక్ ఖాతా నుంచి, అద్దేపల్లి జగన్‌మోహన రావు >>2

# తొలిరోజే పెను విషాదం..

# విషంతో పిల్లలను చంపి తండ్రి తనువు చాలించి..



మృతిచెందిన కుటుంబం (ఫైల్)

**భార్య అనారోగ్యంతో ముందే మృతి**

**కుటుంబంలోని నలుగురు ఒకేసారి మరణంతో విలపించిన తుడుములదిన్నె**

**నంద్యాల, జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండల పరిధిలోని తుడుములదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సురేంద్ర.. మహేశ్వరి అనే దంపతులకు ముగ్గురి సంతానం.. మహేశ్వరి గత ఆరునెలలక్రితం అనారోగ్యంతో బాధపడుతూ.. >>2

# వందేభారత్ స్లీపర్‌లు వచ్చేస్తున్నాయ్..



## 18 లేదా 19న గౌహతి-కోల్‌కతా మధ్య తొలి రైలు

**న్యూఢిల్లీ, జనవరి 1:** రైలు ప్రయాణికులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు త్వరలో పట్టాలెక్కుతున్నాయి. తొలి రైలు గువాహతి -కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురు >>2

## జర్మనీలో అగ్నిప్రమాదం 2లో

భవనంపై నుంచి దూకి తెలంగాణ విద్యార్థి మృతి

## భారీ అగ్నిప్రమాదం

40 మందికిపైగా మృతి

## రష్యాపై డ్రోన్ దాడి

24 మంది మృతి, 50 మందికి పైగా గాయాలు 5లో

02-01pg2exHMNWJQE.qxd:02-01pg2exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1





గురువారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో 'స్కిల్ ది నేషన్ ఛాలెంజ్'ను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# ఎపి 'సన్‌రైజ్ స్టేట్'

>> ఆర్థిక పునరుజ్జీవం, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను 'సన్‌రైజ్ స్టేట్'గా ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పోస్ట్ ఈ బ్రాండింగ్‌ను మరోసారి బలోపేతం చేసింది. దేశవ్యాప్తంగా అయోధ్య, గువాహటి వంటి ప్రాంతాల నుంచి కూడా తొలి సూర్యోదయం వీడియోలు షేర్ అయిన నేపథ్యంలో, సిఎం పోస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక రాష్ట్ర ప్రజలందరికీ సిఎం చంద్రబాబు గురువారం మరో పర్యాయం "ఎక్స్" వేదికగానే 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాలను అందించిందని అలానే ఎన్నో మైలురాళ్లను చేరుకుందని తెలిపారు. ఏ రంగంలో చూసినా 2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదని నాటి విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలను, సమస్యలను, సవాళ్లను అధిగమించి గొప్ప పురోగతి సాధించిన సంవత్సరంగా 2025 గుర్తుండిపోతుందని సిఎం చంద్రబాబు అన్నారు. ఇదే స్ఫూర్తితో ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం ప్రారంభమయ్యే 2026 నూతన సంవత్సరం అందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఎపి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ యేడాది మరెన్నో అడుగులు పడాలని కోరుకుంటూ అందరికీ హ్యాపీ న్యూ ఇయిర్ శుభాకాంక్షలు చెప్పారు.



న్యూఇయర్ సందర్భంగా గురువారం గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దంపతులు

# లోక్‌భవన్‌లో న్యూ ఇయర్ వేడుకలు

## పాల్గొన్న గవర్నర్ దంపతులు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్) విజయానంద్ దంపతులు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దంపతులు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్‌భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు అధికారులు. అనాధికారులు, స్వచ్ఛంధ సంఘాల వారు నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,సమీరా నజీర్ దంపతులను అభినందించారు.

# జోగి ఖాతాల్లోకి భారీగా నగదు మళ్లింపు!

>> వ్యక్తిగత ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా అయ్యాయి. 2022 జూన్ 20, 28, సెప్టెంబరు 1, 2024 మార్చి 5వ తేదీల్లో ఏఎన్ఆర్ బార్ బ్యాంక్ ఖాతా నుంచి అద్దేపల్లి జనార్దనరావు రూ.42.20 లక్షలు విత్‌డ్రా చేశారు. 2022 సెప్టెంబరు 5, 13, 15, 21, 2024 మే 28 తేదీల్లో స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో రూ.46 లక్షలు జమయ్యాయి. 2022 ఫిబ్రవరి 9, జూన్ 20, జులై 21, 2023 మార్చి 14, 21 తేదీల్లో అద్దేపల్లి జగన్‌మోహన్‌రావు రూ.24 లక్షలు విత్‌డ్రా చేశారు. 2022 మార్చి 9, సెప్టెంబరు 21, 23 తేదీల్లో స్వర్ణ డెవలపర్స్ ఖాతాలో రూ.26.90 లక్షలు జమయ్యాయి. మాజీ సీఎం జగన్ హయాంలో జోగి రమేష్ నేతృత్వంలో, ఆయన అండదండలతో అద్దేపల్లి జనార్దనరావు ఇబ్రహీంపట్నం పాత ఏఎన్ఆర్ బార్ ప్రాంగణంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాన్ని నడిపించారని, హైదరాబాద్ నుంచి ఏపీలోకి సుంకం చెల్లించని మద్యం తీసుకొచ్చి ఇక్కడ బార్‌లలో విక్రయించేవారని గుర్తించింది. అందుకు ప్రతిఫలంగానే ఎప్పటికప్పుడు జోగి రమేష్‌కు సొమ్ములు ముట్టజెప్పేవారని వెల్లడించింది. ఆయా బ్యాంకు లావాదేవీల వివరాలు, మనీ ట్రయల్, కాల్ డేటా రికార్డులు, టవర్ లొకేషన్లు, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో సిట్ ఈ గుట్టు రట్టు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో సిట్ అధికారులు చార్జిషీట్‌ను దాఖలు చేశారు. జోగి రమేష్ (ఏ18), ఆయన సోదరుడు జోగి రాము (ఏ19) సహా మొత్తం 13 మందిపై అభియోగాలు మోపారు.

రూ.18.68 కోట్ల అనుమానాస్పద లావాదేవీలు వెలగపూడి ఎస్‌బీఐ బ్రాంచ్‌లో జోగి రమేష్ బ్యాంక్ ఖాతాలో 2019 ఆగస్టు 21 నుంచి 2025 అక్టోబరు వరకూ మొత్తం 33 లావాదేవీల ద్వారా రూ.18.68 కోట్లు జమయ్యాయి. ఇవన్నీ అనుమానాస్పద లావాదేవీలే. స్వర్ణ డెవలపర్స్ ఖాతాలోకి చెక్‌లు, ఆర్టీజీఎస్, నెఫ్ట్ ద్వారా 2021 నవంబరు నుంచి 2025 నవంబరు మధ్య రూ.5.61 కోట్లు జమయ్యాయి.

ఇవీ అసాధారణంగానే ఉన్నాయి. ఇండస్‌ఇండ్ బ్యాంకులోని రమేష్‌కు సంబంధించిన మరో ఖాతాలో రూ.3.81 కోట్లు జమయ్యాయి. స్వర్ణ డెవలపర్స్ ఖాతా నుంచి పోరంకిలోని కరూర్ వైశ్య బ్యాంక్ బ్రాంచ్‌లో జోగి రమేష్ పేరిట ఉన్న ఖాతాలోకి 2024 మే 1 నుంచి మే 9 మధ్య రూ.25 లక్షలు జమయ్యాయి. ఇదే ఖాతాలోకి మరో రూ.15 లక్షలు జోగి రమేష్ బాబాయ్ వెంకటేశ్వరరావు ఖాతా నుంచి జమయ్యాయి. ఎన్నికలకు ముందు ఈ డబ్బంతా వెళ్లింది. జోగి రమేష్ బాబాయ్ పేరిట పటమట బ్రాంచ్‌లో ఉన్న మరో బ్యాంక్ ఖాతాలోకి స్వర్ణ డెవలపర్స్ ఖాతానుంచి రూ.52.60 లక్షలు జమయ్యాయి. జోగి రమేష్, జోగి రాము జనార్దనరావు, అద్దేపల్లి జగన్‌మోహన్‌రావుతో వాట్సప్ కాల్, ఇతర రహస్య మార్గాల ద్వారా మాట్లాడుకునేవారు. జనార్దనరావు (ఏ1) 2023 నవంబరు 28 నుంచి 2025 నవంబరు 1 మధ్య జోగి రాముతో 18సార్లు కాంటాక్ట్‌లో ఉన్నట్లు కాల్ డేటా, టవర్ లొకేషన్ డేటా అనాలిసిస్‌లో తేలింది.

# ద్రవిడ వర్సిటీ

>> చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సేవలు దగ్గరచేయాలనే లక్ష్యంతో మనమిత్ర యాప్ అందుబాటులో తెచ్చారన్నారు. ఇందులో ద్రవిడ వర్సిటీ భాగస్వామ్యం కావడం మంచి పరిణామమన్నారు. ఉపకులపతి ఆచార్య ఎం. దొరస్వామి మాట్లాడుతూ విద్యార్థులు 9552300009నెంబరుకు వాట్సప్‌లో సందేశం పంపిన అనంతరం ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంపిక చేసుకున్నాక ద్రవిడ వర్సిటీ పరీక్ష ఫలితాలు అనే సేవలను ఎంపిక చేసుకుంటే తక్షణం ఫలితాలు పొందవచ్చన్నారు. రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ విధానంలో విద్యార్థులకు సులభంగా సమయాన్ని ఆదా చేయవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు ప్రారంభం..

**విజయవాడ.జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్టీఆర్‌జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి భాగస్వామ్యం అవసరమని.. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 37వ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన ఇతివృత్తంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.
సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఈ మాసోత్సవాల సందర్భంగా వివిధ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రకాల పోటీలు, ర్యాలీలు, సమావేశాలు వంటివి నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లలో బాలల మరణాలా?

>> పిల్లలకు సహకారం అందించేందుకు ప్రతి వసతి గృహంలో ఎఎన్ఎం, హెల్త్ వాలంటీర్‌ను నియమించేలా ఆదేశించాలని కోరారు. ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జిపి) ఎస్.ప్రణతి వాదనలు వినిపించారు. 2025లో రెండు మరణాలు సంభవించాయన్నారు. 2016 నుంచి ఇప్పటి వరకు 45 మంది పిల్లలు మృతి చెందినట్లు పిటిషనర్ చెబుతున్నారని అందుకు కారాణాలేమిటనే విషయాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. సమీప గ్రామాల్లోని ఎఎన్ఎంలు 15 రోజులకోసారి హాస్టళ్లకెళ్లి విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షిస్తుంటారన్నారు.వాదోపవాదాల క్రమంలో గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో ఉంటున్న బాలబాలికల అనారోగ్య కారణాలతో కన్నుమూయడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఇలాంటి విషయాలను తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదని ఘాటుగా వ్యాఖ్యానించింది. 2016 నుంచి నేటి వరకు 45 మరణాలు సంభవించడం ఆందోళనకు గురిచేస్తోందని వ్యాఖ్యానించింది. జ్వరం, కడుపునొప్పి, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, కాలేయ సంబంధిత వ్యాధులతో పిల్లలు మృతి చెందారంటే వైద్యం అదించడంలో అధికారులు దారుణంగా విఫలమైనట్లేనని వ్యాఖ్యానించింది. వసతి గృహాల్లో ఉంటున్న బాలబాలికలను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో బాలబాలికల మరణాలు, అందుకు కారణాలు, తదితర వివరాలతో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# అంతర్గత భద్రతపై పూర్తిస్థాయి నిఘా

>> అరెస్టు చేశారు. జెఇఎం కమాండర్ తెల్‌హ సోదరుడు మజూజ్ అజహర్‌తో కుట్రలు చేశాడనే కారణంతో నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఏడాది తీవ్రవాదులతో సంబంధాలున్న వ్యక్తులు అరెస్టు కావడం, మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. అటవీ ప్రాంతాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టిన నేపథ్యంలోనే మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో నవంబరు 18, 19 తేదీల్లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, టెక్ శంకర్ ఎన్‌కౌంటర్ కావడం, వివిధ కేడర్లలో పనిచేస్తున్న 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వీటితో పాటు గతంలో లొంగిపోయిన సీనియర్ కేడర్‌ను మళ్లీ అటువైపు మళ్లకుండా న్యూట్రలైజ్ చేయడంపై ఆ శాఖ ఫోకస్ పెట్టింది.రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడటం, కులాలు, మతాల మధ్య ఉద్రిక్తతలను పెంచే వారిపట్ల పోలీస్ శాఖ నిఘా పెట్టింది. పేకాట క్లబ్‌లు, అసాంఘిక శక్తుల కదలికలపై సిసి కెమెరాలు, డ్రోన్ల ద్వారా వారి కదలికలను పసిగట్టే పనిలో నిమగ్నమైంది ఇందులో భాగంగా అనేక జిల్లాల్లోని మారుమూల గ్రామాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై నిఘా పెట్టినట్లు పోలీసు అధికార యంత్రాంగం చెబుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, నార్కోటిక్స్, డ్రగ్స్ రాష్ట్రం గుండా రవాణా జరుగుతుండటంతో ఈగల్‌తో పాటు పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. ఈగల్ టీమ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగును నిర్మూలించామని చెబుతున్నప్పటికీ నేటికీ రైళ్లు, బస్సులు, ద్విచక్ర వాహనాల ద్వారా రవాణా సాగుతూనే ఉంది. యాంటీ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈ ఏడాది 1,727 కేసులు నమోదు చేసి, 9,478 మందిని అరెస్టు చేసింది. ఇందుకు సంబంధించి 1,525 వాహనాలను సీజ్ చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఇటీవల కాలంలో పైలెట్ ప్రాజెక్టుగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గ్రామాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు 12 రాష్ట్రాలకు చెందిన 343 మందికి పైగా ఉన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఒకరిద్దరు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులను ఫాలో అయిన సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్ సరఫరాదారులతో లింకులు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలో మారుమూల గ్రామాలను వారు ఎందుకు ఎంచుకున్నారు? ఆయా గ్రామాల్లో ఏ వ్యాపారం జరుగుతుందనే అంశంపై నిఘా వర్గాలు ఆరా తీసే పనిలో నిమగ్నమైనట్లు కీలక సమాచారం.

# ఆ ఐదు భూములకు విముక్తి

>> యేడాదిలో అప్పుడు భూ అక్రమాలకు పాల్పడిన వారందరు ఫలితం అనుభవిస్తారని అన్నారు. గత ఏడాది నకిలీ మద్య నామ సంవత్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలు కెళ్లారని, ఈ యేడాది భూ అక్రమార్కుల వంతు అని అన్నారు. అదే విధంగా రెవెన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఈ ఏడాది మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల పని విధానాన్ని మెరుగుపరిచేందుకు సర్ ప్రైజ్ విజిట్స్ చేస్తామని చెప్పారు. అయితే క్షేత్ర స్థాయి సిబ్బంది కొరత కొంత మేరకు ఉందని, వార్డు సచివాలయాలు, గ్రామ సచివాలయాల్లోని అదనపు ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు చెప్పారు. శుక్రవారం నుండి తొమ్మిదో తేదీ వరకు 21 లక్షల 80 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. తొమ్మిదో తేదీన ఏదోకచోట పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖలోనూ చాలా మార్పులు తెస్తున్నామని చెప్పారు. నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇస్తున్నట్లు చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్ను ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. అందుకే ఈ ఏడాది భూ నామా సంవత్సరంగా తాను బావిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ ఫిర్యాదులకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కారం చూపిస్తామని, అయితే చాలా అంశాలు రెవెన్యూ పరిధిలో లేనివి వస్తున్నాయని చెప్పారు. ఏఐ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వివాదాలను జీరో స్థాయికి తీసుకొచ్చేలా పాలన చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# వందేభారత్ స్లీపర్‌లు వచ్చేస్తున్నాయ్..

>> వారం ప్రకటించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతికోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్‌ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. జనవరి 18,19 తేదీల్లో ప్రారంభోత్సవం ఉండొచ్చని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.
వందేభారత్ స్లీపర్ 182 భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ పూర్తయ్యాయి. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాజస్థాన్ కోటానాగ్దా సెక్షన్ల మధ్య ట్రయల్స్ నిర్వహించారు.
ఈ ట్రయల్స్ విజయవంతమైనట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 182 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఈ హైస్పీడ్‌లో వాటర్ టెస్ట్‌కూడా నిర్వహించారు. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలా ప్రత్యేకతలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులకు ఈ రైలులో సౌకర్యాలుంటాయి.
ఈ రైలు గంటకు 160 నుంచి 200 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు.ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు.
దాంతో ప్రయాణికులకు సరికొత్త ఫీలింగ్ ఉంటుంది. రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలతోపాటు టాయిలెట్‌లో ఎలాంటి బటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు.
ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది. ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకోవచ్చు. సేఫ్టీ కవచ్ సిస్టమ్, బ్లాస్ట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. కొత్త వందే భారత్‌ఎక్స్‌ప్రెస్ స్లీపర్ రైళ్లలో కోచ్‌ల సంఖ్య దాదాపు 1620 మధ్య ఉంటుంది.

# తండ్రి తనువు చాలించి..

>> ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.. దీంతో భర్త సురేంద్రకు ముగ్గురు పిల్లలను పోషించుకోలేక.. తలకు మించిన భారం కావడంతో.. వారిలాలన..పాలన చూసుకోవాల్సిన వయసులో.. గోరుముద్దలకు బదులుగా.. కాలకూట విషయాన్ని.. కూల్ డ్రింకులో కలిపి తాపించిప సంఘటన తుడుములదిన్నె గ్రామంలో కలకలం రేపింది.. గ్రామంలో అందరూ నూతన సంవత్సరం జరుపుకుంటున్న సంతోషంలో ఉన్న తరుణంలో.. ఈ విషాద ఘటన తెలుసుకుని చెల్లించి పోయారు. కూల్ డ్రింక్ లో విషయాన్ని.. తన పిల్లలైనా కావ్యశ్రీ,(7) జ్ఞానేశ్వరి (4) సూర్యగగన్ (1) ఇచ్చి తాను కూడా ఆ విషయాన్ని తాగి తనువు చాలించారు. నూతన సంవత్సరం రోజున ఒకే కుటుంబములో నలుగురు ఆత్మహత్య చేసుకోవడం.. జిల్లాలో పెద్ద చర్చనీయాంశము అయింది విషయం తెలిసిన వెంటనే ఉయ్యాలవాడ యస్ఐ రామిరెడ్డి సంఘటన స్థలమునకు చేరుకుని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేశారు.

# జర్మనీలో అగ్నిప్రమాదం

## భవనంపై నుంచి దూకి తెలంగాణ విద్యార్థి మృతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** బంగారు భవిష్యత్తు కోసం ఖండాంతరాలు దాటి వెళ్లిన ఓ తెలుగు విద్యార్థి విధిఆడిన వింత నాటకానికి బలైపోయాడు.... జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల సంపత్‌రెడ్డి -కరుణ దంపతుల కుమారుడు హృతిక్‌రెడ్డి ఎమ్మెస్సీ ఉన్నత చదువుల నిమిత్తం జర్మనీకి వెళ్లారు. అక్కడ ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటూ చదువు కొనసాగిస్తున్నారు. బుధవారం రాత్రి హృతిక్‌రెడ్డి ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భయాందోళనకు గురైన హృతిక్ రెడ్డి మంటల నుంచి తప్పించుకునే క్రమంలో ప్రాణాలు కాపాడుకోవడానికి భవనంపైనుంచి కిందికి దూకిన సమయంలో ఆయన తలకు తీవ్ర గాయాలుఅయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించేప్రయత్నం చేసినప్పటికీ మార్గమధ్యలోనే హృతిక్‌రెడ్డిపరిస్థితి విషమించి కన్నుమూశారు.

**మల్కాపూర్‌లో విషాద ఛాయలు:**

నూతన సంవత్సరారంభంలో కుమారుడి నుంచి శుభాకాంక్షలు వస్తాయని ఆశించిన తల్లిదండ్రులకు అతను ఇక లేడన్న వార్త పిడుగుపాటులా తగిలింది. హృతిక్‌రెడ్డి మరణవార్త మల్కాపూర్ గ్రామంలో విషాద ఛాయలు నింపింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు విదేశీ గడ్డపై ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ కుమారుడి భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం, విదేశీ వ్యవహారాల శాఖను కోరుతున్నారు.
ఈ అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై జర్మనీ పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు అందాల్సి ఉంది. ఇటీవల అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థినులు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఉన్నత చదువుల కోసం కాలిఫోర్నియా వెళ్లిన మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురవడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మేఘన గార్ల మీసేవ నిర్వాహకుడు నాగేశ్వరరావు కుమార్తె కాగా... భావన ముల్కనూరు ఉప సర్పంచ్ కోటేశ్వరరావు కుమార్తె. మెరుగైన భవిష్యత్తు కోసం విదేశాలకు వెళ్లిన తమ బిడ్డలు శవాలై వస్తున్నారన్న వార్తతో ఆ కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.

# గ్రామీణ ప్రగతి పరుగులు

>> రాజోలు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ద్వారా రూ. 6,700 కోట్ల నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 53,382 అభివృద్ధి పనులను చేపట్టానున్నారు. అందులో 8,000 కి.మీ. రోడ్లు, మరో 25 వేల మినీ గోకులాలు, 58 కి.మీ. మేర మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నారు. పల్లెపండగ 2.0 కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సాస్కీ(రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సాయం) పథకం నుంచి రూ. 2 వేల కోట్లు నిధులు సమకూరాయి. మిగిలిన మొత్తం నాబార్డుతో పాటు మరికొన్ని సంస్థల నుంచి సమీకరించనున్నారు.

**అమరజీవి జలధారలకు జీవం**

గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జల జీవన్ మిషన్‌ను కేంద్ర ప్రభుత్వ సాయంతో జీవంపోశారు, ప్రధాని నరేంద్రమోడీ స్ఫూర్తి సిఎంన చంద్రబాబు సహకారంతో ఆ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో మెగా వాటర్ గ్రిడ్ పథకాలను ముందుకు తీసుకువెళ్తున్నారు. చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు రూ. 7,910 కోట్లతో పనులు చేపట్టారు. అందులో జులై నెలలో మార్కాపురం వేదికగా ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలోని 18 మండలాల పరిధిలో 578 గ్రామాలకు తాగునీరు అందించే రూ. 1,290 కోట్ల ప్రాజెక్టుకు పవన్ శంకుస్థాపన చేశారు. డిసెంబర్ నెలలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టుల పనులను పెరవలిలో ప్రారంభించారు. మొత్తం ఐదు జిల్లాల్లో ప్రారంభించిన ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. తద్వారా వచ్చే 30 యేళ్లలో కోటీ 21 లక్షల మంది దాహార్తి తీర్చాలని లక్ష్యంగాపెట్టుకున్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి పొట్టి శ్రీరాములు గారి పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశారు.

**ఏనుగుల బెడద నివారణకు ఎఐ సాంకేతికత**

చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అడవి ఏనుగుల బెడదను అరికట్టేందుకు కర్ణాటక నుంచి రాష్ట్రానికి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన పవన్ కల్యాణ్ మానవ వన్యప్రాణి సంరక్షణను అరికట్టే క్రమంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఓ వైపు కుంకీలకు క్యాంపులో మన రాష్ట్ర పరిస్థితులకి తగిన విధంగా శిక్షణ ఇప్పిస్తూ.. మరోవైపు ఏఐ సాంకేతికతతో కూడిన అధునాతన వ్యవస్థను అటవీశాఖకు పరిచయం చేశారు. అటు కుంకీలు కూడా ఈ ఏడాదిలో చేపట్టిన ఆపరేషన్లు విజయవంతం అయ్యాయి.

**వన్యప్రాణి సంరక్షణలో కీలక అడుగు హనుమాన్**

ఈ యేడాది ద్వితియార్థంలో పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపుని సందర్శించిన సందర్భంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణను నిలువరించడంతో పాటు గాయపడిన అటవీ జంతువుల సంరక్షణ, చికిత్స అందించడం, వాటి ప్రాణాలకు రక్షణ కల్పించడం లక్ష్యంగా ఆంగ్ల సంయుక్త అక్షరాలతో హనుమాన్ రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టును మార్చి 3వ తేదీ ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం రోజున పట్టాలు ఎక్కించనున్నారు.
సాంకేతికతను వినియో గించుకుంటూ రెస్క్యూ టీమ్స్, అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో నివశించే జన సమూహాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లనున్నారు. స్పందన, పరిహారం, పునరావాసం అనే అంశాల ఆధారంగా హనుమాన్ ముందుకు వెళ్తుంది. అటవీ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సంక్షేమ నిధికి రూ. 5 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. అటవీ సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. జూన్ నులలో రాజమహేంద్రవరంలోని దివాన్ చెరువు వద్ద ఫారెస్ట్ అకాడమీ నూతన కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బొమ్మూరులో సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభించి విద్యార్థులు, యువతకు నూతన ఆవిష్కరణలకు అవకాశం కల్పించారు.

# తెలంగాణ లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.జనవరి1:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గవర్నర్‌కు ఆయన సిఎం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం,జ్ఞాపికను అందజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ కాసేపు చర్చించినట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

02-01-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి సా.6.55, పూర్వాషాఢ కార్తె
మగ్రుశిర రా.8.05,
వర్జ్యం : రా.3.35-తె.5.00
దు.ఉ.8.51-ఉ.9.36,
2) మ.12.34-మ.1.19
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య పెట్టుబడులతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగినది. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం.

**వృషభం:** మీ మాట దురుసుతనం వల్ల మిత్రులు సైతం శత్రువులుగా మారే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి.

**మిథునం:** దైవానుగ్రహం వలన మీ ఊహా వాస్తవికతకు దూరం అవుతుంది. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు.

**కర్కాటకం :**ముఖ్యమైన పత్రాలకు జత చేయవలసిన వాటిని మర్చిపోయే అవకాశం ఉంది. జాగ్రతలు పాటించండి.

**సింహం:** హితులు, శ్రేయోభిలాషులు, పెద్దలను కలుసుకుని చర్చలు సాగిస్తారు. సాంకేతిక విద్యావకాశాలు లాభిస్తాయి.

**కన్య:** సంతాన విద్యా విషయంలో కొంత అశాంతికి లోను అవుతారు. ఉద్యోగ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**తుల :** ముఖ్యమైన విషయ వ్యవహారములను వాయిదా వేయడం మంచిది. ఎదుటి వారి విషయాలలో జోక్యం వద్దు.

**వృశ్చికం:** గృహ సంబంధమైన విషయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన మీ వారిలో రానివ్వకుండా జాగ్రతలు వహించండి.

**ధనుస్సు:** ఉన్నతాధికారులతో మాట్లాడేటప్పుడు సహనాన్ని, ఓర్పు వహించడం చెప్పదగిన సూచన. వస్త్ర లాభం.

**మకరం:** సన్నిహిత వర్గం నుండి ఆర్థిక సహాయ సహకారాలు నామమాత్రంగా అందుకుంటారు. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:**మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**మీనం :** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. పురాతన వస్తు సేకరణ చేస్తారు. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలి

### - తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రెండు తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలన్నారు. నూతన సంవత్సరంలో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని తెలంగాణా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలిసి ఆయన ఆలయంలోనికి వేచుకున్నారు. ఆనందనిలయంలోని శ్రీవారిని ,వైకుంఠద్వారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సరం క్యాలండర్లు బహూకరించారు. అలాగే తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కూడా వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఐసిసిసి కేంద్రాన్ని పరిశీలించి,భక్తుల కదలికలు, ఏఐ అమలు పరిశీలించారు.

## 15నుండి శ్రీవారికి సుప్రభాతసేవ పునరుద్ధరణ



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున 2.30గంటలకు దేవదేవుడిని నిద్రనుండి మేల్కొలిపేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి ఈనెల 15వతేదీ గురువారం నుండి పునప్రారంభంకానుంది.ధనుర్మాసం ఘడియలు 14వతేదీతో అర్ధరాత్రితో ముగియనున్నాయి. ఈ నేపధ్యంలో 15వతేదీ కనుమపర్వదినంనుండి ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తతే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈ సేవను గృహస్థభక్తులను అనుమతిస్తారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం: న్యాయమూర్తులు



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం మూడవరోజు వైకుంఠద్వారంలో పలువురు న్యాయమూర్తులు దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్‌చందూర్కర్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వెంకటజ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ గోపాలకృష్ణారావు, జస్టిస్ శరత్‌చంద్ర చందూర్కర్‌లు నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభాన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 13.52కోట్ల లడ్డూలు విక్రయం

### - రికార్డు స్థాయిలో డిసెంబర్ 27న 5.13లక్షలు విక్రయాలు



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూలను భక్తులు ఈ ఏడాది 13.52కోట్ల లడ్డూలు కొనుగోలుచేశారు. లడ్డూల నాణ్యత రుచి పెరగడంతో భక్తులు సంతృప్తికరంగా స్వామివారి ప్రసాదాలను కొనుగోలుచేయడానికి సుముఖత చూపారు. గత డిసెంబర్ 27వతేదీ రికార్డుస్థాయిలో 5.13లక్షలు లడ్డూలు టిటిడి భక్తులకు విక్రయించడం జరిగింది. గత ఏడాది 12.15కోట్ల లడ్డూలు విక్రయించగా 2025లో 13.52కోట్ల లడ్డూలు విక్రయించింది. 2024తో పోల్చితే 1.37కోట్ల లడ్డూలు అదనంగా విక్రయాలు జరిగాయి. గత దశాబ్ధకాలంలో లడ్డూలు డిసెంబర్‌లోనే అధికంగా విక్రయించడం విశేషం. రెండు షిఫ్టుల్లో 24గంటలూ కార్మికులు శ్రమిస్తూ నాణ్యత,రుచికరంగా తయారుచేయడమే ఈ విక్రయాలు నిదర్శనం, లడ్డూల నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వెలిబుచ్చారు.

## నూతన సంవత్సరం సందడి

### - గోవిందనామస్మరణలతో మారుమోగిన తిరుమల



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలకడంతోబాటు ఇష్టదైవం దర్శనానికి వచ్చిన అశేషసంఖ్యలో భక్తులు ఆలయం ముందే సంబరాలు చేసుకున్నారు. అర్ధరాత్రి 12గంటలు దాటిన తరువాత సామాన్యభక్తులు ఆలయం ముందుకు చేరి అక్కడ గోవిందనామస్మరణలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కొత్త సాంప్రదాయంగా కనిపించింది. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు నూతన సంవత్సరం ఆరంభ సమయానికి ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందనామ ఉచ్చరణ చేసి అఖిలాండం వద్ద కర్పూర హారతులు పట్టారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ లడ్డూలను, మిఠాయిలను పంచుకున్నారు. ఇష్టదైవం చెంత నూతన సంవత్సరం స్వాగతం ఆనందంగా ఉందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రూ.78లక్షలు విలువైన మందులు విరాళం



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:**దాతల నుండి టిటిడి వైద్యశాలల్లోఅవసరమైన ఔషధాలను విరాళంగా అందించారు. నూతన ఆంగ్ల సంవత్సరాన గురువారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన త్రిశూల్ ఎంటర్‌ప్రైజెర్స్ సంస్థ అధినేతలు చక్రధర్, శివరంజని 78లక్షలు రూపాయలు విలువైన ఔషధాలను బోర్డు సభ్యుడు సదాశివరావుతో కలసి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. స్విమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ పాల్గొన్నారు.

## తిరుమలేశుని సన్నిధిలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని,కాశ్మీర్ ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఆరంభం వేళ గురువారం వేకువజామున అనుచరులతో కలసి ఆయన తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. అలాగే తమిళనాడు మంత్రి ఆర్.గాంధీ, కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

# తెలుగు భాష సంబరాలకు అంతా సిద్ధం

**రేపటి నుంచి గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు**

**-52 దేశాలకు చెందిన ప్రతినిధులు, తెలుగు సంఘాల ప్రతినిధుల రాక - 4న విచ్చేయనున్న మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ - 5న హాజరుకానున్న సిఎం చంద్రబాబు**

:ప్రపంచ తెలుగు మహాసభల లోగో

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:**ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి మూడు నుంచి ఐదవ తేదీ వరకూ గుంటూరులో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నట్టు పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, మహాసభల సమన్వయకర్త రామచంద్రరాజు తెలిపారు. నగరంలోని స్థానిక భారతీయ విద్యా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొలి రోజు ఉదయం తొమ్మిది గంటలకు అన్నమయ్య గళార్చనలతో మహాసభలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ సభకు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పి.నరసింహా, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, జి.కిషన్‌రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు హాజరు అవుతారని తెలిపారు. మూడవ తేదీ సాయంత్రం ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, పలువురు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు హాజరు కానున్నారు. నాల్గవ తేదీ తెలుగు వెలుగుల సభకు మారిషస్ దేశ అధ్యక్షులు ధరమ్‌బీర్ గోకుల్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారని తెలిపారు. అదే రోజు సాయంకాలం తెలుగు వైభవ సభలో వివిధ రంగాలకు చెందిన కవులు, కళాకారులు, నృత్యకారులకు పురస్కారాలను ప్రదానోత్సవం చేయనున్నట్లు చెప్పారు. ఐదవ తేదీ ఆంధ్ర మేవ జయత్తే సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ పి. అశోక్‌గజపతి రాజు హాజరు అవుతారని తెలిపారు. ఈ సభలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టల్ కవర్‌ను సిఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారని చెప్పారు. ఐదవ తేదీ సాయంకాలం జరిగే మన తెలుగు భాష, అమృత భాష సభలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పాల్గొననున్నారని చెప్పారు. తరువాత సమాపనోత్సవ సభ జరుగుతుందని, ఈ సభలో మాజీ చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కవితా గోష్టులు, సాహితీ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. గుంటూరు వేదికగా మూడు రోజుల భాషా సేవా సంబురం తెలుగువారి ఆత్మీయ పండుగకు గుంటూరు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జనవరి 3, 4, 5 తేదీల్లో మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే ఉన్న సాయి బొమ్మిడాలనగర్‌లోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఇందుకు వేదికవుతోంది.

**అనురాగ సంగమం నామకరణం**

ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమం నామకరణం చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మహాసభల ముఖ్య సమన్వయకర్తగా పి. రామచంద్రరాజు వేదికల నిర్మాణం, రోడ్ల ఏర్పాటు వంటి తదితర పనులను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభలు జరగనున్నాయి. అయితే ప్రధానంగా 10 ఎకరాల్లో పార్కింగ్, మరో 10 ఎకరాల్లో వేదికలు ఏర్పాటవుతున్నాయి. దాదాపు 5,000 మంది కూర్చునేలా నందమూరి తారకరామారావు ప్రధాన వేదికను నిర్మిస్తున్నారు. కవి సమ్మేళనాలకు జాషువా, కరుణశ్రీ వేదిక, అవధానాల ప్రదర్శనల కోసం కొప్పరపు కవుల వేదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తూము నరసింహదాసు వేదిక, పాడనా తెలుగు పాట కోసం ఘంటసాల, ఎస్.పి.బాలు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. వీవీఐపీల కోసం ప్రత్యేకంగా సభావేదికల వద్ద మూడు క్యాప్సూల్ హోమ్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఇంటిని తలపించేలా షవర్లు, బెడ్‌రూమ్, బాల్కనీ వంటి వసతులన్నీ ఉన్నాయి. అతిథుల కోసం గుంటూరు పరిసరాల్లో 3,000 గదులను నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు దాదాపు 25,000 మంది యువతీ యువకులతో తెలుగు భాషపై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## వడ్డీకాసులవానికి రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం

### - రూ.1,300కోట్లు పైమాటే

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత సంపన్నవంతమైన దేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం కూడా రికార్డు సృష్టిస్తోంది. ప్రతినెలా 110-120 కోట్ల రూపాయలు మధ్య హుండీ ఆదాయంతో 2025జనవరి నెలనుండి 2025 డిసెంబర్‌నెల వరకు వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి అత్యధిక సంపన్నవంతమైన దేవుడుగా విరాజిల్లుతున్నాడు. శ్రీవారి భక్తులు తమ కానుకలుగా హుండీకి సమర్పించిన ఆదాయమే 1,300కోట్ల రూపాయలు పైమాటగానే నమోదైంది. సగటున ఒక్కోనెలలో హుండీ ఆదాయం 125 కోట్లురూపాయలు కూడా నమోదైంది. ఒక్కోరోజు ఐదుకోట్ల రూపాయలు కూడా హుండీకి ఆదాయం వచ్చింది. ఈ ఏడాది డిసెంబర్‌లో 125కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. 2021వ సంవత్సరంనుండి ప్రతినెలా వందకోట్ల రూపాయలుపైగానే కానుకల రూపంలో హుండీకి చేరుతుండటం ప్రత్యేకత. సామాన్యుడి నుండి సంపన్నులు వరకు దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం కలియుగవైకుంఠవాసుడు ఆ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా ప్రతిరోజూ 70వేలమంది వరకు దర్శించుకొంటున్నారు. ప్రతి నెలలో సరాసరి 22లక్షలమంది వరకు భక్తులు దర్శనాలు చేసుకుంటున్నట్లు గణాంకాలు తెలుస్తున్నాయి. భక్తుల సంఖ్యకు రెట్టింపుగా,స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. డిసెంబర్ నెలకు సంబంధించి 21.07లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా హుండీ కానుకలు 125.06కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. ఇక వెంకన్న లడ్డూ ప్రసాదాలు కూడా నెలవారీగా కోటివరకు లడ్డూలు విక్రయించగా ఏడాదిలో 13.52కోట్ల లడ్డూలు విక్రయించారు. భక్తుల కానుకల ద్వారానే హుండీకి గణనీయమైన ఆదాయం చేకూరడం విశేషం.

## మూడవరోజు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనంలో భాగంగా మూడవరోజు గురూవారం ,జనవరి 1న భక్తుల సంఖ్య కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ముందుగానే ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేసింది. ఈ టోకెన్లు పొందిన తెలుగురాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ,ఒడిశ్శాకు చెందిన భక్తులు తిరుమలకు చేరుకుని మహాలఘులో ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. వైకుంఠద్వారంలో తొలిరోజు ఏకాదశిన 30న మంగళవారం 67,053 ముంది భక్తులు, రెండవరోజు ద్వాదశిన 70,256మంది. మూడవరోజు గురువారం సాయంత్రం వరకు 37వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్నను దర్శించుకునేలా చూశారు.

## అర్ధరాత్రి నుండి సాధారణ సర్వదర్శనం

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు ప్రశాంతంగా దర్శనం కల్పించేలా టిటిడి అధికారులు తొలిమూడురోజులు సఫలీకృతులయ్యారు. కాగా ఎటువంటి టోకెన్, టిక్కెట్ లేకపోయినా శుక్రవారం ఉదయంనుండి సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనం చేయించేలా ముందుగానే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,విజిలెన్స్‌అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. వైకుంఠమ్ 2లోనికి ఆక్టోపస్ భవనం వద్ద క్యూలైన్లనుండి భక్తులను అనుమతించేలా పూర్తిగా క్యూలైన్లు మార్చారు. భక్తులు ఈ వారంరోజులు ఔటర్‌రింగురోడ్డుకు చేరుకుంటే ఆయా ప్రాంతాలకు ఉచితంగా భక్తులను చేరవేస్తారు.భక్తులను ఎక్కడ నుండి అనుమతించాలి అనే విషయంపై క్యూలైన్లను గురువారం తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, ఆర్టీసి అధికారులు తనిఖీ చేశారు.

## 25న మినీబ్రహ్మోత్సవం - ఒకేరోజు ఏడువాహనాలపై మలయప్ప దర్శనం

**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలో ఈనెల 25వ తేదీ ఆదివారం రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘమాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలు వాహనాలపై విహరిస్తారు. 25వతేదీ ఆదివారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేషవాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాలవాహనం , అశ్వవాహనం, చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి. ఈ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథసప్తమి వేడుకలను అంగరంగవైభవంగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది.

## గురువుతో దెబ్బలు కొట్టించుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**అనంతపురం, జనవరి 1, (ప్రభాతవార్త బ్యూరో)** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామం సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి స్వగ్రామం. నూతన సంవత్సర వేడుకలు వేడుకల్లో భాగంగా తమకు పదవ తరగతిలో పాఠాలు చెప్పిన గురువు హనుమంత రాయప్పకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, ఇతర మిత్రబృందం కాళ్లు కడిగి నమస్కారం చేసుకున్నారు. ఘనంగా గురువు హనుమంతరాయప్ప దంపతులను సత్కరించారు. తాము చదువుకున్న సమయంలో టీచర్ దెబ్బలను గుర్తు చేసుకుంటూ గురువు హనుమంతరాయప్పతో బెత్తంతో మాజీమంత్రి రఘువీరారెడ్డి, ఇతర మిత్రులు కొట్టించుకున్న సంఘటన ఆసక్తికరంగా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా జరిగిన సంఘటనను గ్రామస్తులు ఆనందంతో ఆస్వాదించారు.



గురువుతో దెబ్బలు కొట్టించుకుంటున్న రఘువీరారెడ్డి

BAJAJ FINANCE

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-02-26) అనకపల్లి - భార్గవి ప్లాజా; PCZ7GOL14156163, 14172399, 14176173, 14171625, 14174683, 14181167, 14207847, 14205206. అనంతపుర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PNB9GOL14201361, 14196051. అనంతపుర్ - సుభాష్ రోడ్; PJU7SGL14205918, 14227733, 14218689, 14227906, 14230496, 14249245, 14246320. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PGH2SGL14945301, 14937082. భీమవరం - ప్రకాష్ చౌక్; P556GOL15001376, 14992277. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PEL5GOL15043416. చిలకలూరిపేట్ - ఎన్ఆర్‌టీ సెంటర్; PEJ6SGL15072223, 15067820. చిరాల - సంత బజార్; PBX6GOL15064217, 15070679, 15068383, 15070461, 15071506, 15069428. చిత్తూర్ - డి ఐ రోడ్; PJ34GOL15073198, 15065435, 15064251. (11-02-26) గుడివాడ - విజిఎల్; PCW9SGL15152474, 15147029. గూడూర్; PI52SGL15157844. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; P79FGOL15146767, 15147320, 15142038, 15158197, 15142032, 15154044, 15155685. గుంటూర్ - కొత్తపేట; PB91SGL15142491. గుంటూర్ - వినుకొండ; P5E4GOL15142940. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PCT2GOL15169556, 15175299, 15177518, 15167951. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PC25GOL15251137, 15248648, 15244396. కడప - ఎన్‌టీఆర్ సర్కిల్; PCP6GOL15274353, 15270738, 15279928, 15265105, 15265981. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PEJ1SGL15266700, 15271909. (12-02-26): కాసీబుగ్గ - కేటీ రోడ్; P78KGOL15268495. కర్నూల్ - గాంధీ నగర్; PAE8PFI15329158, 15331855. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P03WGOL15330494, 15330426, 15325389, 15324116, 15328590. నందిగామ - మైన్ రోడ్; P32GGOL15372601, 15372620, 15375536, 15370221. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PGP2GOL15377405, 15376573, 15379231, 15378922. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; P33JGOL15382016, 15383033, 15372808, 15371396, 15375312. నర్సీపట్నం - మైన్ రోడ్; PXB6GOL15377711, 15383172. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P78KGOL15404091, 15403375, 15408974. నెల్లూర్ - నవాబ్‌పేట్; PBY6SGL15418055, 15410492. (13-02-26) నెల్లూర్ - వేదయపాలెం; P20IGOL15402708, 15403656. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P78KGOL15412274. పీలేరు - కడప రోడ్; PGC8SGL15428188, 15430049. పొన్నూర్ - బస్ స్టాండ్; P86QSGL15439323, 15426631, 15429333, 15438664. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PTB9PFI15430531, 15436553, 15429514, 15437668, 15439989. రాజమండ్రి - దేవీ చౌక్; PB91SGL15429247. రాయచోటి - బంగ్లో రోడ్; PC25GOL15464358, 15458728, 15456666, 15458420, 15452905, 15460761, 15453773. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; P76QGOL15507108, 15499829, 15500980, 15506159. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PCW1SGL15497329, 15505957, 15509418. (16-02-26) శృంగవరపు - కోట; PNT7GOL15510885, 15499254, 15498531. సూళ్లూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PMB4SGL15503676, 15499244, 15499133. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P79QGOL15528444. తణుకు - వెలుపురు రోడ్; PCY1GOL15524197. తెనాలి - గాంధీ చౌక్; PG91GOL15529241. తిరుపతి - బైరాగి పట్టెడ; PEI4SGL15523745, 15530358. తిరుపతి - బీజీఎల్; PAT9PFI15526039, 15518152, 15520084, 15529369, 15523437. తిరుపతి - కొర్లగుంట; PLJ3SGL15531024. (17-02-26) తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNX4GOL15524353, 15528181. తుని - సినిమా రోడ్; PGJ2GOL15526726, 15528505, 15523972, 15525690. విజయవాడ - అజీత్ సింహ నగర్; PG61GOL15553363, 15559128, 15548874. విజయవాడ - భవానిపురం; PBW4SGL15558425, 15560271, 15547063, 15549049. విజయవాడ - చిట్టీ నగర్; P66QGOL15548024, 15555127. విజయవాడ - ఏలూరు రోడ్; PF45GOL15560809, 15554689. విజయవాడ - గురునానక్ కాలోనీ; P19XSGL15554328, 15554562. విజయవాడ - ఇబ్రాహింపట్నం; P21DSGL15548199, 15554454, 15551793. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PU41SGL15556850, 15552664, 15556592, 15561525. (18-02-26) విజయవాడ - రామవరపాడు; PES9PRN15556485, 15548278. విజయవాడ - సత్యనారాయణపురం; PNW9GOL15553609, 15548490, 15547973, 15552725, 15554598, 15564218. వైజాగ్ - బీజీఎల్; PEQ3GOL15557655, 15559618, 15555760. వైజాగ్ - ద్వారకానగర్; P5S4GOL15547498, 15550268, 15552526, 15556114, 15554004. వైజాగ్ - గోపాలపట్నం; PSB5GOL15560747, 15554663, 15552135, 15550454, 15562285, 15553927, 15549233, 15552044, 15556483, 15556090, 15551022. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PJV3GOL15546340. వైజాగ్ - కంచర పాలెం; P5V2GOL15562436, 15558154, 15549213, 15547828. వైజాగ్ - కూర్మన్నపాలెం; P03WGOL15564321, 15562771, 15556643. వైజాగ్ - ఎంవీపీ కాలోనీ; PCR4SGL15560999. (19-02-26) వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PCY1GOL15557501, 15557328, 15551513, 15556576. వైజాగ్ - కొత్త గాజువాక; P10IGOL15555950, 15562331, 15553343. వైజాగ్ - పాత గాజువాక; PNB4GOL15559586, 15557674. వైజాగ్ - పెద్దవాల్తైర్; P30GGOL15547347, 15559492, 15549952, 15554927, 15549564. వైజాగ్ - పెందుర్తి; PCS3GOL15555128, 15549607, 15563298, 15550480. వైజాగ్ - రవీంద్ర నగర్; PCS3GOL15558653, 15551787, 15552715, 15559940, 15555283, 15554817, 15554873, 15563518, 15552550, 15558003. విజయనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PCS9GOL15561729, 15554621, 15558527, 15547256. విజయనగరం - ఎంజీ రోడ్; PSB5GOL15555091, 15553910.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


ఐశ్వర్యానికి ఆభరణం మంచితనం, విద్యకు అలంకారం నీతి, ధనానికి అలంకారం దానం, అన్ని గుణాలకీ అలంకారం మంచి శీలం.

-అబ్రహం లింకన్

# ఆర్భాటాలే.. ఆచరణేది?


మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, ఆవశ్యత గురించి పాలకపెద్దలు పదేపదేచెప్పంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత,ఆనందం మరెందులోనూ లభించదనేది తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపం అందించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల కాలగర్భంలో కలిసిపోయాయి. కలిసిపోతున్నాయి. దాదాపు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతి, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీసు, ఇంగ్లీషుతోసహా అనేక భాషల ప్రభావం తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు చేతల్లో ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇదంతా తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశగా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలుగక తప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు చేస్తున్నది కాదు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిందనే విషయం వాస్తవం కావొచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులు పెట్టొదని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. అన్యభాషలను ద్వేషించమనిఅనడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన దాదాపు అదృశ్యమైపోతుందనే చెప్పొచ్చు. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయని చెప్పొచ్చు. ఇంగ్లీషులో చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత హిందీతో పోటీపడిన తెలుగు దేశంలోనే ప్రత్యేక స్థానమని చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీక్, లాటిన్, భారత్‌లోసంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగేఉంది. కానీ ఎన్నోదేశాలు మాతృభాషలోనే విద్యాబోధన చేసుకుంటున్నాయి. ఆ తర్వాత అవసరాన్ని బట్టి ఆంగ్లభాషలోకి భావాలను అనువదించుకుంటూ తల్లిభాషనుకాపాడుకుంటున్నాయి. జపాన్, సింగపూర్, కాంబోడియా, వియత్నాం, థాయిలాండ్ మలేషియా, తదితర దేశాల్లో విద్యాబోధన పాఠశాలస్థాయిలో మాతృభాషలోనే జరుగుతున్నది. టాంజేనియా, జింబాబ్వే, తదితర ఆఫ్రికా దేశాలు పాఠశాల విద్యను మాతృభాషలోనే అందిస్తున్నాయి. ఇకరష్యా, ఫ్రాన్స్, చైనా, తదితర దేశాధ్యక్షులు, నేతలు ఆంగ్లభాషలో సరైనపరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తమ భావాలను స్పష్టంగా తెలుగులో చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటం నామోషిగా భావించే రోజులు దాపురించాయి. అధికారికంగా వెలువడే ఉత్తర ప్రత్యుత్తరాలు తొంభైశాతం వరకు ఆంగ్లంలోనే ఉంటున్నాయి. అలాని తెలుగుకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ఎన్నోచట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. కానీ దశాబ్దాలు దాటిపోయినా అవినేటికీ అమలుకు నోచుకోవడం లేదు. అధికార భాషా సంఘాలను ఏర్పాటు చేశారు. ఏదో నామమాత్రపు అధికారాలే తప్ప అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలు నేటి వరకు ఇవ్వలేదు. గతంలో పనిచేసిన అధికార సంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు తెలుగును అమలు చేస్తున్నారు? చేయకపోతే ఎందుకుచేయలేదంటూ సమీక్షలు, సమావేశాలుపెట్టి సంబంధిత అధికారులను ప్రశ్నించడమేకాదు లిఖితపూర్వకంగా నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇప్పుడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. ప్రాథమిక తరగతి నుంచేప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషును ప్రవేశపెడుతున్నారు. జీవిత సారాంశాన్ని వడబోసి రచించిన సుమతీ, వేమన, దాశరథి లాంటి శతకాలు కనుమరగైపోతున్నాయి. క్రమేణ తెలుగుకు ఆదరణ తగ్గిపోతుందని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదనను అర్థం చేసుకునేవారే లేకుండాపోయారు. ఇదంతా ఒక ఎత్తైతే ఉభయ రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం వల్ల సామాన్యులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. చార్జ్‌షీట్‌ను పకడ్బందీగా తయారు చేసి దాఖలు చేయకపోవడం వల్ల కేసులు వీగిపోతున్నాయనే విషయం బయటపడింది. ఒక్క పోలీసు శాఖలోనే కాదు మిగిలిన ప్రభుత్వ విభాగాల్లో కూడా ఇంగ్లీషులోనే ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం వల్ల సామాన్యులకు అర్థం చేసుకోవడం కష్టమైపోతున్నది. తెలుగుకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు ద్రోహం జరగడం ఏమాత్రం సమంజసం కాదు.

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

అణుకువ లేకపోతే అందం కూడా వికారంగా, అసహ్యంగా కనిపిస్తుంది.



వి.జాన్సన్

## ప్రజావాక్కు



### తవ్వకాలను ఆపివేయాలి

భారతదేశ పర్యావరణ సమతుల్యతలో ఆరావళి పర్వత శ్రేణుల పాత్ర అత్యంతకీలకం. ఈనేపథ్యంలో గౌరవనీయ అత్యున్నత న్యాయస్థానం ఇటీవల తీసుకున్న నిర్ణయం పర్యావరణ పరిరక్షణ దిశగా ఒకఆశాజనక ముందడుగుగా నిలిచింది. నవంబర్ ఇరవైనాటి పాత ఉత్తర్వులను నిలిపివేసి, ఈఅంశాన్ని స్వయంగా పునఃసమీక్షించాలని న్యాయస్థానం నిర్ణయించడం ఉత్తర భారత పర్యావరణ భద్రతకు ఎంతో అవసరమైన చర్య. ఆరావళి పర్వతాల నిర్వచనం, ఎత్తు ఆధారిత వర్గీకరణ, పర్యావరణ కొనసాగింపు వంటి అంశాలను శాస్త్రీయంగా పరిశీలించేందుకు ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయం. న్యాయస్థానం పునరాలోచనచేపట్టిన తరుణంలో, ఆరావళి ప్రాంతానికి సంబంధించిన ప్రకటనలు, సర్వేలు, గనుల తవ్వకాలను తుది తీర్పు వచ్చేవరకు నిలిపివేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సిఎన్జి స్టేషన్ల సంఖ్యను పెంచాలి

నేటి ఆధునిక కాలంలో సిఎన్జి (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. వివిధ కార్ల కంపెనీలు సిఎన్జివాహనాలను మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి. దీంతోపాటు అనేకమంది సిఎన్జి కార్ల కొనుగోలు మీద మక్కువ చూపిస్తున్నారు. పెట్రోల్ డీజిల్‌తో పోలిస్తే ధర తక్కువగా వుంది. మైలేజీ రావడం జరుగుతుంది. కార్ల సంఖ్యకు అనుగుణంగా సిఎన్జి స్టేషన్లసంఖ్య తక్కువగా ఉండడంతో కార్లవాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ఆయా పెట్రోల్‌కంపెనీ యాజమాన్యాలు స్పందించి కార్ల వాహన దారుల అవసరార్థం సిఎన్జి స్టేషన్ల సంఖ్య పెంచాలి.

- కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### రైతు సమస్యలను పట్టించుకోండి

వ్యవసాయరంగం భారత ఆర్థికవ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది. ప్రధానంగా, 2013భూసేకరణ చట్టంప్రకారం, భూమి ని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలోఅందడం లేదు. అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షి ంచి, రైతు ఉత్పత్తులకు అనుకూల మైనవిధంగా మార్చాలి. రైతుకు వాస్తవ లాభం చేకూరేలా చేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

### న్యాయం,అన్యాయం అంతా అన్వయంలోనే

ఢిల్లీ హైకోర్టు తనతీర్పులో ఒకచట్టంలోని సెక్షన్‌ని అన్వయించే విధానంవల్ల సహజ న్యాయాన్ని సందిగ్ధతలోకినెట్టింది. అయితే సుప్రీం కోర్టు దాన్ని సరిదిద్ది న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకాన్ని నిలబెట్టింది. 2017లో ఉత్తరప్రదేశ్, ఉన్నావ్‌లో ఒక మైనర్ బాలికపై అప్పటి శాసన సభ్యుడు, సెంగార్ అత్యాచారం చేశాడు. అంతేగాక ఆ బాలిక తండ్రిని హత్య చేయించాడు. కుటుంబ సభ్యులపైదాడి, బెదిరింపులు కొనసాగాయి. అయినా ఆ బాలిక తట్టుకుని, ధైర్యంగా నిలబడి న్యాయ పోరాటం చేస్తూ వస్తోంది. సుప్రీం కోర్టు ఆ రాష్ట్రంలో అయితే ముద్దాయి ప్రభావితం చేస్తాడన్న ఉద్దేశ్యంతో కేసుని ఢిల్లీ పరిధిలోకి మార్చింది. బాలికపై అత్యాచారం, ఆమె తండ్రి హత్య. ఈ రెండు కేసుల్లో నేర నిరూపణ జరిగి ట్రయిల్ కోర్టు తీర్పు మేరకు జైలుశిక్షలో ఉన్నాడు. ముద్దాయి హై కోర్టు కి అప్పీల్ చేయగా ఆ కోర్టు యావజ్జీవ శిక్ష ను తగ్గిస్తూ, బెయిల్ మంజూరు చేసింది. అలా చెయ్యడానికి చెప్పిన ప్రాతిపదిక ఏమంటే క్రింది కోర్టు విధించిన సెక్షన్ ప్రకారం ఆయన పబ్లిక్ సర్వెంట్ అయి ఉండాలని. కానీ చట్టంలో ఎమ్మెల్యే ఆ కేటగిరీ కిందికి వస్తున్నట్లు స్పష్టంగా లేదని. అక్కడ హీనమైన నేరం జరిగింది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### బంగ్లా పరిణామాలు

బంగ్లాలోపరిణామాలుదుఃఖంనుకలిగిస్తున్నాయి. మైత్రి బంధాలు వెల్లి విరియాల్సిన చోటఅపనమ్మకాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పుడు కలిదా జియా మరణంతో ఏ పరిణామాలు చోటు చేసుకుంటాయి అనేది కాలమే నిర్ణయిస్తుంది. కానీ షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం కల్పించడం మూలంగా భారత్ ఒక అపప్రదనుమూటకట్టుకోవాల్సి వస్తుంది. అసలు బంగ్లాకుప మాత్రం చారిత్రక స్పృహ ఉన్నా భారత్‌ను నిందించకూడదు.

-భారత అవినాష్, జనగామ

### సర్పంచుల బాధ్యతలు

గ్రామ ప్రజలకు సంబంధించిన భూమి వివరాలు. భూమి విస్తీర్ణం. సర్వే నెంబర్లు, రెవిన్యూరికార్డులు, ఇండ్లస్థలాలు, వ్యవసాయ భూములు, ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల కోసం ఏర్పాటు చేసిన కాలనీలు వాటి వివరాలు వంటి విషయాలను వివాదాలనుపరిష్కరించడానికి ప్రభుత్వంతప్పనిసరిగా గ్రామ సర్పంచ్‌కీ కొన్ని అధికారాలు, హక్కులు కల్పించాలి. గ్రామాలలో భూ వివాదాలు, అక్రమ నిర్మాణాలు, ఎక్కువగా అవుతున్నాయి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గ్రామ రాజకీయాల్లో బీసీల దూకుడు!

నేటి రాజకీయాల్లో డేటా శక్తి, మీడియా శక్తి అత్యంత కీలకమైంది. బీసీల జనాభా, విద్యా శాతం, గ్రామస్థాయిలో ప్రాతినిధ్యంపై సమగ్ర డాక్యుమెంట్లు, ఇన్ఫోగ్రాఫిక్స్, చిన్న వీడియోలు ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. యువత బిసి ఉద్యమాన్ని డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లో ముందుకు తీసుకెళ్తున్నారు. డేటా సేకరణ, చట్టపరమైన ముసాయిదాలు ప్రజా ఉద్యమ పర్వం, జాతీయ మద్దతు విస్తరణ, అమలు, స్థిరీకరణ, స్థానిక సంస్థల్లో బీసీ ప్రాతినిధ్యం బలపరచడం. ఈ మూడు సంవత్సరాలు బీసీ సామాజిక పునర్నిర్మాణానికి కీలకంగా మారబోతున్నాయి. తెలంగాణలో బీసీల 42శాతం రిజర్వేషన్ డిమాండ్ రాజ్యాంగ హక్కుల పోరాటం మాత్రమే కాదు అది తరతరాలుగా అణగారిన వర్గాల సామాజిక స్వాభిమాన యాత్ర. గ్రామంలోని బిసి ఓటు గ్రామంలోని బిసి నాయకత్వం, గ్రామంలోని బిసి ఐక్యత ఈ మూడుశక్తులు కలిసినాయి. ఈ సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి రిజర్వేషన్ ఉద్యమం విజయవంతం అవుతుంది. బీసీల ప్రాతినిధ్యం పెరగడం అంటే సామాజిక న్యాయం బలపడటం.

డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు

తెలంగాణలో ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఒక స్పష్టమైన రాజకీయ సందేశాన్ని ఇచ్చాయి. ఇవి కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదు సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత అంశాలపై ప్రజలు ఇచ్చిన తీర్పు. ముఖ్యంగా రాష్ట్రంలో జరుగుతున్న పోరాటం 42శాతం బీసీ రిజర్వేషన్ విధానం ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చాటిచెప్పాయి. రిజర్వేషన్ అంటే అవకాశాల పరిమితి అన్న అపోహను ఈ ఎన్నికలు పూర్తిగా ఖండించాయి. బీసీలకు రిజర్వ్‌చేస్తామన్న పార్టీపరంగా చేసిన సీట్లు 42శాతమే అయినప్పటికీ, జనరల్ సీట్లలో బీసీ అభ్యర్థులు సుమారు 56శాతం సీట్లు గెలుచుకోవడం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన పరిణామం. ఇది బీసీలు ఇకపై కేవలం రిజర్వ్ సీట్లకే పరిమితం కాదన్న స్పష్టమైన సంకేతం. మొత్తం 12,707 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగగా, బీసీ రిజర్వేషన్ ద్వారా 2,275 సీట్లు, జనరల్ కేటగిరీ 5,190 సీట్లలో 2,738 సీట్లు బీసీ అభ్యర్థులే గెలుచుకున్నారు. మొత్తంగా 5,013 బీసీ సర్పంచులు ఎన్నికై, రాష్ట్రవ్యాప్తంగా 45.25 శాతం నమోదు చేశారు. జిల్లాలవారీగా చూస్తే బీసీల రాజకీయ బలం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. పెద్దపల్లి జిల్లాలో 63శాతంతో బీసీల విజయం అత్యధికంగా నమోదైంది. మొత్తం 18 జిల్లాల్లో బీసీల గెలుపు 50శాతం మించింది. ఇది గ్రామీణ రాజకీయాల్లో బీసీలు కేంద్ర శక్తిగా ఎదిగిన దానికి నిదర్శనం. ఈ ఫలితాలు ఓటర్ల తీర్పులో వచ్చిన మార్పును కూడా సూచిస్తున్నాయి. ఓటర్లు ఇక కేవలం కుల గుర్తింపులకే పరిమితం కావడం లేదు. పని తీరు, అనుభవం, ప్రజలతో అనుబంధం ఆధారంగా తీర్పు ఇస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య పరిపక్వతకు ఆరోగ్యకరమైన సూచన. రిజర్వేషన్‌వల్ల ప్రతిభ తగ్గుతుంది అన్న వాదనకు ఈ ఎన్నికలు గట్టి సమాధానం ఇచ్చాయి. రిజర్వేషన్ = అవకాశం, అవకాశం = అనుభవం, అనుభవం = పోటీ సామర్థ్యం ఈ సహజ క్రమమే బీసీలను జనరల్ రాజకీయ పోటీలో ముందుకు నడిపించింది. మొత్తంగా చెప్పాలంటే, తెలంగాణ పంచాయతీ ఎన్నికలు ఒక విషయాన్ని స్పష్టంగా నిరూపించాయి. బీసీ రిజర్వేషన్ సమాజాన్ని విభజించలేదు, రాజకీయాలను మరింత సమగ్రంగా మార్చింది. గ్రామ పాలనలో బీసీలు ఇక అనివార్య రాజకీయ శక్తిగా మారారని ఈ ఎన్నికలు చాటిచెప్పాయి. సామాజిక న్యాయం కోసం పునరుద్ధరిస్తున్న బీసీ ఉద్యమం గ్రామాల నుండి రాష్ట్రానికి పునర్నిర్మిస్తున్న సామాజిక న్యాయ పోరాటం ఇది. తెలంగాణలో బీసీ వర్గాలు 42శాతం రిజర్వేషన్ల కోసం కొత్త స్థాయిలో ఉద్యమం మొదలుపెట్టాయి. జనాభా నిష్పత్తి, ఆర్థిక వెనుకబాటు, విద్యాలోపాలు, రాజకీయ ప్రాతినిధ్యం ఇవన్నీ





కలిసి ఈ డిమాండ్‌కు బలమైన ఆధారాలుగా నిలుస్తున్నాయి. ఈ డిమాండ్ ఇప్పుడు కేవలం రాజకీయ నినాదం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాఉద్యమం రూపం దాల్చుతోంది. బీసీ రిజర్వేషన్లకు శాశ్వత రక్షణ కల్పించాలంటే, తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లుని 9వ షెడ్యూల్‌లో చేర్చడం తప్పనిసరి. ఇది కోర్టుల జోక్యాన్ని తగ్గించి, రిజర్వేషన్లను శాశ్వతంగా నిలబెడుతుంది. ఈ దిశగా బీసీ కమిషన్ బలోపేతం, నిర్వహణ, డేటా ఆధారిత సమగ్ర నివేదికలు అవసరం. తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు ఈ ఉద్యమానికి అపూర్వ అవకాశంగా కనిపిస్తున్నాయి. గ్రామ స్థాయి బిసి నాయకత్వం బలపడితే స్థానిక పాలనలో బీసీల నిర్ణయాధికారం పెరుగుతుంది, అనే దానికి ఊపు ఇచ్చింది. జిల్లా-మండల స్థాయిలో బిసి ప్రభావం పెరుగుతుంది, 42 శాతం రిజర్వేషన్ల ఉద్యమానికి నేలస్థాయి బలం ఏర్పడుతుంది అనే దానికి నిదర్శనం. గ్రామం మారితేనే రాష్ట్రం మారుతుంది" అనే మాట ఈ సందర్భంలో మరింత ప్రాముఖ్యం సంతరించుకుంది. 42శాతంబీసీ రిజర్వేషన్ల డిమాండ్‌ను అమలు చేయాలంటే తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినా, పార్లమెంటులో అన్ని పార్టీల మద్దతు కావాలి. జాతీయ స్థాయి బిసి సంఘాలలోడిమాండ్ ఒక పార్టీది కాదు. ఇది రాష్ట్ర ప్రజా డిమాండ్‌గా మారాలి. కులసంఘాల ఐక్యతే ఈ పోరాటానికి శక్తి, తొలిసారి బీసీలలో వందలాది కులాలు ఒకే వేదికపైకి వస్తున్నాయి. బీసీ జేఏసీ, విద్యార్థి సంఘాలు, ఉద్యోగి సంఘాలు, మహిళా సంఘాలు కలిసి రాష్ట్రవ్యాప్తంగా యాత్రలు, అవగాహన సదస్సులు, శాంతియుత ధర్నాలు నిర్వహిస్తున్నాయి. ప్రతి గ్రామం ఒక బీసీ హక్కుల కేంద్రంగా మారాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. నేటి రాజకీయాల్లో డేటా శక్తి, మీడియా శక్తి అత్యంత కీలకమైంది. బీసీల జనాభా, విద్యా శాతం, గ్రామస్థాయి ప్రాతినిధ్యంపై సమగ్ర డాక్యుమెంట్లు, ఇన్ఫోగ్రాఫిక్స్, చిన్న వీడియోలు ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. యువత బిసి ఉద్యమాన్ని డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లో ముందుకు తీసుకెళ్తున్నారు. డేటా సేకరణ, చట్టపరమైన ముసాయిదాలు ప్రజా ఉద్యమ పర్వం, జాతీయ మద్దతు విస్తరణ, అమలు, స్థిరీకరణ, స్థానిక సంస్థల్లో బీసీ ప్రాతినిధ్యం బలపరచడం. ఈ మూడు సంవత్సరాలు బీసీ సామాజిక పునర్నిర్మాణానికి కీలకంగా మారబోతున్నాయి. తెలంగాణలో బీసీల 42శాతం రిజర్వేషన్ డిమాండ్ రాజ్యాంగ హక్కుల పోరాటంమాత్రమే కాదు అది తరతరాలుగా అణగారిన వర్గాల సామాజిక స్వాభిమాన యాత్ర. గ్రామంలోని బిసి ఓటు గ్రామంలోని బిసి నాయకత్వం, గ్రామంలోని బిసి ఐక్యత ఈ మూడుశక్తులు కలిసినాయి. ఈ సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి రిజర్వేషన్ ఉద్యమం విజయవంతం అవుతుంది. బీసీల ప్రాతినిధ్యం పెరగడం అంటే సామాజిక న్యాయం బలపడటం. •

# ఎఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతామా?

తిప్పర్తి శ్రీనివాస్

కృత్రిమ మేధస్సు ప్రపంచాన్ని వేగంగా మార్చేస్తున్న సాంకేతిక విప్లవంగా నిలుస్తోంది. ఒకప్పుడు సినిమాలు, కథల్లో మాత్రమే చూసిన యంత్ర మేధస్సు నేడు మన దైనందిన జీవితంలో భాగమైపోయింది. మొబైల్ ఫోన్‌లో వాయిస్ అసిస్టెంట్ నుంచి బ్యాంకింగ్, వైద్యం, విద్య, పరిశ్రమల వరకూ ఎఐ వినియోగం విస్తరిస్తోంది. అయితే ఈ వేగవంతమైన మార్పులతో పాటు సమాజంలో ఒక కీలకమైన ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎఐ వల్ల ఉద్యోగాలు పోతాయా? లేక కొత్త ఉద్యోగాలు పుడతాయా? అనే సందేహం సామాన్యుల నుంచి నిపుణుల వరకూ అందరినీ ఆలోచింపజేస్తోంది. ఎఐ ప్రవేశంతో కొన్ని ఉద్యోగాలు ప్రమాదంలో పడటం అనివార్యమనే అభిప్రాయం విస్తృతంగా ఉంది. ముఖ్యంగా పునరావృతంగా జరిగే పనులు, నిర్దిష్ట విధానంలో చేయాల్సిన ఉద్యోగాలను ఎఐ సులభంగా భర్తీ చేయగలుగుతోంది. ఉదాహరణకు డేటాఎంట్రీ, కాల్ సెంటర్లలో సాధారణ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, ఫ్యాక్టరీల్లో యంత్రాల ఆపరేషన్, బ్యాంకుల్లో కొన్ని లావాదేవీలు వంటి పనులు ఇప్పటికే ఆటోమేషన్‌కు లోనవుతున్నాయి. ఒకప్పుడు వందల మంది చేసే పనిని ఇప్పుడు కొద్దిమంది పర్యవేక్షణతో యంత్రాలు చేస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగాలు తగ్గుతున్నాయనే భావన సహజంగానే కలుగుతోంది. అయితే ఇది ఎఐ కథలో ఒకే ఒక వైపు మాత్రమే. చరిత్రను పరిశీలిస్తే ప్రతి సాంకేతిక విప్లవం ప్రారంభంలో ఇలాంటి భయాలను రేకెత్తించింది. పరిశ్రమల విప్లవ కాలంలో యంత్రాలు వచ్చినప్పుడు కూడా మనుషుల పనులు పోతాయి అనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కానీ కాలక్రమేణా కొత్త పరిశ్రమలు, కొత్త నైపుణ్యాలు, కొత్త ఉద్యోగాలు పుట్టుకొచ్చాయి. అదే విధంగా ఎఐ కూడా కొన్ని ఉద్యోగాలను తగ్గించినా, అంతకన్నా ఎక్కువగా కొత్త అవకాశాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంది. ఎఐ వల్ల పుట్టుకొస్తున్న కొత్త ఉద్యోగాలను గమనిస్తే ఈ విషయం మరింత స్పష్టమవుతుంది. డేటా సైంటిస్టులు, మెషీన్ లెర్నింగ్ ఇంజినీర్లు, ఎఐ ట్రైనర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, క్లౌడ్ కంప్యూటింగ్ నిపుణులు వంటి ఉద్యోగాలు గత దశాబ్దం క్రితం పెద్దగా లేవు. నేడు ఇవి అత్యంత డిమాండ్ ఉన్న వృత్తులుగా మారాయి. అంతేకాదు, ఎఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడమే కాకుండా వాటిని పర్యవేక్షించడం, నైతికంగా ఉపయోగిస్తున్నామా లేదా అన్నదాన్ని చూసే ఎఐ ఎథిక్స్ నిపుణుల అవసరం కూడా పెరుగుతోంది. ఇక్కడ ఒక



ముఖ్యమైన అంశం మనం గమనించాలి. ఎఐ మనుషులను పూర్తిగా భర్తీ చేయడం కన్నా, మనుషులకు సహాయకుడిగా పనిచేసే అవకాశమే ఎక్కువ. వైద్య రంగాన్ని తీసుకుంటే, ఎఐ స్కాన్లు విశ్లేషించి వ్యాధులను త్వరగా గుర్తించడంలో సహాయపడుతోంది. కానీ తుది నిర్ణయం, రోగితో మానవీయంగా మాట్లాడి చికిత్స ఇవ్వడం మాత్రం డాక్టర్‌దే. విద్య రంగంలో ఎఐ ఆధారిత లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లు విద్యార్థుల స్థాయిని అంచనా వేసి వ్యక్తిగతంగా పాఠాలు సూచిస్తున్నాయి. అయినా ఉపాధ్యాయుడి పాత్ర పూర్తిగా తగ్గిపోలేదు. మార్పు చెందింది, కానీ అవసరం తగ్గలేదు. భారతదేశం వంటి యువ జనాభా ఎక్కువగా ఉన్న దేశానికి ఎఐ ఒక పెద్ద సవాల్‌తో పాటు గొప్ప అవకాశంగా కూడానిలుస్తోంది. సరైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కానీ అదే సమయంలో కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. అందుకే ఇప్పుడు అవసరమైంది రిస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్. అంటే ఉన్న ఉద్యోగాలకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం, మారుతున్న అవసరాలకు తగినట్లుగా మనల్ని మనం మార్చుకోవడం. ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలు ఈ విషయంలో కీలకపాత్ర పోషించాలి. పాఠశాలస్థాయి నుంచే డిజిటల్ లిటరసీ, కోడింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలు నేర్పించాలి. కళాశాలల్లో కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ స్కిల్స్‌పై దృష్టి పెట్టాలి. పరిశ్రమలు కూడా ఉద్యోగులకు నిరంతర శిక్షణ అందిస్తూ మార్పులకు సిద్ధం చేయాలి. అప్పుడే ఎఐ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, లాభాన్ని పెంచుకోవచ్చు. ఎఐతో మరో కీలకమైన చర్చ నైతికతకు సంబంధించినది. యంత్రాలు తీసుకునే నిర్ణయాల్లో మానవ విలువలు, సమానత్వం, న్యాయం ప్రతిబింబించాలా? ఉద్యోగ నియామకాలు, లోన్లు, భద్రత వంటి విషయాల్లో ఎఐ తప్పులు చేస్తే బాధ్యత ఎవరిది? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతకడం కూడా భవిష్యత్ ఉద్యోగాల్లో భాగం కానుంది. అంటే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక బాధ్యత కలిగిన ఆలోచన అవసరం అవుతుంది. ఎఐ వల్ల ఉద్యోగాలు పూర్తిగా నశించిపోతాయనే భయం అతిశయోక్తి. కొన్ని సంప్రదాయ ఉద్యోగాలు తగ్గినా, కొత్త రంగాలు, కొత్త వృత్తులు తప్పకుండా పుడతాయి. మార్పును అడ్డుకోవడం సాధ్యం కాదు, కానీ దానికి సిద్ధమవడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. భయంతో వెనక్కి తగ్గడం కాకుండా, జ్ఞానంతో ముందుకు సాగితే ఎఐ మన శత్రువు కాదు మన సహచరుడిగా మారుతుంది. రేపటి ఉద్యోగ ప్రపంచంలో విజయం సాధించేది యంత్రాలతో పోటీ పడే వారు కాదు, యంత్రాలతో కలిసి పనిచేసే వారు అనే నిజాన్ని గ్రహించినప్పుడే భవిష్యత్ భద్రమవుతుంది. •

# బస్సుల్లో సౌకర్యం కంటే భద్రతే ముఖ్యం!

జి.సత్యనారాయణరాజు

ఈ మధ్య తరచూ స్లీపర్ బస్సు ప్రమాదాల గురించి చదువుతున్నాం. ఈ ప్రయాణం సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, ఇటీవల పెరుగుతున్న ప్రమాదాల కారణంగా భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. స్లీపర్ బస్‌లు అగ్ని ప్రమాదాలకు గురికావడం, అందులోని ప్రయాణికులు మంటలకు ఆహుతై పదుల సంఖ్యలో చనిపోవడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన స్లీపర్ బస్ ప్రమాదంలో 20మందికి పైగా చనిపోవడం అందరినీ కలచి వేసింది. కర్ణాటకలోని చిత్రదుర్గలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 20మందికి పైగా సజీవ దహనమయ్యారు. హైవేపై బస్సు వేగంగా వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న ఓ కంటైనర్ లారీ.. అకస్మాత్తుగా డివైడర్‌ను దాటుకొని వచ్చి బస్సును ఢీకొట్టింది. సరిగ్గా బస్సు డీజిల్ ట్యాంక్ వద్ద ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్లీపర్ బస్సులో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకునేలోపే, మంటల్లో కాలి బూడిదయ్యారు. స్లీపర్ బస్సులు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ అగ్నిప్రమాదాలు, ప్రమాదాల సమయంలో భద్రతపై ఆందోళనలు ఉన్నాయి. ఎందుకంటే ఎగువ బెర్త్‌లలో ఉన్న వారు త్వరగా బయటపడటం కష్టం. కొన్నిబస్సులలోసరైన అత్యవసర నిష్క్రమణలు, వెంటిలేషన్ ఉండవు. చైనావంటి దేశాలు వీటిని నిషేధించాయి. కాబట్టి పేరున్న ఆపరేటర్లను ఎంచుకోవడం భద్రతా లక్షణాలను తనిఖీ చేయడం బస్సు రోడ్డుమీద వేగంగా వెళుతున్నప్పుడు రోడ్డుపై ఏవైనా వాహనాలు ఆగిఉంటే వాటిని ఢీకొనడం ద్వారా నిప్పు అంటుకున్నప్పుడు, మూసి ఉన్న బస్సులలో పొగ వేగంగా వ్యాపిస్తుంది. నిద్రలో ఉన్న ప్రయాణికులను మేల్కొలపడంకష్టం. ప్రమాదాలు జరిగినప్పుడు, పొడవైన బెర్త్‌లు ప్రయాణీకులకు సురక్షితం కాకపోవచ్చు, ఎందుకంటే ఇది గాయాలకు దారి తీయవచ్చు. అధిక లోడింగ్ వల్ల భద్రత మరింత తగ్గుతుంది. సరైన ఫ్యాక్టరీబిల్ట్ మోడళ్ల లేకపోవడం సమస్యగా మారుతోంది. చైనా, బంగ్లాదేశ్ వంటివి స్లీపర్ బస్సులను భద్రతా కారణాల వల్ల నిషేధించాయి. స్లీపర్ బస్సులు సౌకర్యవంతమైనవే కానీ భద్రతాపరంగా సరైనవి కావు. వాటి భద్రత చాలావరకు బస్సు నాణ్యత, ఆపరేటర్ నిబంధనలు అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతపై ఆధారపడి ఉంటుంది. స్లీపర్ బస్సులలో సీట్లకు బదులుగా వాలు పడకలు అమర్చబడి ఉంటాయి. సాధారణ పరిస్థితులలో ప్రయాణానికి సురక్షితంగా ఉంటాయి. చాలా సందర్భాల్లో భద్రతా సమస్యలకు అవే కారణం అవుతాయి. ఒకవేళ స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురైతే బస్సులో ఉండే లాంగిట్యూడినల్ బెర్త్ డిజైన్, తలపై బలంగా తగిలి పెద్ద గాయాలకుకారణం అవుతుంది. వెన్నెముక సంబంధ గాయాలవుతాయి. రాత్రి పూట జర్నీ కారణంగా డ్రైవర్ అలసటకు గురయ్యే అవకాశం ఉంటుంది. తక్కువ లైటింగ్, వంకర రోడ్లు ప్రమాద అవకాశాలను పెంచుతాయి. డ్రైవర్లకు అలసట వస్తే కాసేపు



విశ్రాంతి తీసుకునే అవకాశం ఉండదు. ఎందుకంటే సరైన సమయానికి వారిని వారి గమ్యస్థానాలకు చేర్చాలి. స్లీపర్ బస్సులలో ప్రయాణించడం వల్ల పలురకాల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. విండోలు మూసివేయడం వల్ల వాంతులు, వికారం లాంటివి కలుగుతాయి. స్లీపర్ బస్సుల్లో ప్రయాణించేవారికి వెన్నెముక, మెడపై ఒత్తిడి కలుగుతుంది. ముఖ్యంగా సుదూర ప్రయాణంలో ఈ సమస్యలు తలెత్తుతాయి. స్లీపర్ బస్సులలో ప్రయాణం చేసే సమయంలో టాయిలెట్స్‌కు ఇబ్బంది ఉండటం వల్లన తక్కువగా నీళ్ల తాగుతారు. సేఫ్‌గా జర్నీచేయాలనుకునే ప్రయాణీకులు అనుభవం ట్రావెల్స్ బస్సులను ఎంచుకోవాలి. మొదట్లో కొద్దిపాటి స్లీపర్ బస్సులే నడిచేవి. క్రమంగా ఎక్కువ మంది ప్రైవేట్ ట్రావెల్ నిర్వాహకులు, సాధారణ సీటింగ్ బస్సులను స్లీపర్ బస్సులుగా మార్చి, ఎక్కువ టికెట్ ధరలు వసూలు చేయడం ప్రారంభించారు. ఇప్పుడు చాలా బస్సుల్లో 35 నుండి 40 వరకు బెర్తులు ఉండటంతో అటూ ఇటూ కదలడం కష్టంగా ఉంటోంది. మామూలుగా చిన్నాచితకా అగ్ని ప్రమాదానికిగురైన సమయాల్లో ప్రాణనష్టం తక్కువే ఉంటుంది. కానీ అగ్ని ప్రమాదం సంభవిస్తే ప్రయాణికులు తేరుకునేలోగానే అగ్నికీలలు వారిని ఎలా ముంచెత్తుతాయి. తాజాగా కర్ణాటకలో జరిగిన మరో బస్సు ప్రమాదంలో 13మంది మృతి చెందారు. సెప్టెంబర్ 14న రాజస్థాన్‌లో దగ్ధమైన ప్రైవేటుట్రావెల్స్ బస్సు. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సులో భారీగా మంటలు చెలరేగి 20మంది సజీవదహనమయ్యారు. సెప్టెంబర్ 23న పెళ్లి బృందం బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. వెంటనే అప్రమత్తమైన అందరూ కిందకు దిగిన తర్వాత బస్సు దగ్ధమైంది. సెప్టెంబర్ 26న హైదరాబాద్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు వ్యాపించాయి. వెంటనే స్పందించడంతో ప్రాణ నష్టం సంభవించలేదు. అక్టోబర్ 24న కర్నూలులో ట్రావెల్స్ బస్సు ప్రమాదం. అర్ధరాత్రి బైక్‌ను బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో 19 మందిమృతి చెందారు. అక్టోబర్ 26న యూపీలో స్లీపర్ బస్సులో మంటలు చెలరేగాయి. అక్టోబర్ 29న మహారాష్ట్రలోని సమృద్ధి హైవేపై బస్సులో మంటలు వ్యాపించాయి. ఈఏడాది నవంబర్ 3న చేవెళ్ల బస్సు ప్రమాదంలో 19మంది దుర్మరణం పాలయ్యారు. డిసెంబర్ 12న మారేడుమిల్లి వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సులోయలో పడి తొమ్మిది మంది మరణించారు. దీంతో రాత్రిళ్ళు ఈ రూట్‌లో బస్ ప్రయాణాలను నిషేధించారు. డిసెంబర్ 16న యూపీలోని మథురవద్ద ఎక్స్‌ప్రెస్ హైవేపై పొగ మంచు కారణంగా బస్సులు ఢీకొనడంతో వాహనాల్లో మంటలు చెలరేగి 13 మంది మరణించారు. డిసెంబర్ 24న తమిళనాడులో ఓ బస్ రెండు కార్లను ఢీకొనడంతో తొమ్మిదిమంది మృత్యువాత పడ్డారు. డిసెంబర్ 25న కర్ణాటకలో బస్సు ప్రమాదంలో 13 మంది మృతి చెందారు. డిసెంబర్ 26న గుంటూరు జిల్లా నల్లపాడులో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మరణించారు. స్లీపర్ బస్సుల్లో ఎగువ బెర్త్‌కంటే సురక్షితమైనది ఏదీలేదు. బస్సులో ప్రయాణించేటప్పుడు మీ వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి. ప్రయాణీకులు సౌకర్యంతో పాటు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వాలు కఠినమైన తనిఖీలు నిర్వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. •

02-1Pg5 -fff.qxd:02-1Pg5 -fff.qxd 1/1/02 6:00 AM Page 1



# పాక్, భారత్ అణుకేంద్ర జాబితాల మార్పిడి

## తమ దేశాల్లోని ఖైదీల వివరాలు కూడా ఇచ్చిపుచ్చుకున్న వైనం



**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత్ పాకిస్తాన్‌లు కొత్త సంవత్సరంలో కీలక అవగాహనకు వచ్చాయి. తమతమ దేశాల్లో ఉన్న అణు వ్యవస్థలు, తమ తమ దేశాల్లో ఉన్న ఖైదీల వివరాలను పరస్పరం మార్పిడిచేసుకున్నాయి. ద్వైపాక్షిక బంధం దారుణంగా క్షీణించడం, గత మేనెలలోనే కూడా రెండుదేశాల సంబంధాలు అథమస్థాయికి చేరుకున్న తరుణంలో ఈ కీలక పరస్పర మార్పిడి రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఖలీదా జియా అంత్యక్రియలకు వెళ్లిన భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ ఆయాజ్ సాదిక్‌తో భేటీ అయి పరస్పరం చర్చించారు. రెండుదేశాలమధ్య కీలక ఉన్నతస్థాయి ప్రతినిధులు కలుసుకోవడం కూడా ఇదే మొదటిసారి. ఆపరేషన్ సింధూర్ తర్వాత అటు పాక్ స్పీకర్, ఇటు విదేశాంగ మంత్రుల భేటీ కీలకంగా మారింది. న్యూక్లియర్ వ్యవస్థలపై ఎట్టిపరిస్థితుల్లోనూ దాడులు చేయకూడదని చేసుకున్న ఒప్పందం ప్రకారం అణు కేంద్రాల జాబితాలను రెండుదేశాలు మార్పిడి చేసుకున్నాయి. దౌత్యమార్గాలకు మాత్రమే పరిమితంచేయాలనే ఆనాటి ఒప్పందంలో ఉంది. 1992 నుంచి కూడా రెండుదేశాలమధ్య ఈ సాంప్రదాయం కొనసాగుతోంది. ఈ ఒప్పందం 1988లో సంతకాలు జరిగాయి. 1991 నుంచి అమలులోకి వచ్చింది. భారత్, పాకిస్తాన్‌లు రెండుదేశాలు కూడా పరస్పరం తమ వద్ద ఉన్న అణు వ్యవస్థల వివరాలను జాబితాలరూపంలో మార్పిడిచేసుకోవాలి. ప్రతి ఏటా జనవరి ఒకటవ తేదీ ఇలా జరుగుతుంది. వరుసగా 35వ సారి కొత్తసంవత్సరంలో ఈ భేటీ జరిగినపరస్పర మార్పిడి జరిగింది. అలాగే 2008లో జరిగిన కాన్సులర్ యాక్సెస్ ఒప్పందం ప్రకారం రెండుదేశాలకూ కూడా తమతమ దేశాల్లో పట్టుకున్న ఖైదీల వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. భారత్ మొత్తం 391 మంది పౌరఖైదీలు, 33 మంది మత్స్యకారులు తమ కస్టడీలో ఉన్నట్లు ప్రకటించింది. వీరంతా పాకిస్తానీయులేనని స్పష్టంచేసింది. అలాగే పాకిస్తాన్‌కూడా తమ వద్ద 58 మంది పౌర ఖైదీలు, 199 మంది మత్స్యకారులున్నట్లు వెల్లడించింది. వీరంతా భారతీయులేనని ప్రకటించింది. పౌరఖైదీలను పరస్పరం సత్వరమే విడుదల చేసుకోవాలని వర్గాల్లో ప్రస్తావించారు. మత్స్యకారులను తమ పడవలతోసహా మార్చుకోవాలి. అలాగే శిక్షలు పూర్తిచేసుకున్న 167 మంది భారత మత్స్యకారులు, పౌర ఖైదీలను వెంటనేవిడుదల చేయాలని కోరింది. 35మంది భారత పౌరుల ఖైదీలుగా ఉన్నవారికి కాన్సులర్ యాక్సెస్ అందించాలని కోరింది. ఇప్పటివరకూ2661 మంది మత్స్య కారులు, 71 మంది పౌరులుగా ఉన్న ఖైదీలు పాకిస్తాన్‌నుంచి భారతకు వచ్చారు. 2014 నుంచి ఇలా జరిగింది. 500 మందికి పైగా మత్స్యకారులు, 13 మంది పౌరఖైదీలను 2023నుంచి బదలీచేసినట్లు భారత్‌ప్రకటించింది.



## క్రాన్స్‌మోంటానా రిసార్ట్‌లో
# భారీ అగ్నిప్రమాదం
## 40 మందికిపైగా మృతి

**బెర్న్, జనవరి 1:** స్విట్జర్లాండ్‌లో నూతన సంవత్సరం వేడుకలు తీవ్ర విషాదాంతమయ్యాయి. క్రాన్స్ మోంటానా అనే ప్రముఖ లగ్జరీ స్కీ రిసార్ట్‌లోని ఓ బార్‌లో గురువారం తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించింది. లీ కాన్స్టెలేషన్ అనే బార్‌లో పర్యాటకులు న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుంటుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందగా, అనేకమంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన సమయంలో బార్‌లో 100 మందికి పైగా పర్యాటకులు ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 1:30 గంటల ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. వాలిస్ కంటోన్ పోలీసుల వివరాల ప్రకారం పేలుడు ధాటికి మంటలు చెలరేగాయి. పేలుడుకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీస్ ప్రతినిధి గేటన్ లాథియన్ వార్తా సంస్థలకు వివరించారు. మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువ మంది సెలవుల కోసం వచ్చిన విదేశీ పర్యాటకులేనని ఆయన పేర్కొన్నారు. మరోవైపు స్థానిక పత్రిక లీ నోవెల్లిస్ట్ కథనం ప్రకారం ఈ ప్రమాదంలో దాదాపు 40 మంది మరణించారని, 100 మందికి పైగా గాయపడ్డారని అంచనా వేస్తున్నారు. అయితే మరణాల సంఖ్యపై పోలీసుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఓ సంగీత కచేరీ సందర్భంగా కాల్చిన బాణసంచా వల్లే మంటలు అంటుకుని పేలుడు సంభవించి ఉండవచ్చని స్విస్ మీడియా సంస్థ బ్లిక్ అనుమానం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. హెలికాప్టర్ల ద్వారా క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా ఆ ప్రాంతంలో నో ఫ్లై జోన్ విధించారు. బాధితుల బంధువుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు.

# దేశ సమగ్రతకు మతసామరస్యమే ప్రధానం

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**న్యూఢిల్లీ, జనవరి 1:** సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు. డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజెల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతిని అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ భారత్‌లో నివసిస్తూ వందేమాతరం అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికలు వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరికైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

# రష్యాపై డ్రోన్ దాడి



- 24 మంది మృతి, 50మందికి పైగా గాయాలు
- నూతన సంవత్సర వేడుకల్లో విషాదం
- ఇది ఉక్రెయిన్ పనే: మాస్కో ఆరోపణ

**మాస్కో, జనవరి 1:** రష్యా నియంత్రణలోని ఖేర్సన్ ప్రాంతంలో భారీగా డ్రోన్ దాడులు జరిగాయి. నూతన సంవత్సర వేడుకల జరుగుతున్న ఓ ఆవాసంపైనా డ్రోన్ దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా గాయపడ్డారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఖేర్సన్ రీజియన్‌లోని నల్ల సముద్రం తీరంలో ఉన్న ఖోర్లీ గ్రామంలో కేఫ్ అండ్ హోటల్‌పై డ్రోన్ల దాడి జరిగింది.ఆ సమయంలో అక్కడ న్యూఇయర్ సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. ప్రజలంతా పార్టీని ఎంజాయ్ చేస్తున్నారు. అదే అదునుగా ఉక్రెయిన్ దాడికి దిగింది. ఈ దాడిలో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఈ విషయాన్ని ఖేర్సన్ గవర్నర్ వ్లాదిమిర్ సాల్డో వెల్లడించారు. ఉక్రెయినే ఈ దారుణానికి పాల్పడిందని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వ్లాదిమిర్ సాల్డో తెలిపారు. అర్ధరాత్రి వేళ పౌరులే లక్ష్యంగా జరిగిన ఈ ఘటన అత్యంత క్రూరమైనదిగా అభివర్ణించారు.

# 'బ్యాడ్‌బాయ్ బిలియనీర్స్'..
# నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌కు కోర్టు స్టే ఎత్తివేత




**హైదరాబాద్, జనవరి 1:** ఐటీ దిగ్గజం సత్యం కంప్యూటర్స్ వ్యవస్థాపకుడు రామలింగరాజుకు కోర్టులో చుక్కెదురైంది. నెట్‌ఫ్లిక్స్ ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన బ్యాడ్ బాయ్ బిలియనీర్స్: ఇండియాడాక్యుమెంటరీ సిరీస్‌లో సత్యం కుంభకోణం ఎపిసోడ్ స్ట్రీమింగ్‌పై ఐదేళ్లుగా ఉన్న స్టేను హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఎత్తివేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నాలుగో ఎపిసోడ్ రైడింగ్ ది టైగర్ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, సుబ్రతా రాయ్, రామలింగరాజుల ఆర్థిక నేరాలపై ఒక ఇన్వెస్టిగేటివ్ సిరీస్‌ను ప్రకటించింది. తన ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని, తనపై జరుగుతున్న విచారణ ప్రభావితం అవుతుందని రామలింగరాజు 2020 సెప్టెంబర్‌లో హైదరాబాద్ కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో కోర్టు స్టే ఇవ్వడంతో మిగిలిన మూడు ఎపిసోడ్లు విడుదలైనప్పటికీ సత్యం ఎపిసోడ్ మాత్రం నిలిచిపోయింది. ఈ కేసును సుదీర్ఘంగా విచారించిన సిటీ సివిల్ కోర్టు అదనపు ప్రధాన న్యాయమూర్తి తుది తీర్పు వెలువరించారు. ఈ డాక్యుమెంటరీ కేవలం పబ్లిక్ రికార్డులు, వార్తా పత్రికల్లో వచ్చిన సమాచారం, లిఖితపూర్వక పత్రాల ఆధారంగానే రూపొందించబడిందని కోర్టు అభిప్రాయపడింది.

ఇందులో రామలింగరాజు వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూసే ప్రయత్నం జరగలేదని, ప్రజలకు ఒక చారిత్రక ఆర్థిక మోసం గురించి వివరించడమే దీని ఉద్దేశమని నెట్‌ఫ్లిక్స్ వాదనతో కోర్టు ఏకీభవించింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు త్వరితగతిన విచారణ పూర్తి చేసిన కోర్టు, గతంలో ఇచ్చిన స్టేను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

## బెంగాల్ తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా
# నందినీ చక్రవర్తి



**కోల్‌కత్తా,జనవరి 1:** పశ్చిమ బెంగాల్ రాష్ట్ర చరిత్రలోనే తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి నందినీ చక్రవర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటివరకు హోం, హిల్ అఫైర్స్ విభాగంలో అదనపు ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆమెను ప్రభుత్వం ఈ అత్యున్నత పదవికి ఎంపిక చేసింది. 1994 బ్యాచ్‌కి చెందిన నందినీ చక్రవర్తి తన మూడు దశాబ్దాల కెరీర్‌లో అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్ బుధవారంతో పదవీ విరమణ చేసారు. వాస్తవానికి ఆయన గత జూన్‌లోనే రిటైర్ కావాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కోరిక మేరకు కేంద్రం ఆరు నెలల పొడిగింపు ఇచ్చింది. మరో ఆరు నెలల పొడిగింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్రంలోని డీవోపీటీ తిరస్కరించడంతో ఆయన పదవీ విరమణ అనివార్యమైంది. అయితే, మనోజ్ పంత్ సేవలను వినియోగించుకోవాలని భావించిన ప్రభుత్వం ఆయనను ముఖ్యమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. నందినీ చక్రవర్తి నియామకానికి సరిగ్గా ఒకరోజు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా బెంగాల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నియామకాల్లో కేంద్ర నిబంధనలను పక్కన పెడుతోందని, తమకు అనుకూలమైన వారిని నియమించుకోవడానికి నిబంధనలను సడలిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే ఈ మార్పులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. నందినీ చక్రవర్తి కెరీర్‌లో కొన్ని వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా గవర్నర్ సి.వి. ఆనంద బోస్‌కు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సమయంలో రాజ్‌భవన్, రాష్ట్ర సచివాలయం (నబన్న) మధ్య జరిగిన ఘర్షణ ఆమెను వార్తల్లో నిలిపింది. అప్పట్లో ఆమెను ఆ పదవి నుంచి తొలగించాలని గవర్నర్ కోరినప్పటికీ, ప్రభుత్వం తొలుత నిరాకరించి, ఆ తర్వాత పర్యాటక శాఖకు బదిలీ చేసింది. అయితే, 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, అనుభవజ్ఞురాలైన నందినీ చక్రవర్తిని ఈ పదవిలో నియమించడం ద్వారా పాలనపై పట్టు పెంచుకోవాలని మమతా బెనర్జీ ప్రభుత్వం భావిస్తోంది.

# బంగ్లా మరింత చీకటిలోకి

## ప్రభుత్వంపై విరుచుకుపడిన మాజీ ప్రధాని షేక్ హసీనా

**న్యూఢిల్లీ, జనవరి 1:** అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ తీవ్రతీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ సోషల్‌మీడియాలో షేక్ హసీనా సందేశాన్ని ఇచ్చారు. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారని హసీనా పేర్కొన్నారు. ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు. మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు. ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తామని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

# బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ దురంధర్‌కు కేంద్రం ఝలక్!
## మార్పులు చేసి రిలీజ్ చేయాలని ఆదేశం

**ముంబయి, జనవరి 1:** బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న తరుణంలో కేంద్రం కొన్ని మార్పులు చేయాలని ఆదేశించడంతో మార్పులతో కూడిన చిత్రాన్ని మళ్లీ వసూలుచేసారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు చిత్రంలో వివాదాస్పదంగా మారే అవకాశం ఉన్న బలోచ్ అనే పదాన్ని మ్యూట్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కొన్ని పదాలను, డైలాగులను తొలగించాలని కేంద్రం చిత్ర బృందానికి సూచించింది. ఈ మేరకు డిస్ట్రిబ్యూటర్లు దేశవ్యాప్తంగా ఉన్న థియేటర్ యాజమాన్యాలకు ఈమెయిల్స్ పంపారు. పాత ప్రింట్ స్థానంలో మార్పులు చేసిన కొత్త డిజిటల్ సినిమా ప్యాకేజీని డౌన్‌లోడ్ చేసుకుని, జనవరి 1 నుంచి ప్రదర్శించాలని కోరారు. ఇందులో రెండు పదాలను మ్యూట్ చేయగా, ఒక డైలాగ్‌ను మార్చారు. మ్యూట్ చేసిన పదాల్లో ఒకటి పాకిస్థాన్‌కు సంబంధించిన బలోచ్ కాగా, రెండో పదం, మార్చిన డైలాగ్ వివరాలు ఇంకా తెలియరాలేదు. ఉరి: ది సర్జికల్ స్ట్రైక్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం పాకిస్థాన్ సామాజిక ఘర్షణలు, ఉగ్రవాదానికి, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య ఉన్న సంబంధాల నేపథ్యంలో సాగుతుంది. ఇందులో రణ్‌వీర్ సింగ్‌తో పాటు అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా, ఆర్.మాధవన్, సంజయ్ దత్ వంటి భారీ తారాగణం నటించింది. ఈ కథ వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన కల్పిత గాథ అని సెన్సార్ బోర్డు ఇప్పటికే స్పష్టం చేసింది. రాజకీయ, సామాజిక సున్నితత్వం దృష్ట్యా కేంద్రం ఈ తాజా మార్పులను సూచించినట్లు తెలుస్తోంది.

# ఒడిశాలో అవినీతి తిమింగలం

## అడిషనల్ తహసీల్దార్ ఇంట్లో విజిలెన్స్ అధికారుల సోదాలు
## రూ.73.66 లక్షల నగదు, భారీగా స్థిరాస్తుల దస్త్రాలు సీజ్
## నిందితుడు అరెస్టు, ప్రత్యేక కోర్టుకు తరలింపు, రిమాండ్



**భువనేశ్వర్, జనవరి 1:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణపై ఒడిశా రెవెన్యూ శాఖలో అదనపు తహసీల్దార్ ఇంట్లో విజిలెన్స్ అధికారులు చేశారు. రూ.73.66 లక్షల నగదు, 560 గ్రాముల బంగారం, భారీగా స్థిరాస్తులు, బ్యాంకుల్లోనూ, పోస్టాఫీసులోనూ భారీగా డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు. నగదుతోపాటు స్థిరాస్తుల దస్త్రాలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటన కటక్ జిల్లాలోని బారంగ్‌లో జరిగింది. అదనపు రెవన్యూ అధికారి జితేంద్ర కుమార్ పాండా ఇంటితోపాటు, అతని బంధువుల ఇంట్లోనూ విజిలెన్స్ అధికారులు సోదాలు చేశారు. తాళం వేసిన ఓ ఇంట్లో సోదాలు చేయగా, రూ.70 లక్షల నగదు వెలుగు చేసింది. అది జితేంద్రకుమార్ పాండా అత్తగారిల్లుగా గుర్తించారు. రూ.560 గ్రాముల బంగారం, రూ.36.97 లక్షలకు పైగా విలువైన బ్యాంక్, పోస్టల్ డిపాజిట్లు, రూ.23.40 లక్షల విలువైన లగ్జరీ కారు, నాలుగు ద్విచక్ర వాహనాలతో పాటు లెక్కల్లో చూపని స్థిరాస్తులను విజిలెన్స్ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. భువనేశ్వర్‌లోనే మూడు ట్రిపుల్ స్టోరీ బిల్డింగ్‌లు, రెండు బీహెచ్‌కే ఫ్లాట్ ఉన్నది. ఖోర్ధా జిల్లాలో డబుల్ స్టోరీ బిల్డింగ్ ఉన్నది. నాలుగు ఖరీదైన ప్లాట్లు ఉన్నాయి. భువనేశ్వర్‌లోని చాలా సంపన్నమైన ప్రాంతంలో ఆ ప్లాట్లు ఉన్నాయి. మరో లొకేషన్ నుంచి 7 లక్షల నగదు, వంద గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఎస్బీఐ బ్యాంకుకు చెందిన లాకర్ వివరాలను సేకరిస్తున్నారు.

# గోల్డ్ స్మగ్లింగ్ రాకెట్ గుట్టు రట్టు

## - రూ.3.89 కోట్ల విలువైన 3.05 కేజీల బంగారు స్వాధీనం

**ముంబై, జనవరి 1 :** ముంబై ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగారు స్మగ్లింగ్ ముఠాను డిఆర్ఐ అధికారులు రట్టు చేశారు. నీటి గ్లాసులో దాచిపెట్టిన 3.05 కిలోల 24 క్యారెట్ల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విలువ రూ.3.89 కోట్లు. డిఆర్ఐ అధికారులు బుధవారం రాత్రి ముంబై ఛత్రపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. బహ్రెయిన్ నుండి వచ్చిన ఒక భారతీయుడిని అదుపులోకి తీసుకుని అతని వస్తుసామగ్రిని సోదా చేయగా, అతని బ్యాగులో మైనపు రూపంలో బంగారు ధూళి ఉన్న పన్నెండు గుళికలు బయటపడ్డాయి.

# సంక్షిప్తంగా..

## మద్యం వాసన.. ఎయిరిండియా పైలట్ అదుపులోకి

**న్యూఢిల్లీ, జనవరి 1:** విమానం ఎక్కుతుండగా మద్యం వాసన రావడంతో ఎయిరిండియా పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. కెనడాలోని వాంకోవర్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. జాతీయ మీడియా కథనం ప్రకారం.. పైలట్ నుంచి మద్యం వాసన వస్తుందని గమనించిన విమానాశ్రయ సిబ్బంది ఒకరు కెనడా అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే అతనికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా అందులోవిఫలమయ్యారు. దాంతో వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ పైలట్ వాంకోవర్ నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాన్ని నడపాల్సి ఉంది. ఈ ఘటనతో అదికాస్త ఆలస్యమైంది. డిసెంబర్ 23న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా దీనిపై దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా స్పందించింది. విధి నిర్వహణకు తగిన అర్హతపై ఆందోళన వ్యక్తంచేసిన కెనడా అధికారులు తర్వాత తమ పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారని పేర్కొంది. భద్రతా ప్రొటోకాల్స్‌ను పరిగణనలోకి తీసుకుని వేరే పైలట్‌కు బాధ్యతలు అప్పగించామని తెలిపింది.

## బిఎండబ్ల్యూ కార్ల టెండర్‌ను రద్దు చేసిన లోక్‌పాల్



**న్యూఢిల్లీ, జనవరి 1:** అవినీతి నిరోధక అంబుడ్స్‌మెన్ లోక్‌పాల్ ఒక్కొక్కటి రూ.70 లక్షల విలువైన ఏడు బిఎండబ్ల్యూ కార్ల కొనుగోలుకు టెండర్ ఆహ్వానించడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. దీంతో అంబుడ్స్‌మెన్ వెనక్కి తగ్గింది. ఆ కార్ల టెండర్‌ను రద్దు చేసింది. లోక్‌పాల్ చైర్మన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఖాన్విల్కర్ సహా ఏడుగురు జ్యుడీషియల్, నాన్ జ్యుడీషియల్ సభ్యుల కోసం కొన్ని నెలల క్రితం కార్ల టెండర్‌ను లోక్‌పాల్ ఆహ్వానించింది. ఎంపికైన విక్రయదారు బిఎండబ్ల్యూ కార్లను నడిపే విధానంపై ఏడు రోజులు తమ డ్రైవర్లకు శిక్షణ ఇవ్వాలని, ఈ ఖర్చును వారే భరించాలని షరతు విధించింది. దాంతో విమర్శలు వ్యక్తమయ్యాయి.

## బంగ్లాలో మరో హిందూ వ్యక్తిపై దాడి.. తీవ్రగాయాలు

**ఢాకా, జనవరి 1:** మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. తాజాగా మరో హిందువుపై మూక దాడి జరిగింది. ఈ దాడిలో సదరు వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక మీడియా వివరాల ప్రకారం.. డిసెంబరు 31న దేశంలోని షరియత్‌పూర్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. 50 యేళ్ల వ్యక్తి ఖోకోన్‌దాస్‌పై ఓ బృందం దాడి చేసింది. పదునైన ఆయుధాలతో గాయపరిచింది. తర్వాత నిప్పంటించింది. ఈ దాడిలో ఖోకోన్‌దాస్ తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, బంగ్లాదేశ్‌లో హిందూ వ్యక్తిపై దాడి జరగడం నెల రోజుల వ్యవధిలో ఇది నాలుగో ఘటన.
గతనెల 24న బంగ్లాదేశ్‌లోని కలిమోహార్ యూనియన్‌లో హోస్సైన్‌డంగా ప్రాంతంలో 29 యేళ్ల అమృత్ మండల్ అనే వ్యక్తిని ఓ గుంపు కొట్టి చంపిన విషయం తెలిసిందే.

## చైనాలో కండోమ్స్‌పై 13 శాతం పన్ను అమలు



**బీజింగ్, జనవరి 1:** జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోన్న చైనా జననాల రేటును పెంచేందుకు ఎన్నో అవస్థలు పడుతోంది. ఇందులో భాగంగా కండోమ్ సహా గర్భనిరోధక సాధనాలు, ఔషధాలపై 13 శాతం పన్ను విధించింది. కొత్త సంవత్సరం (జనవరి 1 నుంచి) వేళ ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. వృద్ధ జనాభా పెరిగిపోతుండటం, ఆర్థిక వ్యవస్థ మందగమనంలో కొనసాగుతుండటం వంటి పరిస్థితుల్లో యువత పెళ్లి చేసుకొని పిల్లల్ని కనేలా చైనా ప్రభుత్వం ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది.
ఈ క్రమంలో గర్భనిరోధక సాధనాలు సహా పలు వస్తువులపై 13 శాతం పన్ను విధిస్తూ విలువ ఆధారిత పన్ను (వ్యాట్) చట్టాన్ని ఇప్పటికే సవరించింది.
డ్రాగన్ కొన్ని దశాబ్దాల పాటు కుటుంబ నియంత్రణ కఠినంగా అమలు చేసింది. దాంతో ఈ ఉత్పత్తులపై 1993 నుంచి పన్ను మినహాయింపు కొనసాగింది. ఇటీవల దానిని ఎత్తివేసిన ప్రభుత్వం.. తాజాగా కొత్త పన్నును అమల్లోకి తీసుకువచ్చింది.

# ఖురాన్‌పై ప్రమాణంచేసి బాధ్యతలు స్వీకరించిన న్యూయార్కు మేయర్ మమ్దానీ



**న్యూయార్కు, జనవరి 1:** అమెరికాలోనే అతిపెద్ద నగరమైన న్యూయార్క్ పాలనా పగ్గాలను యువ డెమొక్రాట్ జోహ్రాన్ మమ్దానీ చేపట్టారు. నూతన సంవత్సరం 2026 ప్రారంభమైన తొలి నిమిషాల్లోనే ఆయన పదవీ స్వీకార ప్రమాణం చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు. న్యూయార్క్ నగర చరిత్రలో ఒక మేయర్ పవిత్ర ఖురాన్‌పై ప్రమాణం చేయడం ఇదే తొలిసారి. మమ్దానీ కేవలం మొదటి ముస్లిం మేయర్ మాత్రమే కాదు, ఈ పదవిని చేపట్టిన మొట్టమొదటి దక్షిణాసియా వాసి, ఆఫ్రికా సంతతి వ్యక్తిగా కూడా రికార్డుల్లోకి ఎక్కారు.మమ్దానీ తన మొదటి ప్రమాణ స్వీకార వేడుకను అత్యంత విభిన్నంగా నిర్వహించారు. మన్హట్టన్ భూగర్భంలో 1945 నుంచి మూసివేసి ఉన్న చారిత్రక ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్‌ను ఈ వేడుకకు వేదికగా ఎంచుకున్నారు. ఈ నగరాన్ని నడిపించే శ్రామిక వర్గం పట్ల నాకున్న గౌరవానికి ఇది సంకేతమని వ్యాఖ్యానించారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ సమక్షంలో, తన కుటుంబ సభ్యుల మధ్య ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.ప్రమాణ స్వీకారంకోసం మమ్దానీ మూడు పవిత్ర ఖురాన్ ప్రతులు వాడారు.ఒకటి తన తాతగారికి చెందిన ఖురాన్ ప్రతి కాగా, రెండోది 18వ శతాబ్దానికి చెందిన, నల్లజాతీయుల చరిత్రను ప్రతిబింబించే ఆర్టురో షోంబర్గ్ సేకరించిన అత్యంత అరుదైన ఖురాన్ ప్రతి. మూడోది తన నానమ్మ ఖురాన్ ప్రతిని కూడా ఆయన ఉపయోగించారు. అర్ధరాత్రి జరిగిన ప్రైవేట్ వేడుక తర్వాత, గురువారం మధ్యాహ్నం 1 గంటకు సిటీ హాల్ మెట్లపై బహిరంగ ప్రమాణ స్వీకార వేడుక జరిగింది.




# కొత్త సంవత్సరంలో సకల శుభాలు కల్పించు కైలాసనాథ

## • శ్రీకాళహస్తీరాలయానికి పోటెత్తిన భక్తజనం • శివున్ని దర్శించుకున్న జమ్మూకాశ్మీర్ గవర్నర్ • ఆపై రాహుకేతు దోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త: మారుతున్న కాలం. గత కొన్నేళ్ళ నుంచి మన సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారు. సంప్రదాయాలు, సంస్కృతికి వేదికలు దేవాలయాలు. అక్కడ నుంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి అలంకారాలు, అర్భాటాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో చక్కగా దేవుళ్ళను దర్శించుకుంటున్నారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ఆంగ్ల సంవత్సరాది ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటుచేసుకుంది. ఆలయాధికారులు ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు. ఒక్కసారిగా స్థానికులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు రావటంతో భక్తుల సునామిలా మారింది. వేలాది మంది భక్తులు వచ్చినా ఇఓ బాపిరెడ్డి, ఆలయ సిబ్బంది ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు. దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లు చాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు.. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఆలయ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరా చేశారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

### సాయిబాబా సన్నిధిలో..

శ్రీకాళహస్తి పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన షిరిడిసాయిబాబా ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాను ప్రత్యేక పూలతో అలకరించారు. ఉదయం నుండి అభిషేకాలు, అర్చకులు నిర్వహించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరణ చేయడంతో ఆకట్టుకుంది. అలాగే చెన్నై రోడ్డులోని సాయిబాబా గుడి నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొన్నారు. తేరు వీధిలో వెలసియున్న షణ్ముఖస్వామి ఆలయం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎంతో మంది భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు.




## శ్రీకాళహస్తీశ్వరాలయంలో జమ్ముకాశ్మీర్ గవర్నర్

# రాహుకేతు దోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జమ్ముకార్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా కుటుంబసభ్యులతో జరిపించుకున్నారు. జమ్ముకార్మీర్ గవర్నర్ కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి సారధ్యంలో ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, పిఆర్ఓ రవిలు వేదపండితులచే స్వాగతం పలికారు. సిన్హా ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఇఓ బాపిరెడ్డి వెంటనే సహాస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ప్రత్యేక టిక్కెట్టుతో వేదపండితులను ఏర్పాటు చేసారు. పూజలు జరిపిన తరువాత వారికి స్వామి అమ్మవార్ల అలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఎఇఓ మోహన్ అందించారు.

# దీపిక అదుర్స్

## • అంధత్వం అవహేళన చేసినా... ప్రపంచాన్ని గెలిచి చూపించింది • మాజీ మంత్రి రఘువీరారెడ్డి... క్రికెటర్‌కు ఘనసన్మానం




మడకశిర టౌన్, జనవరి 1 ప్రభాతవార్త: అంధత్వం అవహేళన విధి చేసిన నుండి అంధుల మహిళ కెప్టెన్ దీపిక ప్రపంచాన్ని గెలిచి చూపించిందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. పాఠశాలకు పోతే అంధురాలని తోటిపిల్లలు గేలి చేశారు. అన్ని అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో టీ20 అంధుల క్రికెట్ కప్ కెప్టెన్ దీపిక ప్రపంచాన్నే గెలిచిందని సిడబ్ల్యూసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల అంధుల టీ20 ప్రపంచకప్ క్రికెట్‌లో సత్యసాయి జిల్లా అమరాపురం మండలానికి చెందిన కుమారి దీపికా భారతదేశ జట్టు తరపున ఆమె కెప్టెన్‌గా వ్యవహరించారు. జట్టును విశ్వవిజేతగా నిలిపారు. దీంతో దేశవ్యాప్తంగా ఆమె పెరు మారుమ్రోగిపోయింది. అయితే మడకశిర మండలం నీలకంఠాపురంలో గురువారం దీపికకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, జిల్లాపరిషత్ హైస్కూల్ సిబ్బంది కలిపి సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో దీపికా గురువు మహంతీష్ పాల్గొన్నారు. సభలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, దేశానికి పేరు తెచ్చిన ఆమెను అభినందించారు. ముఖ్యంగా కర్ణాటకలో సమర్థనం ఫౌండేషన్ పేరుతో దివ్యాంగులకు సేవలందిస్తున్న దీపిక గురువు మహంతీష్‌ను కొనియాడారు. ఎవరైనా సరే ఒక ఉన్నతస్థానానికి ఎదిగారంటే దానికి కారణం గురువేనన్నారు. ఆయన దివ్యాంగుల కోసం 29 పాఠశాలలు నిర్వహిస్తున్నారన్నారు. వీటి ద్వారా 10000మంది దివ్యాంగులను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే ఎన్నో అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో ఆడి భారత దేశపు ఖ్యాతిని వ్యాపింపజేసిన దీపికకు కేంద్ర ఆదాయపన్నుల శాఖలో ఉద్యోగాన్ని ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు రఘువీరారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

### దీపిక సేవానిరతి భేష్

తాను మంత్రిగా ఉండగా తన నియోజవర్గంలోని పల్లెపల్లెకు తారు రోడ్డును వేయించామని రఘువీరారెడ్డి గుర్తు చేశారు. కానీ అమరాపురంలోని పల్లెకు రోడ్డు వేయడం తన చేతకాక పోయింది... కానీ నిరుపేద అయిన అమ్మాయి దీపిక ఉప ముఖ్యమంత్రిని కలిసినప్పుడు మీకు ఏం కావాలి కోరుకోమంటే తన సొంతానికి ఏమీ కోరకుండా తన ఊరికి రోడ్డు కావాలని నిస్వార్థంతో కోరడం అమ్మాయి సేవానిరతికి నిదర్శనమన్నారు. ఆరున్నర కోట్ల రూపాయలు రోడ్డు కోసం సాధించుకు వచ్చిందని కొనియాడారు.. అందుకు కరతాళ ధ్వనులతో అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా ఎప్పుడూ తాము సంపాధించడమే కాదు తోటివారికి సహాయపడాలని కోరారు. ఆ అమ్మాయి కలెక్టర్ కావాలనే ఆకాంక్ష ఉందని పాస్ చేయించే శక్తి తమకు లేదని.. పట్టుదలతో చదివి సాధించాలని అందుకు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం దీపికకు లక్ష రూపాయలు, సమర్థనం ఫౌండేషన్‌కు లక్ష రూపాయలు చెక్కులు అందజేశారు. గురువే దైవం అని దీపిక అన్నారు. కన్ను లేదని ఊరిలోనే అవమానాలు ఎదుర్కొన్నానని తమ తల్లిదండ్రులు కూలికి పోయి చదివించారని దీపిక చెప్పారు. అమ్మనాన్నలు కూలికి పోయి పరీక్ష ఫీజులు కట్టారని ఆవేదనతో తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమను చదివిస్తారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయక చదవాలని విద్యార్థులను కోరారు. ఈ సమయంలో సమర్థనం ఫౌండేషన్ నా గురువు మహంతీష్ తన లోని ఆసక్తి గమనించి అటువైపుగా ప్రోత్సహించడంతోనే ఇది సాధ్యమైందన్నారు. ఇది విజయం గురువుకు అంకితమన్నారు.

# స్వర్ణ పంచాయతీ పోర్టల్‌తో సత్ఫలితాలు

## • ఆన్‌లైన్‌లో రూ.200 కోట్ల పన్ను రాబడి




విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామ పంచాయతీల్లో చేపట్టే పన్నుల వసూళ్లలో అక్రమాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ సత్ఫలితాలను ఇస్తోంది. ఆన్‌లైన్ ద్వారా ఇప్పటికే రూ.200 కోట్ల మేర పన్నులు పంచాయతీరాజ్ ఖాతాకు చేరాయి. పన్ను వసూళ్లలో పారదర్శకత కోసం గ్రామాల్లోని ఆస్తులను కంప్యూటరీకరణ చేయడంలో భాగంగా రాష్ట్రంలోని 13వేల పంచాయతీల్లో 88లక్షల అసెస్‌మెంట్లను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఏ ఆస్తికి ఎంత పన్ను వసూలు చేయాలో స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో నిక్షిప్తం చేశారు. పంచాయతీలకు చెల్లించాల్సిన డిమాండ్ నోటీసులు కుటుంబాల యజమానుల ఫోన్లకు పంపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.1,052 కోట్ల మేర పన్నులు ఆన్‌లైన్ ద్వారానే చెల్లించే వెసులుబాటు కల్పించారు. డబ్బులు చెల్లించిన వెంటనే ఆ మొత్తానికి రశీదు అందుతోంది. వాట్సాప్, ఫోన్‌పే, పేటీఎం తదితర యాప్‌ల ద్వారా కూడా ఈ పన్నులు చెల్లించే అవకాశం లభించింది. పన్ను వసూళ్లలో ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. పౌరులు చెల్లించే ప్రతిపైసాకు జవాబుదారీగా స్వర్ణ పంచాయతీ నిలుస్తోంది. పంచాయతీల్లో ఎంతమేర పన్నులు వసూళ్లు అవుతున్నాయి? ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానిపై మొన్నటివరకూ కాకి లెక్కలు చూపించేవారు. వసూలు చేసే పన్నులకు లెక్కపక్కా లేకపోవడంతో నిధులు భారీగా దుర్వినియోగమయ్యేవి. ఈ నేపథ్యంలో అందుబాటులోకి తెచ్చిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ పన్నులకు రక్షణగా నిలిచింది. దీంతో పాటు పన్నుల వసూళ్ల శాతం కూడా పెరగనుంది. అలాగే ఏ పంచాయతీకి ఎంత పన్ను వసూలైందో ఆన్‌లైన్‌లో ఎవరైనా చూసుకునే వెసులుబాటు కల్పించారు.

# తాడిపత్రి బాగు కోసం జె.సి ప్రభాకర్‌రెడ్డి దీక్ష

## • దీక్ష వల్ల 50శాతం సక్సెస్ అయ్యా: మునిసిపల్ చైర్మన్



తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త: తాడిపత్రి బాగుకోసం మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి జనవరి 1న నిరాహార దీక్ష చేయడం అనంతపురం జిల్లాలో సంచలనంగా మారింది. తాడిపత్రి మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో మున్సిపాలిటీ ఆస్తుల వివరాలు ప్రజలకు తెలపాలని దీక్ష చేపట్టిన జె.సి ప్రభాకర్‌రెడ్డి దీక్ష వల్ల 50శాతం విజయవంతం అయ్యానని ప్రకటించారు. గాంధీ సర్కిల్‌లో జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి బాగు కోసం దీక్ష చేపట్టి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలు చేయాల్సిన పనులపై కరపత్రాన్ని తయారు చేయించి గురువారం ఉదయం 10 గంటలకు దీక్ష చేపట్టి సాయంత్రం 5 గంటలకు విరమించారు. ఉదయం దీక్ష చేపట్టినప్పుడు 20శాతం మంది మాత్రమే గమనించారని, సాయంత్రం అయ్యేసరికి 50శాతం ప్రజలు చర్చించుకుని తాను చేపట్టిన దీక్ష గురించి మాట్లాడుకున్నారని దీనివల్ల తాను సక్సెస్ అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం వేడుకలు ప్రజలందరూ చేసుకుంటున్నారని కొన్ని కట్టుబాట్లు చేసుకుంటే ప్రజలందరూ సంతోషంగా ఉంటారన్నారు. అనంతపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాల్ వద్ద చెత్త భారీగా వేశారని దాన్ని ఎలా తొలగిస్తారో అధికారులకు అర్థం కావడం లేదన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో ఆ పరిస్థితి లేదన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో కొద్ది శాతం వెనుకబడి ఉందని ప్రస్తుతం ఆ లోటును పూర్తి చేయడం జరిగిందన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయం, ఎంత ఖర్చు అవుతోందో ప్రజలకు తెలపాలని ఫ్లెక్సీ వేశామన్నారు. స్వయం సహాయక సంఘాల పేరుతో బ్యాంకులో రుణం తీసుకొని హిటాచిని కొన్నామని, ఆ హిటాచిని మున్సిపాలిటీకి అద్దెకు ఇచ్చి వచ్చే ఆదాయం ద్వారా బ్యాంకు రుణం తీర్చి, మిగిలిన మొత్తాలను స్వయం సహాయక సంఘాలకు ఇస్తామన్నారు. తన దీక్ష గురించి తాడిపత్రి పట్టణంలో చర్చ మొదలైందన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ ఎక్కడా లేదని చెత్తను గార్బేజి వాహనాల్లో ప్రజలు వేస్తున్నారన్నారు. ప్రజలందరికీ మున్సిపాలిటీపై అవగాహన కల్పించడానికి దీక్షను చేసినట్లు పేర్కొన్నారు. 2026 సంవత్సరం చివరికల్లా తాడిపత్రిని నెంబర్-1 మున్సిపాలిటీగా చేస్తామన్నారు. భూగర్భ నీటి వ్యవస్థ ద్వారా వచ్చిన నీటిని శుద్ధి చేసి పట్టణ సమీపంలోని అర్జాస్ స్టీల్ ప్లాంట్‌కు సరఫరా చేసి ఆదాయం చేకూర్చుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 270 ఎకరాలు మున్సిపాలిటీకి ఆస్తిగా ఉందన్నారు. దాదాపు 2 వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయని, సంవత్సరానికి 3 కోట్ల రూపాయలు మున్సిపల్ రూముల ద్వారా అద్దె వస్తోందన్నారు. మున్సిపాలిటీకి వస్తున్న అద్దె మరో కోటి రూపాయలు ఎక్కువ వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సోలార్‌ను ఏర్పాటు చేసి 26 లక్షల రూపాయలు ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. శానిటేషన్ ద్వారా మరో 25 లక్షల రూపాయల ఆదాయం వచ్చేలా వనరులు సమకూర్చుకుందామని తాడిపత్రి ప్రజల అభివృద్ధి కోసమే తాము ఈ ప్రయత్నం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# ఎస్‌బిఐ దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

## • మొత్తం రూ. 5.50 కోట్ల సొత్తు రికవరీ • సత్యసాయి జిల్లా ఎస్పి సతీష్ కుమార్ వెల్లడి



హిందూపురం, జనవరి 1 ప్రభాతవార్త: ఐదు నెలల కిందట దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 12 కేజీల బంగారు భారీ దోపిడీ కేసును హిందూపురం పోలీసులు ఛేదించారు. సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం హిందూపురం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. గతేడాది జులై 27న హిందూపురం మండలం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న తూముకుంట పారిశ్రామిక వాడలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు దోపిడీ జరిగింది. ఈ ఘటనలో దాదాపు 12 కేజీల బంగారు ఆభరణాలు, లక్షలాది రూపాయల సొమ్ము చోరీ జరిగింది. డి.ఎస్.పి మహేష్ నేతృత్వంలో అప్గ్రేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, పోలీస్ బృందం పెద్ద ఎత్తున ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్ ప్రాంతాలకు వెళ్లి విచారణ చేపట్టి రెండు నెలల కిందట రెండు కేజీల బంగారం రికవరీ చేశారు. ఈ క్రమంలో ఈ కేసు విచారణను మరింత ముమ్మరం చేశారు. కాగా ఏడాది కిందట కోయంబత్తూర్ జైలులో హర్యానాకు చెందిన అనిల్ కుమార్, రాజస్థాన్ చెందిన ఇషార్ ఖాన్ మధ్య స్నేహం ఏర్పడి భారీ దోపిడీలు చేయాలని నిర్ణయించారు. వీరిద్దరూ జైలు నుంచి విడుదలయ్యాక ఒక ద్విచక్ర వాహనం తీసుకొని ఐదు ఆరు నెలలపాటు 14000 కిలోమీటర్ల వరకు వివిధ రాష్ట్రాల్లో తిరుగుతూ రెక్కీ నిర్వహించి చివరకు హిందూపురం సమీపంలోని తూముకుంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను సెలెక్ట్ చేసుకున్నారు. వీరిద్దరూ ఇక్కడ దోపిడీకి పాల్పడి బెంగళూరు మీదుగా ఢిల్లీకి పారిపోయారు. విచారణలో అనిల్ కుమార్ పోలీసులకు చిక్కడంతో మొదట్లో రెండు కేజీల బంగారం రికవరీ అయింది. ఈ విషయం తెలుసుకొని తనను కూడా ఏపీ పోలీసులు అరెస్టు చేస్తారన్న భయంతో ఇషార్ ఖాన్ ఓ పాత కేసులో అక్కడి పోలీసులకు లొంగిపోయి జైలుకు వెళ్లాడు. అక్కడి కోర్టులో పిటి వారెంట్‌ను వేసి అతడిని అదుపులోకి తీసుకొని విచారణ నిర్వహించామని ఎస్పీ చెప్పారు. తన బ్యాచ్ మెంట్ ఐపీఎస్‌ల సహకారంతో, అక్కడి స్థానిక పోలీసుల సహకారంతో కేసును చేదించామని చెప్పారు. ఇతడి నుంచి మూడున్నర కేజీల బంగారం రికవరీ చేశారు. కాగా చోరీ అయిన దాదాపు 12 కేజీలలో కరిగించిన తర్వాత బంగారం 10.3 కేజీలు అయిందని చెప్పారు. ఇప్పటిదాకా మొత్తం 5.5 కేజీల బంగారం రికవరీ చేశామని అన్నారు. నేపాల్‌లో అనిల్ కుమార్ జూదం ఆడి భారీగా ఖర్చు చేశాడని, మరోవైపు ఇషార్ కాన్ రెండు జెసిబిలు కొని ఇంటి నిర్మాణం తన ప్రాంతంలో చేపట్టాడన్నారు. మిగిలిన సొత్తు రికవరీకి కోసం ప్రాపర్టీ అటాచ్మెంట్ చేసేందుకు ఆ రాష్ట్రాల ప్రభుత్వలతో ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఈ కేసును చాలెంజిగా తీసుకొని చేదించిన డిఎస్‌పి మహేష్, సిఐ ఆంజనేయులును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంకుల్లో వాచ్‌మెన్‌లను నియమించుకోవాలని, అలారం ఏర్పాటు చేసుకొని, సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌ను తగిన విధంగా భద్రత పరుచుకునేందుకు బ్యాంకు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఎక్కడైనా అనుమానితులపై సమాచారం ఉంటే పోలీసులకు చెప్పాలని ఎస్పీ కోరారు.

# స్త్రీశక్తి అమల్లో సిబ్బంది కృషి అభినందనీయం

## - ఆర్టీసీ వి.సి. ఎండి ద్వారకా తిరుమల రావు

సచివాలయం, జనవరి 1 ప్రభాతవార్త: 2025 సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "స్త్రీశక్తి పథకం అమల్లో మన సిబ్బంది కృషి అభినందనీయమని తద్వారా ప్రభుత్వానికి ఆర్టీసీ పట్ల మంచి నమ్మకం కలిగిందని అదే ఎప్పటికీ నిలబెట్టుకుంటూ ముమ్ముందు కూడా అందరూ అంకితభావంతో పని చేయాలని సంస్థ విసి ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు. గురువారం ఆర్టీసీ హౌస్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి, ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈఏడాది కూడా ఎండిగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. 2025లో ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం ప్రమోషన్లు ఇచ్చేందుకు అంగీకారం తెలపడమే కాకుండా ఇప్పటికే చాలా మందికి ప్రమోషన్లు ఇవ్వడం కూడా జరిగిందని వారంతా మరింత ఉత్సాహంతో పనిచేస్తారని నమ్ముతున్నట్లు తెలిపారు. త్వరలో 1500ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని మొదటగా రాజమండ్రి పుష్కర సమయంలో వాటిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందని ఆ దిశగా చార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ద్వారకా తిరుమలరావు తెలిపారు. చివరగా ఈ నూతన సంవత్సరాన్ని ఆనందంగా ఆహ్వానిస్తున్నామని ఇదే ఉత్సాహంతో సంస్థ అభివృద్ధికి, ప్రతి ఉద్యోగి తమ గురుతర బాధ్యతలు నిర్వర్తించాలని, ఈ కొత్త సంవత్సరం కూడా అందరికీ మంచి జరగాలనే ద్వారకా తిరుమలరావు అశాభావం వ్యక్తంచేశారు.

సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్త ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వి.రవి వర్మ, ఎఫ్ఏ అండ్ సీఏఓ ఎన్. సుధాకర్‌రావు, అసిస్టెంట్ డైరెక్టర్ మధు, ఆర్టీసీ హౌస్ అధికారులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, విజయవాడ పిఎన్‌బిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సిఎస్‌కు జాస్తి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను వెలగపూడిలోని సచివాలయంలో అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సియస్‌కు పూల మొక్క బహుకరించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రాష్ట్రంలో ఎంతో సమర్థవంతంగా అనేక కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. కావలికి చెందిన శ్రీ శైవ క్షేత్ర శివశక్తి పీఠం ట్రస్ట్ శ్రీశ్రీశ్రీ మురళీ మోహన స్వామీజీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనం ఇచ్చారు ఈ సందర్భంగా మురళీమోహన్ స్వామీజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రథసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో పరిపాలన అద్భుతంగా జరుగుతుందన్నారు. వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తరువాత విజయవాడలోని అగ్నిమాపక శాఖ డీజీ పి వెంకటరమణను కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## - సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్


సమాచార శాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: సమయం ఆదాతోపాటు సులభతరంగా పనిచేయడానికి ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు ఉపయోగించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ప్రాంగణం ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థులోని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్‌లో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి కేక్ కోశారు. ఈ సందర్భంగా సంచాలకులు విశ్వనాథన్ ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఉద్యోగులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేథ (ఏఐ), చాట్ జీపీటీ, గూగుల్ జెమినీ లాంటి వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. దీనివల్ల సమయం ఆదాతోపాటు పనిని సులభతరంగా చేయొచ్చన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా ఈ శాఖలో చేరి స్వల్పకాలమే అయ్యిందని, గతంలో కంటే ఉద్యోగులు తమ పనితీరులో మెరుగైన ఫలితాలు కనపర్చారని కితాబిచ్చారు. ప్రెస్ రిలీజ్‌లకే పరిమితం కాకుండా, కొత్త ప్రచార పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఉద్యోగి కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకెళ్లడం వల్ల శాఖ మరింత బలోపేతమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్య సాధనకు చేరువకాగలమన్నారు. శాఖలో సిబ్బంది కొరత ఉన్నా, కొత్త జిల్లాలు ఏర్పడటంతో పని భారం పెరిగినా అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితోనే విజయవంతంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమని సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ అన్నారు. కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, ఐ.సూర్యచంద్రరావు, సిఐఈ ఓ. మధుసూదన, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే.నారాయణ రెడ్డి, కే.తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సర ఆరంభంలో కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు


కుటుంబ సభ్యులతో హైకోర్టు జస్టిస్ శుభేందు సామంత


ఆశీర్వచన మండపంలో డీజీపీ హరీష్ గుప్త

ఇంద్రకీలాద్రి, జనవరి 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన డీజీపీకి విజయవాడ పోలీస్ కమిషనర్ సిపి రాజశేఖర్ బాబు దుర్గా దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) ఘనస్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో డీజీపీ దంపతులను ఆహ్వానించి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆలయ వేద పండితులు డీజీపీకి మరియు వారి కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) డీజీపీకి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం పశ్చిమ మండల ఇన్‌ఛార్జ్ డీసీపీ గున్నం రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, సీఐ గున్నంరామ్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శుభేందు సామంత తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహూకరించారు. ముఖ్యమంత్రి కార్యదర్శి ఏ.వి. రాజమౌళి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ఆయనకు దేవస్థాన చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇ.వో) వి.కె. శీనా నాయక్ (స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్) ప్రోటోకాల్ ప్రకారం ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజమౌళి గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేయగా, చైర్మన్, ఈఓ కలిసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్ లాల్ దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈఓ సీనా నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రోటోకాల్ ప్రకారం వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక దర్శనం కల్పించారు, వేద పండితులతో ఆశీర్వచనం చేయించారు. ఆలయ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.


ముఖ్యమంత్రి కార్యదర్శి ఏ.వి. రాజమౌళి


శాఖ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్

# సూపర్ సిక్స్‌తో సుపరిపాలన

● రామరాజ్యాన్ని నెలకొల్పుతున్నాం ● దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తాం

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ● చంద్రబాబు స్టేట్స్‌మన్... కేసీఆర్ విమర్శలు బాధాకరమని వ్యాఖ్య



నెల్లూరు, జనవరి 1, (ప్రభాతవార్త-వైద్యం) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్ సిక్స్‌తో సుపరిపాలన అందించి సూపర్ హిట్ కొట్టామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్న తనకు, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం గర్వకారణమని అన్నారు. గురువారం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ ప్రభుత్వ పాలనలో మీడియా కూడా ఎంతో కీలకంగా పని చేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయిందని చెప్పారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లు, స్త్రీ శక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.వెయ్యి కోట్లకు పైగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు, దీపం-2 పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.2,684 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించి ఇప్పటి వరకు 4 కోట్ల మందికి భోజనాలు అందించామని, త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాటలకే పరిమితమైన గత ప్రభుత్వాలకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం చట్టం చేసి అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఒకే రోజు 15,941 ఉద్యోగాలు, పోలీసు శాఖలో 5,747 ఖాళీల భర్తీ చేశామని తెలిపారు. గత వైసీపీ పాలనలో మిగిలిపోయిన 84 లక్షల టన్నుల చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకున్నామని, రూ.1000 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ.3వేల కోట్లతో నూతన రోడ్ల పనులు చేపట్టామని వివరించారు. పారిశ్రామిక రంగంలో 23 కొత్త పాలసీలు తీసుకొచ్చామని, ప్రతి జిల్లాకు ఒక పోర్టు వచ్చేలా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. వైజాగ్‌లో జరిగిన సమ్మిట్‌లో రూ.13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. విదేశీ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపచారాలను సరిదిద్దామని చెప్పారు. దేవాదాయ శాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. వేద విద్యను ప్రోత్సహిస్తున్నామన్నారు. 491 పురాతన ఆలయాల్లో రూ.590 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఆలయాలను ఎకో టెంపుల్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కృష్ణపట్నం పోర్టును తిరుపతి జిల్లాకు తరలించాలన్న గత ప్రభుత్వ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం సరి చేసి, కృష్ణపట్నం పోర్టుతో పాటు వెంకటగిరి మూడు మండలాలు, గూడూరును నెల్లూరు జిల్లాలో కొనసాగించిందని చెప్పారు. ప్రజల ఆమోదం మేరకే జిల్లాల పునర్విభజన చేపట్టామని, నెల్లూరు జిల్లాకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రపంచ వ్యాప్తంగా స్టేట్ మన్‌గా గుర్తింపు పొందారని, ఆయనపైన కేసీఆర్ విమర్శలు చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. జిల్లాకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని, ఎవరు అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.




# నీళ్లు.. నీళ్లు.. నీళ్లు

**పోస్టర్‌ను విడుదల చేసిన మాజీ మంత్రి శైలజనాథ్**

అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురము జిల్లా సాగునీటి పోరాట సమితి ప్రజల్లో చైతన్యము తీసుకొని రావటానికి "నీళ్ళు నీళ్ళు నీళ్ళు" పోస్టర్‌ను రాయలసీమ జన సంఘము (రాజసం) అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శైలజనాథ్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో కరువు సమస్య ఈ నాటిది కాదు. వలసలు, రైతు ఆత్మహత్యలు లాంటివి కనీసం వార్తలు కూడ కావు. ప్రభుత్వాలు వచ్చినా, మారినా చిన్నచిన్న పనులు చేసిన నీటి కష్టాలు తీరడం లేదు. కొన్నిచోట్ల తాగే నీళ్ల లేక కటకటలాడు తున్నారు. పుట్లూరు చెరువు నిండక తాగే నీళ్లకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుక్కొని తాగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఎక్కడో కాసంత నీళ్ళు ఉన్న చోట ఏదో ఒక పంట పండిస్తే గిట్టుబాటు ధరలు లేక అప్పులు పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితులల్లో రైతులు ఎలా బతకాలి..? యువతకు ఎలా ఉపాధి కల్పించాలి..? అనే అంశాలు మీద అన్ని పార్టీలు తీవ్రమైన ఆలోచనచేసి రైతాంగానికి అండగా ఉండాలి. రాయలసీమ నుంచి కరువును పారదోలటానికి నూతన సంవత్సరంలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని శైలజనాథ్ వెల్లడించారు. రామాంజనేయులు మాట్లాడుతూ.. రాయలసీమ జన సంఘంలోకి అనంతపురం జిల్లా సాగునీటి పోరాట సమితిని విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు. రాయలసీమ ప్రాంతంలోని ప్రజలను చైతన్యం కోసం పల్లె, ప్రతి వీధిలోనూ సమావేశాలు పెట్టుతూ, పోస్టర్లు, కరపత్రాలు, పంచుతాము. పార్టీలకు అతీతంగా అందరిని కలుపు కొంటాం. నీళ్ళు వస్తేనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. అప్పుడే వలసలు, ఆత్మహత్యలు ఆగుతాయి. రాయలసీమ కరువు కాటకాలు నుంచి విముక్తి అవుతుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వంపై విమర్శలకు అభివృద్ధితో సమాధానం చెబుతాం

**- పురపాలక శాఖ మంత్రి నారాయణ - స్మార్ట్ స్ట్రీట్ వద్ద ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు**



నెల్లూరు, జనవరి 1 ప్రభాతవార్త-వైద్యం: తమపై చేస్తున్న విమర్శలకు అభివృద్ధితో సమాధానం చెబుతామని, అభివృద్ధిని చూసి ఓర్వలేని కొంత మంది అవాకులు, చవాకులు పేలుతు న్నారని, రాష్ట్ర పురపాలక పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద ఉన్న స్మార్ట్ స్ట్రీట్ బజార్లో జరిగిన న్యూ ఇయర్ సంబరాల వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. స్మార్ట్ స్ట్రీట్ వద్ద ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి ఆట పాటలతో సందడి చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. స్మార్ట్ స్ట్రీట్ నూతన సంవత్సర సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ షాపులు నిర్వహిస్తున్న మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని, చక్కగా వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. 120 మంది మెప్మా మహిళలకు ఒక్కొక్కరికి తమ సొంత నిధి నుండి లక్ష రూపాయలు ఇచ్చినట్లు గుర్తుచేశారు. వాళ్ళ వ్యాపార అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. అయితే కొంత మంది అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు చవాకులు చేసి మట్లాడుతున్నారని, ఏ వ్యాపారమైన నిలదొక్కునేందుకు సమయం పడుతుందన్నారు. ఆ చిన్న విషయం కూడా తెలియని కొందరు ఆరోపణలు చేస్తున్నారని, అవన్నీ పట్టించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదన్నారు. స్మార్ట్ స్ట్రీట్‌ని సక్సెస్ చేసి వాళ్ళ నోరు మూయిస్తామన్నారు. పేద పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించిన వీఆర్ హైస్కూల్ పైన కూడా వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 14 స్కూల్స్‌ని వీఆర్సీ తరహాలో వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధం చేస్తామని, విమర్శకులకు చేతలతో సమాధానం చెబుతామన్నారు. జూన్ 12 కల్లా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి పనులు పూర్తి చేస్తానన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం మాదేనన్నారు. వైసీపీ సద్విమర్శలు సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. వారి తీరు మారకుంటే ప్రజలే ఛీత్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కాణిపాకమంతా భక్తజనం

**శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు**



కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాది సందర్భంగా విఘ్ననాయకుడైన గణనాధుని దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అశేష భక్తజనంతో గురువారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయం పోటెత్తింది. నూతన సంవత్సరాది రోజున విఘ్ననాధుడైన గణనాధుని దర్శించుకుంటే సంవత్సరం అంతా శుభాలే జరుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీనితో స్వామివారి దర్శనార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి కూడా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీనితో కాణిపాకం ఆలయం, పరిసరాలన్ని భక్తజన సందోహంతో కిక్కిరిసింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఆదేశాలతో ప్రత్యేక అలంకరణ, ఏర్పాట్లు లేకుండానే కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌ల ఆధ్వర్యంలో నూతన సంవత్సరాదికి సన్నదమైన ప్పటికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అయితే ఆలయంలో గురువారం అర్ధరాత్రి అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని చందనం, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించిన అనంతరం వేకువజామున 3 గంటల నుండి భక్తులకు సర్వ దర్శనం కల్పించారు. రాత్రి వరకు ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తుల రద్దీతో పోటెత్తింది.

# గణనాధుని సేవలో ప్రజాప్రతినిధులు


తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావుకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఏఈఓ ధనపాల్

కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాది సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని గురువారం పలువురు ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు డాక్టర్ కలికిరి మురళీ మోహన్, గురుజాల జగన్మోహన్‌లు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్ సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రవి, బాలాజినాయుడు, ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడులతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు కుటుంబసమేతంగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్ స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.

# పరిటాల సునీత మరిదికి కన్నీటి వీడ్కోలు

**- అమెరికాలో గుండెపోటుతో గుంటూరు రామాంజనేయులు మృతి**

**- గురువారం బెంగళూరుకు పార్థివదేహం, అక్కడే అంత్యక్రియలు**



అనంతపురం, జనవరి 1 ప్రభాతవార్త బ్యూరో: రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులుకి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆత్మకూరు మండలం, పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మి భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్‌కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో.. రామాంజనేయులు 24వ తేదీ హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని కెంపాపురలోని రాయల్ ఎన్ క్లేవ్ లే అవుట్‌లో ఉన్న ఆయన నివాసానికి చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ నివాళి అర్పించారు. రామాంజనేయులుతో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు పరిటాల, ధర్మవరపు, గుంటూరు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆయనకు నివాళి అర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు హెబ్బాల్ సమీపంలోని ఎస్టీమ్ మాల్ ప్రక్కన ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

# న్యూఇయర్ కిక్కు.. రూ.543 కోట్లు

**- మూడు రోజుల్లో భారీగా మద్యం విక్రయాలు - డిసెంబర్‌లో పెరిగిన మద్యం అమ్మకాలు - రూ.2,767 కోట్లుగా నమోదు... 8శాతం వృద్ధి**

విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో డిసెంబర్ 2025 నెలలో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. అధికారిక గణాంకాల ప్రకారం డిసెంబర్ 1 నుంచి 31 వరకు మొత్తం మద్యం అమ్మకాలు సుమారు రూ.2,767 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ 2024లో ఇవి రూ.2,568 కోట్లు ఉండగా, ఈసారి సుమారు 8 శాతం వృద్ధి నమోదైంది. ప్రత్యేకంగా డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో అమ్మకాలు భారీగా జరిగాయి. ఈ మూడు రోజుల్లో మాత్రమే 2025లో సుమారు రూ.543 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అదే కాలంలో 2024లో అమ్మకాలు రూ. 336 కోట్లు మాత్రమే ఉండటం గమనార్హం. నూతన సంవత్సర వేడుకలు, సెలవులు ఇందుకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. జిల్లాల వారీగా చూస్తే విశాఖపట్నం జిల్లా డిసెంబర్ నెలలో అత్యధికంగా సుమారు రూ.178.6 కోట్లు అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత తిరుపతి జిల్లా సుమారు రూ.169.4 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా సుమారు రూ. 155.4 కోట్లు అమ్మకాలతో ముందంజలో ఉన్నాయి. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లా సుమారు రూ.30.7 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లా సుమారు రూ.35.4 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా సుమారు రూ.65 కోట్లు మాత్రమే అమ్మకాలతో తక్కువ స్థాయిలో నిలిచాయి.




# కేంద్ర ఎన్నికల అధికారులతో జనసేన ప్రతినిధులు భేటీ

విజయవాడ, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఢిల్లీలోని నిర్వచనా సదన్‌లో గురువారం కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ)తో జనసేన పార్టీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌తో పాటు ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖబీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి పాల్గొన్నారు. జనసేన పార్టీ తరఫున అధికార ప్రతినిధులు ఈ. ప్రతాప్ కుమార్, ఆర్.ఎం.వి. సుమంత్ ఈ సమావేశానికి హాజరై, పార్టీకి సంబంధించిన పలు కీలక సూచనలు, అభిప్రాయాలను కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. రాబోయే ఎన్నికల నిర్వహణ, ఎన్నికల నియమావళి అమలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ వంటి అంశాలపై చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జనసేన ప్రతినిధులు ఇచ్చిన సూచనలను ఈసీ అధికారులు స్వీకరించి, నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో జరిగిందని, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం కావడానికి దోహదపడుతుందని జనసేన పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.

# పెంచలకోనకు పోటెత్తిన భక్తులు

రాపూరు (నెల్లూరు), జనవరి 1 ప్రభాతవార్త: ఆంగ్ల సంవత్సరాది ప్రారంబాన ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనకు పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు. రాత్రి నుండే స్వామి వారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు క్యూలైన్‌లలో బారులు తీరారు. తెల్లవారుజామున శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారిని, శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కోనకు రావడంతో కోనలోని స్వామి ఆలయ ప్రాంగణం భక్తులతో కిట,కిటలాడింది. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు త్వరితగతిన స్వామి వారి దర్శనం అయ్యేలా, ఎటువంటి తోపులాటలు జరగకుండా ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరం తోలిరోజున శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారిని, శ్రీ అంజనేయ స్వామి వారిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆయనకు వేదమంత్రోఛ్ఛరణలతో వేద మంత్రాలతో అశీర్వచనాలు ఆందజేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

## స్వామి వారి నూతన సంవత్సరాదిన పెరిగిన ఆదాయం

నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు కోనకు రావడంతో స్వామి వారికి మంచి రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కళ్యాణం ద్వారా రూ. 15వేలు, శ్రీవారి కళ్యాణ చదివింపుల ద్వారా రూ.2087, తలనీలాల ద్వారా రూ.66,760, బ్రేక్ దర్శనం(200) ద్వారా రూ.1,08,200లు, ప్రత్యేక దర్శనం(100) ద్వారా రూ.4,27,600, అమ్మవారి గుడి ప్రత్యేక దర్శనం ద్వారా



రూ.62,175లు, వాహన పూజల ద్వారా రూ.2,575, లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 4,68,525, పులిహోరా ద్వారా రూ.44,760లు చోప్పున మొత్తం రూ. 11.99,512 వచ్చినట్లు తెలిపారు. స్వామి వారి అన్నప్రాసాదానికి రూ. 1,42,069 రావడం జరిగిందని ఆయన తెలిపారు.

# అలంపూర్ జోగులాంబ క్షేత్రంలో ఆర్టీఐ మాజీ కమిషనర్ చెన్నారెడ్డి పూజలు



అలంపూర్, జనవరి 1 ప్రభాతవార్త: అలంపూర్ క్షేత్రం గురువారం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) మాజీ కమిషనర్ చెన్నారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న చెన్నారెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. తొలుత బాల బ్రహ్మేశ్వర స్వామి వారి సన్నిధిలో ఏక వార రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని, సాయంత్రం వేళ నయనానందకరంగా సాగే ప్రదోషకాల దశవిధ హారతులను వారు వీక్షి ంచారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు చెన్నారెడ్డి దంపతులకు వేద ఆశీర్వచనాలు పలికారు.

02-01 pg10.qxd:02-01 pg10.qxd 1/1/02 6:10 AM Page 1



# విజయ్ హజారే ట్రోఫీ.. హైదరాబాద్ నాలుగో పరాజయం

## 37 రన్స్ తేడాతో బరోడా గెలుపు



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు పరాజయాలను కొనసాగిస్తోంది. గత మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిన హైదరాబాద్ వరుసగా నాలుగో పోరులోనూ ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో బరోడా 37 పరుగుల తేడాతో హైదరాబాద్‌పై గెలుపొందింది. మొదట బరోడా నిర్ణీత50 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 417 పరుగులు చేసింది. కెప్టెన్ కృనాల్ పాండ్యా (109 నాటౌట్) అజేయ శతకంతో విజృంభించగా, ఓపెనర్లు నిత్యా పాండ్యా (122), అమిత్ పసి (127) సెంచరీలతో కదం తొక్కారు. ఆఖర్లో భాను పనియా (42) వేగంగా ఆడాడు. ఎడాపెడా బౌండరీలు బాదిన బరోడా బ్యాటర్లు ఈ మ్యాచ్‌లో 44 ఫోర్లు, 11 సిక్స్‌లు కొట్టడం విశేషం. హైదరాబాద్ బౌలర్లలో చామా మిలింద్ 2 వికెట్లు పడగొట్టగా, తనయ్ త్యాగరాజన్, వరుణ్‌గౌడ్ చెరో వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో హైదరాబాద్ 49.5 ఓవర్లలో 380 పరుగులకు ఆలౌట్‌అయింది. అభిరత్‌రెడ్డి (130),ప్రజ్ఞయ్‌రెడ్డి (113)సెంచరీలతో పోరాడినా ఫలితం లేకపోయింది.అమన్‌రావు (39),తన్మయ్ అగర్వాల్(32), నితీశ్‌రెడ్డి(33) ఫర్వాలేదనిపించారు. బరోడా బౌలర్లలో అతిత్, మహేశ్ పితియా చెరో 3 వికెట్లు పడగొట్టారు. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలైన హైదరాబాద్ పాయింట్ల పట్టికలో ఖాతా తెరవలేక ఏడో స్థానంలో ఉంది.

# వర్ల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌గా కార్ల్‌సెన్



**న్యూఢిల్లీ:** మాగ్నస్ కార్ల్‌సెన్ రికార్డు స్థాయిలో తొమ్మిదవ ప్రపంచ బ్లిట్జ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. చెస్‌లో తాను చాలా అరుదుగా కనిపించే ఒక దృగ్విషయమని కార్ల్‌సెన్ మరోసారి నిరూపించుకున్నాడు. కొన్ని రోజుల క్రితం రాపిడ్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్నప్పటికీ, బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్ క్వాలిఫైయింగ్ రౌండ్‌లో కార్ల్‌సెన్ అంత సులభం కాలేదు, భారతదేశానికి చెందిన అర్జున్ ఎరిగైసి చేతిలో ఒక ఆటతో సహా పలు ఆటలను కోల్పోయాడు. నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌తో డ్రాగా ఆడి సెమీఫైనల్స్‌కు కార్ల్‌సెన్ చేరుకోవడంతో ఇది టచ్ అండ్ గో అయింది. అతను 19వ రౌండ్‌లో అర్మేనియన్ గ్రాండ్ మాస్టర్ హైక్ మార్టిరోస్యన్ చేతిలో ఒక మ్యాచ్‌ను కూడా కోల్పోయాడు.సెమీఫైనల్స్‌లో, కార్ల్‌సెన్ అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ ఫాబి యానో కరువానాను 3-1తేడాతో ఓడించాడు. ఫైనల్‌లో, కార్ల్‌సెన్ ఉజ్బెక్ అబ్దుసత్తోరోవ్ నుండి డ్రా ఆఫర్‌ను తిరస్కరించాడు. 2.5-1.5 తేడాతో టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి ఒక ప్రత్యేకమైన పాన్ మూవ్‌తో తిరిగి వచ్చాడు. ఇది కార్ల్‌సెన్‌కు 20వ ప్రపంచ టైటిల్ విజయం.

## కొత్త యేడాది 2026లో..

# టీమిండియా షెడ్యూల్

## న్యూజిలాండ్ సిరీస్‌తో స్టార్ట్.. శ్రీలంకతో చివరి మ్యాచ్

**న్యూఢిల్లీ:** టీమిండియాకు 2026లో పక్కాగా షెడ్యూల్ ఉంది. ఈ సంవత్సరంలో ఎన్ని మ్యాచ్‌లు, ఏయే జట్లతో తలబడుతుందనేది నిర్ధారణ అయింది. 2026లో భారత పురుషుల క్రికెట్ జట్టు నాలుగు టెస్టులు, దాదాపు 18 వన్డేలు, 29 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. జనవరిలో న్యూజిలాండ్ సిరీస్‌తో టీమిండియా టూర్ స్టార్ట్ అయి శ్రీలంకతో జరిగే మ్యాచ్‌తో ఏడాది డిశెంబరుతో ముగియనుంది. 2026లో కూడా టీమిండియాకు ఐసీసీ టైటిల్ గెలిచే అవకాశం ఉంది. 2027 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కంబ్యాక్ ఇవ్వనున్నారు. 2026 కొత్త సంవత్సరానికి గానూ భారత జట్టు షెడ్యూల్ జనవరిలో ప్రారంభమవుతుంది. తన తొలి సిరీస్‌ను స్వదేశంలో ఆడనుంది. జనవరి 11-18 మధ్య న్యూజిలాండ్‌తో మూడు వన్డేలు, ఆపై ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జనవరి 21న ప్రారంభమై జనవరి 31 వరకు కొనసాగుతుంది. న్యూజిలాండ్ సిరీస్ ముగియగానే ఫిబ్రవరిలో టీ20 ప్రపంచకప్ ఉంటుంది.డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఈ టోర్నమెంట్‌లోకి అడుగుపెట్టనున్న టీమిండియా టైటిల్‌ను గెలుస్తుందో చూడాలి. ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంకలో జరుగుతుంది. ఇక ఈ ప్రపంచకప్‌ను ఎవరు గెలుస్తారన్నది పక్కన పెడితే, ఐపీఎల్ 2026 సీజన్ మార్చిలో ప్రారంభమవుతుంది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆటగాళ్లు తమ ప్రతిభను ఈ టోర్నీలో చూపనున్నారు. ఈ మ్యాచ్‌లు మార్చి నుంచి మే వరకు జరుగుతాయి. ఐపీఎల్ తర్వాత, టీమిండియా ఆటగాళ్లు జూలైలో ఇంగ్లాండ్‌లో పర్యటిస్తారు. అయితే, ఈసారి పర్యటన టెస్ట్ సిరీస్ కోసం కాకుండా వైట్‌బాల్ సిరీస్ కోసం ఉంటుంది. భారత్ మొదట ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది.



ఇది జూలై 1 నుంచి 11 మధ్య జరుగుతుంది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జూలై 14 నుంచి 19 మధ్య ఉంటుంది.ఇంగ్లాండ్ పర్యటనముగిసిన తర్వాత, రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా ఆగష్టులో శ్రీలంకకు వెళ్లనుంది. అయితే, ఈ సిరీస్‌కు ఇంకా తేదీలను ప్రకటించలేదు. అలాగే భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ నెలలో అత్యధిక సిరీస్‌లు ఆడుతుంది. టీమిండియా మొదట సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌లో, తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్ ఆడనుంది. ఆపై వెస్టిండీస్‌తో స్వదేశంలో సిరీస్ ఉంటుంది. బంగ్లాదేశ్ పర్యటనలో భారత జట్టు మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టీ20లు కూడా ఆడనుంది. అదే సమయంలో, స్వదేశంలో, టీమిండియా వెస్టిండీస్‌తో మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. ఈ సిరీస్‌ల తేదీలు ఇంకా ప్రకటించాల్సి ఉంది. అక్టోబర్, నవంబర్‌లో టీమిండియా న్యూజిలాండ్‌లో పర్యటిస్తుంది. టీమిండియా అక్కడ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. డిసెంబర్‌లో టీమిండియా శ్రీలంకతో స్వదేశంలో సిరీస్ ఆడుతుంది. దీనిలో 3 వన్డేలు, 3 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతుంది.



# వన్డే కెప్టెన్‌గా రోహిత్

## టాపార్డర్ బ్యాటర్లుగా కోహ్లీ, రూట్

**న్యూఢిల్లీ:** వన్డేల్లో వీరకొట్టుడుతో అభిమానులను అలరిస్తున్న భారత క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ స్పోర్ట్స్ ప్రోగ్రామింగ్ నెట్‌వర్క్ (ఈఎస్‌పీఎన్) వన్డే జట్టు 2025కు ఎంపికయ్యారు. నిరుడు టీమిండియాకు ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన హిట్‌మ్యాన్‌కు కెప్టెన్సీ దక్కగా, దక్షిణాఫ్రికాపై శతకాలతో రెచ్చిపోయిన కోహ్లీ బ్యాటింగ్ ఆర్డర్లో మూడో స్థానం కాపాడుకున్నాడు. 2025లో వన్డేల్లో అద్భుతంగా రాణించిన 11 మందితో గురువారం ఈఎస్‌పీఎన్ జట్టును ప్రకటించింది. అందులో భారత్ నుంచి రోహిత్, కోహ్లీకి మాత్రమే చోటు దక్కింది. కెప్టెన్, ఓపెనర్‌గా రోహిత్ ఎంపికవ్వగా, అతడికి జోడీగా దక్షిణాఫ్రికా కుర్రాడు మాథ్యూ బ్రీట్జ్‌ను తీసుకున్నారు. మూడో స్థానంలో కోహ్లీ, నాలుగో స్థానానికి జో రూట్ సెలెక్ట్ అయ్యారు. నిరుడు సెంచరీలతో రెచ్చిపోయిన విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా చోటు దక్కించుకున్నాడు. మిచెల్ శాంట్నర్, హ్యాట్ హెన్రీ (న్యూజిలాండ్) బౌలింగ్ యూనిట్‌లో నిలిచారు. ఇంగ్లండ్ స్టార్లు ఆదిల్ రషీద్ స్పిన్నర్‌గా, జోఫ్రా ఆర్చర్, జైడెన్ సీల్స్(వెస్టిండీస్) పేస్ బౌలర్లుగా వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025కు ఎంపికయ్యారు. ఇక వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025లో రోహిత్ శర్మ(కెప్టెన్), మాథ్యూ బ్రీట్జ్, విరాట్ కోహ్లీ, జో రూట్, షాయ్ హోప్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ ఉన్నారు.

## ఉమెన్స్ హాకీ ఇండియా లీగ్‌లో

# పైపర్స్ విజయాల జోరు

## 1-0 తేడాతో సూర్మా ఓటమి

**న్యూఢిల్లీ:** ఉమెన్స్ హాకీ ఇండియా లీగ్ (హెచ్‌ఐఎస్) మ్యాచ్‌లో ఎస్‌జి పైపర్స్ అద్భుత ప్రదర్శనతో సూర్మా హాకీ క్లబ్‌ను 1-0 తేడాతో ఓడించింది. పైపర్స్ కెప్టెన్ నవనీత్ కౌర్ తొలి గోల్‌తో టేబుల్ టాపర్స్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. నవనీత్ (4వ నిముషం) వ్యక్తిగత ప్రతిభతో తన జట్టును



ముందుకు తీసుకెళ్లింది. సూర్మా క్లబ్ వరుస దాడి ఎత్తుగడలతో ప్రతిస్పందించడానికి ప్రయత్నించినా కానీ పైపర్స్ రక్షణ దృఢంగా నిలిచింది. సూర్మా నుండి నిరంతర ఒత్తిడి ఉన్నప్పటికీ, పైపర్స్ మొదటి త్రైమాసిక విరామంలో ఆధిక్యాన్ని కొనసాగించేలా చూసుకుంది. రెండో క్వార్టర్‌లో సూర్మా కొత్త దాడి లక్ష్యంతో ముందుకొచ్చి మ్యాచ్‌లో మొదటి పెనాల్టీ కార్నర్‌ను పొందారు. అయితే, వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. దీన్ని గ్రహించిన పైపర్స్ పాస్ ద్వారా గోల్‌ను కొనసాగించడంపై దృష్టి సారించింది. దీనితో సూర్మా ఆటను ఛేజ్ చేసి నిరంతర ఒత్తిడిని తట్టుకోవలసి వచ్చింది. రెండవ క్వార్టర్ చివరి నాటికి సూర్మా మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకోగలిగింది. కానీ గోల్ ముందు పేలవమైన ట్రాప్ వారిని నిరాశపరిచింది. ఏ జట్టు కూడా స్కోరును పెంచలేక పోవడంతో, పైపర్స్ హాఫ్‌టైమ్ బ్రేక్‌లోకి దూసుకెళ్లి 10 ఆధిక్యాన్ని సంపాదించింది. విరామం తర్వాత సూర్మా క్లబ్ సమం చేసే గోల్ కోసం తన శక్తి మేరకు పోరాడింది. సూర్మా నిరంతర ఒత్తిడిని ప్రయోగించి మూడవ పెనాల్టీ కార్నర్‌ను సంపాదించినా మరోసారి గోల్‌గా మార్చడంలో విఫలంకావడంతో పైపర్స్ 1-0 తేడాతో విజయం సాధించింది.

# ఫ్యూచర్ ట్రేడింగ్‌లో వెండి మరింత దూకుడు

## లాభాల స్వీకరణతో పసిడిధరల్లో స్వల్ప సవరణ

**ముంబయి, జనవరి 1:** కొత్త సంవత్సరం ప్రారంభంలో దేశీయ కమోడిటీ మార్కెట్ (ఎంసీఎక్స్) మిశ్రమ ఫలితాలను నమోదు చేసింది. గత ఏడాది (2025) అసాధారణ లాభాలను ఆర్జించిన బంగారం, గురువారం ట్రేడింగ్‌లో లాభాల స్వీకరణతో స్వల్పంగా తగ్గింది. పారిశ్రామికంగా పెరిగిన డిమాండ్ కారణంగా వెండి ధరలు మాత్రం మరింత పుంజుకున్నాయి. ఎంసీఎక్స్‌లో ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ 0.07 తగ్గి 10 గ్రాములు రూ. 1,35,350 వద్ద కొనసాగింది. అమెరికా డాలర్ బలోపేతం కావడమే ఇందుకు ప్రధాన కారణం.మార్చి నెల వెండి కాంట్రాక్టులు 0.17 శాతం పెరిగి కేజీ రూ. 2,36,108 వద్ద ట్రేడ్ అవుతోంది. గత ఏడాదిని (2025) విశ్లేషిస్తే బంగారం, వెండి ధరలు ఊహించని రీతిలో పెరిగాయి. ఇన్వెస్టర్లకు ఇది ఒక కలల సంవత్సరంగా మిగిలిపోయింది. డిసెంబర్ 31, 2024న రూ. 75,913 ఉన్న 10 గ్రాముల బంగారం, ఏడాది తిరిగేసరికి (డిసెంబర్ 31,2025) రూ. 1,32,640 కి చేరింది. అంటే సుమారు 75 శాతం లాభాలను అందించింది.



వెండి ధర మరింత వేగంగా దూసుకుపోయింది. 2024 చివరిలో రూ. 85,851 ఉన్న కేజీ వెండి, 2025 చివరి నాటికి ఏకంగా రూ. 2,29,452కు పెరిగి 167 శాతం భారీ వృద్ధిని నమోదుచేసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించడం, రాబోయే రోజుల్లో మరిన్ని కోతలు ఉండవచ్చనే అంచనాలు పసిడికి ప్రాణం పోశాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్లను సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మళ్లేలా చేశాయి.

విద్యుత్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్, సెమీకండక్టర్లు, డేటా సెంటర్ల రంగాల్లో వెండి వినియోగం పెరగడంకూడా ధర భారీగా పెరగడానికి కారణమైంది. డాలర్ పెరుగుదల వల్ల బంగారం ధరలో నేడు స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, అంతర్జాతీయంగా సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేయడం, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాల వల్ల ఈ ఏడాది కూడా పసిడి మెరుపులు కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పాన్‌మసాలా, సిగరెట్లపై సుంకాల పెంపు




**న్యూఢిల్లీ,జనవరి 1:** పొగాకు ఉత్పత్తుల ధరలు ఫిబ్రవరి నుంచి భారీగా పెరగనున్నాయి. ఈ ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై సెస్సు విధిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం, బీడీలపై 18 శాతం కేంద్రం జిఎస్టీ విధించింది. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్సు పెంపుతో పాటు, పొగాకు సంబంధిత ఉత్పత్తులకు అదనంగా ఎక్సైజ్ సుంకం వేసింది. ఇవి ఫిబ్రవరి నుంచి అమలులోకి రానున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు మరియు సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం జిఎస్టీ, బీడీలపై 18 శాతం జిఎస్టీ వర్తిస్తుందని, దీనికి సెస్సు అదనమని ప్రభుత్వ నోటిఫికేషన్ పేర్కొంది. పాన్ మసాలాపై ఆరోగ్య మరియు జాతీయ భద్రతా సెస్సు, పొగాకు మరియు సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం ఉంటుందని తెలిపింది. ఉత్పత్తి యూనిట్ల సామర్థ్యాన్నిబట్టి సెస్ చెల్లించవలసి ఉంటుంది. పాన్ మసాలా తయారీపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్సు, పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ విధించేలా రెండు బిల్లులను పార్లమెంటు గత డిసెంబర్ నెలలో ఆమోదించిన విషయం విది తమే. హెల్త్ సెక్యూరిటీస్ నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు2025 బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఈపన్నులద్వారా సమకూరే నిధులను జాతీయ భద్రత బలోపేతానికి, ప్రజారోగ్యం కోసం ఖర్చు చేయనున్నట్లు బిల్లు ఆమోదం పొందిన అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

# ఒక్కనెలలోనే 21.63 బిలియన్ యుపిఐ లావాదేవీలు

## దేశంలో పెరుగుతున్న 'డిజిటల్' హవా




**న్యూఢిల్లీ,జనవరి 1:** దేశంలో డిజిటల్ చెల్లింపుల హవా జోరుగా సాగుతోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) వినియోగంలో భారత్ సరికొత్త రికార్డులను బ్రేక్‌చేస్తోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం డిసెంబర్ నెలలో యూపిఐ లావాదేవీలు భారీగా పెరిగాయి. ఒక్క డిసెంబర్‌లోనే ఏకంగా 21.63 బిలియన్ లావాదేవీలు జరగగా, వాటి విలువ రూ.27.97 లక్షల కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్య 29 శాతం, విలువ పరంగా 20 శాతం వృద్ధి సాధించడం విశేషం. నవంబర్ నెలతో పోల్చినా డిసెంబర్‌లో వృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబర్‌లో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.90,217 కోట్లుగా ఉండగా, సంఖ్య పరంగా చూస్తే రోజుకు సగటున 698 మిలియన్ లావాదేవీలు జరిగాయి. ఇన్‌స్టంట్ మనీ ట్రాన్స్‌ఫర్ తక్షణ నగదు బదలీ లావాదేవీలు కూడా పెరిగాయి. డిసెంబర్‌లో రూ.6.62 లక్షల కోట్ల విలువైన ఐఎంపిఎస్ లావాదేవీలు జరిగాయి. ఇక, క్యూఆర్ కోడ్ వినియోగం దేశవ్యాప్తంగా విస్తృతంగా పెరిగింది. వరల్డ్ లైన్ ఇండియా నివేదికను చూస్తే దేశంలో 709 మిలియన్ల యాక్టివ్ యూపిఐ క్యూఆర్ కోడ్స్ ఉన్నాయి. కిరాణా షాపులు, మందుల దుకాణాలు, రవాణా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో స్కాన్ అండ్ పే విధానం సర్వసాధారణమైపోయింది. వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీల (పి2పి) కంటే, వ్యక్తులు దుకాణాలకు చెల్లించే (పి2బి) లావాదేవీలే ఎక్కువగా జరుగుతున్నాయి. సగటు లావాదేవీ పరిమాణం రూ.1,363 నుంచి రూ.1,262కు తగ్గడం వల్ల చిన్న చిన్న అవసరాలకు కూడా జనం యూపీఐనే వాడుతున్నారని స్పష్టమవుతోంది. భారత్ డిజిటల్ పవర్ హౌస్‌గా మారుతున్నదనడానికి ఈ డేటాయే నిదర్శనం.



# రూ.111 పెరిగిన వాణిజ్య సిలిండర్

**న్యూఢిల్లీ, జనవరి 1:** నూతన సంవత్సరంలో దేశీయ హోటళ్లు, రెస్టారెంట్లు, సర్వీస్ ఆపరేటర్లకు ఆయిల్ కంపెనీలు ఝలక్ ఇచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.111 పెంచాయి. ఈ పెరుగుదల గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌కు వర్తించదు. గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. తాజా సవరణతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.111 పెరిగి రూ.1,691.50కి చేరుకుంది. ముంబైలో రూ.1,531.50 నుంచి రూ.1,642.5కు, కోల్‌కతాలో రూ.1,684 నుంచి రూ.1,795కి, చెన్నైలో రూ.1,739.50 నుంచి రూ.1,849. 50కి పెరిగింది. అదే సమయంలో విమానాల్లో వాడే ఇంధనం ఏటీఎఫ్ ధర భారీగా తగ్గింది. ఢిల్లీలో జెట్ ఇంధనం కిలో లీటర్‌కు రూ.7,353 తగ్గింది.

# డోర్మెంట్, ఇనాక్టివ్ ఖాతాలపై ఆర్బీఐ ఫోకస్

### లావాదేవీలు లేకుంటే ఇక తొలగింపే

**ముంబయి, జనవరి 1:** బ్యాంకింగ్‌రంగంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, డిజిటల్‌నేరాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ ఉపక్రమించింది. మ్యూల్ ఖాతాలను తొలగించేప్రక్రియ చేపట్టింది. వరుసగా రెండేళ్ల పాటు ఎటువంటి డిపాజిట్లు లేదా విత్‌డ్రాయల్స్ జరగని ఖాతాలను నిస్తేజఖాతాగా పరిగణిస్తారు. ఇలాంటిఖాతాలను నేరగాళ్లు దుర్వినియోగం చేసే అవకాశం ఎక్కువగా ఉన్నందున, వీటిని బ్యాంకులు శాశ్వతంగా క్లోజ్ చేయవచ్చు. గడిచిన 12 నెలలుగా ఎటువంటి లావాదేవీలు నిర్వహించని ఖాతాలను ఇన్‌యాక్టివ్ అంటే నిష్క్రియ కేటగిరీలోకి చేరుస్తారు. వీటిని తిరిగి యాక్టివేట్ చేయకపోతే బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలుగుతుంది. దీర్ఘకాలంగా సున్నా బ్యాలెన్స్‌తోఉంటూ, కెవైసి అప్‌డేట్ చేయని ఖాతాలను కూడా సమీక్షిస్తున్నాయి. అడ్మినిస్ట్రేటివ్ భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వీటిని తొలగించే అవకాశంఉంది. బ్యాంకింగ్ రంగంలో భద్రతను కట్టుదిట్టం చేయడమే ఆర్‌బిఐ ప్రధాన ఉద్దేశం. వినియోగదారులవాడకంలోలేని ఖాతాల ద్వారా మనీ లాండరింగ్ లేదా సైబర్ మోసాలు జరిగే ప్రమాదంఉంది. అందుకే ప్రతి ఖాతాదారుడు తన ఖాతాను చురుగ్గా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు కెవైసి వివరాలను అప్‌డేట్ చేయాలని ఆర్‌బిఐ సూచిస్తోంది.

## కొత్త యేడాది తొలిరోజు

# ఈక్విటీలు డీలా

## ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ

## డాలర్ వర్సెస్ రూపాయి 89.97




**ముంబయి,జనవరి 1:** కొత్త క్యాలెండర్ సంవత్సరంలో తొలి ట్రేడింగ్ సెషన్‌ను దేశీయ స్టాక్ మార్కెట్లు ఫ్లాట్‌గా ముగించాయి. దేశీయ, అంతర్జాతీయంగా బలమైన సానుకూల సంకేతాలు కొరవడటంతో ఇన్వెస్టర్లు వెనుకంజ వేసారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 32 పాయింట్ల స్వల్ప నష్టంతో 85,188.6 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 16.95 పాయింట్ల లాభంతో 26,146.55 వద్ద ముగిసింది. కొత్త యేడాది తొలిరోజు సూచీలు పరిమిత శ్రేణిలో కదలాడాయి. ఎఫ్‌ఎంసిజి రంగంలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లపై ప్రభావం చూపింది. పొగాకు ఉత్పత్తులపై ఫిబ్రవరి 1 నుంచి ప్రభుత్వం అదనపు పన్నులు విధించనుందనే ఆందోళనలతో ఐటిసి షేరు దాదాపు 10 శాతం పడిపోయింది. దీంతో నిఫ్టీ ఎఫ్‌ఎంసిజి ఇండెక్స్ 3.17 శాతం నష్టపోయి, ఆ రోజు అత్యధికంగా నష్టపోయిన రంగంగా నిలిచింది. మరోవైపు, ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలు డిసెంబర్ 2025 అమ్మకాల గణాంకాలను ప్రకటించడంతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఒక శాతానికి పైగా లాభపడింది. ఐటీ, మెటల్, బ్యాంకింగ్, రియాల్టీ రంగాలు కూడా లాభాల్లో ముగిశాయి. హెవీవెయిట్ స్టాక్స్‌లో ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్ నష్టపోగా, ఎన్టీపిసి, ఎటర్నల్, లార్సెన్ అండ్ టుబ్రో, పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడి మార్కెట్లకు మద్దతునిచ్చాయి. బ్రాడర్ మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.44 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.05 శాతం నష్టపోయింది. నిఫ్టీకి 26,000- 26,050 స్థాయి తక్షణ మద్దతుగా పనిచేస్తుందని, ఈ స్థాయి పైన ఉన్నంత వరకు సానుకూల ధోరణి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక బిఎస్ఇలో అయితే 2211 షేర్లు పెరిగితే 1952 షేర్లు క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.27శాతం పెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ మాత్రం 0.02శాతం పతనం చెందింది. 176 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. ఇక కమోడిటీ కరెన్సీ మార్కెట్ల పరంగా డాలరుతో రూపాయి మారకం విలువలు 89.97వద్ద ఊగిస లాడాయి. ముందురోజు 89.88 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి 5 కాంట్రాక్టులకు రూ.1,35,750వద్ద నిలిచింది. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు మార్చినెల సెటిల్‌మెంట్‌జరిగిన ధరలుచూస్తే 49 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 60.84 డాలర్లుగా కొనసాగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త





### నూతన సంవత్సర వేళ ..
## ఆలయాల వద్ద బారులు తీరిన భక్తులు

**నూతన ఏడాదిలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆలయాల్లో పూజలు**

విశాఖపట్నం, జనవరి 1 ప్రభాతవార్త

నూతన ఏడాది స్వాగతం పలుకుతూ గురువారం వేకువజాము నుండి భక్తుల ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ దేవాలయాల అయిన సింహాచలం, సంపత్ వినాయక ఆలయం, ఈస్ట్ షిరిడి సాయిబాబా ఆలయం, శ్రీ కనకమహాలక్ష్మి ఆలయం, టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఋషికొండలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి 10వ పేజిలో

## అగనంపూడి అభివృద్ధికి జోనల్ వ్యవస్థ ఎంతో ఉపయోగకరం

**జోనల్ కార్యాలయం ప్రారంభోత్సవంలో రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా**



అగనంపూడి ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అగనంపూడి అభివృద్ధికి జోనల్ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం అగనంపూడిలో నూతనంగా ఏర్పాటు చేసిన జోనల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అగనంపూడి ఇప్పటికే ఏరియా ఆసుపత్రి, కాలేజీ, ఆర్టీవో ఆఫీసు కార్యాలయం ఉన్నాయని, రానున్న రోజుల్లో డిగ్రీ కాలేజీ కూడా మంజూరు కృషి చేస్తానన్నారు. ప్రజల అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు ఎంతో అవసరమని వాటి కోసం కృషి చేయాలని నాయకులకు సూచించారు. వార్డు కార్పొరేటర్లు ఇల్లపు వరలక్ష్మి, శీను, మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామని ప్రజలకు దగ్గరలో 10వ పేజిలో

### స్పీకర్ అయ్యన్న నివాసంలో
## నూతన సంవత్సర సందడి

**శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సీఎం రమేష్, పలువురు ప్రముఖులు**


10లో

నర్సీపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసం గురువారం ఉదయం నుండి జనసంద్రంగా మారింది. 2026 ఆగమనాన్ని పురస్కరించుకుని స్పీకర్‌కి శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖులు, అధికారులు తరలివచ్చారు. ముఖ్యంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం.రమేష్, స్పీకర్ అయ్యన్న పాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్పీకర్‌కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురు నేతలు కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. మరోవైపు, ఉదయం నుంచే వివిధ శాఖలకు చెందిన అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు స్పీకర్ నివాసానికి చేరుకున్నారు. వీరిలో అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, జడ్పీటీసీ రమణమ్మతో పాటు, అధికారులైన జడ్పీ సీఈవో 10వ పేజిలో



## మధురవాడ కోసం మాస్టర్ ప్లాన్ : భీమిలి ఎమ్మెల్యే గంటా

మధురవాడ, జనవరి 1, ప్రభాతవార్త

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని, దీని కోసం జీవీఎంసీ కమిషనర్‌తో వచ్చే నెల మొదటివారంలో సమావేశం నిర్వహించనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ జోనల్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖకు వలస వచ్చేవారిలో మూడొంతులకు పైగా మధురవాడలోనే స్థిర నివాసం ఏర్పరుచుకుంటున్నారని చెప్పారు. పాలనా సౌలభ్యం కోసం జోనల్ వ్యవస్థను విస్తరించామన్నారు. మధురవాడ జోన్ లో తూర్పు నియోజకవర్గానికి చెందిన వార్డులు కూడా ఉండడంతో పరిపాలన ఇబ్బందులు తలెత్తేవని వెల్లడించారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఒక్కో జోన్ గా పునర్వ్యవస్థీకరిస్తున్న నేపథ్యంలో భీమిలి కూడా ఒకే జోన్ చేస్తామన్న ప్రతిపాదన వచ్చిందన్నారు. అయితే భీమిలి, మధురవాడల ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు 10వ పేజిలో



## ఆర్ఐఎన్ఎల్ సీఎండీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన మనీష్ రాజ్ గుప్తా


గాజువాక, జనవరి1, ప్రభాతవార్త

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో డైరెక్టర్ (టెక్నికల్, ప్రాజెక్ట్స్ అండ్ రా మెటీరియల్స్)గా సేవలందిస్తున్న మనీష్ రాజ్ గుప్తా శుక్రవారం ఆర్ఐఎన్ఎల్ (విశాఖ స్టీల్ ప్లాంట్)కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎంఎఎన్ఐటి భోపాల్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఆయన, మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా పొందారు. 1991లో దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్‌లో మేనేజ్‌మెంట్ ట్రెయినీగా సెయిల్‌లో చేరిన గుప్తా, అనంతరం వివిధ సెయిల్ యూనిట్లలో కీలక బాధ్యతలు 10వ పేజిలో



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు**



10లో

## ఘనంగా తిరువీధి సేవ..

**కిటకిటలాడిన ఉపమాక ఆలయం**



(నక్కపల్లి, ప్రభాతవార్త)

ధనుర్మాసం వేడుకలలో భాగంగా ఉపమాకలో వెంకటేశ్వర స్వామి వారికి గురువారం పుణ్యకోటి వాహనంలో తిరువీధి సేవ వైభవంగా చేశారు. అర్చకులు స్వామివారిని అందంగా అలంకరించారు. గోదాదేవిని పల్లకిలో అలంకరించారు. అనంతరం భక్తుల నడుమ 10వ పేజిలో

## కలెక్టరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**


10లో

## జీవీఎంసీ కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ


10లో

## దక్షిణంలో నూతన సంవత్సర సందడి

**ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలిపిన కూటమి శ్రేణులు, అధికారులు**




10లో

## తిప్పల దేవన్ రెడ్డి ఇంట నూతన సంవత్సర సంబరాలు




గాజువాక, జనవరి1, ప్రభాతవార్త

గాజువాక బీసీ రోడ్డు, పెద గంట్యాడ ఫైర్ స్టేషన్ సమీపంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ శ్రేణులకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి సంబరాలు జరిపారు. నూతన సంవత్సరం ప్రజలకు మరింత మేలు చేసే కార్యక్రమాలతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షి ంచారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్‌సిసెల్ ప్రతినిధి మర్ధపూడి పరదేశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్న నివాసంలో ..

9వ పేజీ తరువాయి

నారాయణమూర్తి, ఆర్డీవో వి.వి. రమణ, డీఎస్పీ శ్రీనివాసరావు, నర్సీపట్నం తహసీల్దార్ రామారావు తదితరులు స్పీకర్‌ని కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, సామాన్య ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమాన నేత ఆశీస్సులు తీసుకున్నారు. సందర్శకుల రాకతో స్పీకర్ నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. వచ్చిన వారందరినీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిరునవ్వుతో పలకరిస్తూ, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎలమంచిలి, జనవరి 01, ప్రభాతవార్త

నియోజకవర్గం అచ్చుతాపురం ఎస్‌టిబి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌ను పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2026ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకువెళ్తారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు జీవీఎంసీ అదనప కమిషనర్లు, ప్రధాని ఇంజనీరు, టౌన్ ప్లానింగ్ అధికారులు, డిసిఆర్, ప్రాజెక్ట్ డైరెక్టర్లు యుసిడి, కార్యనిర్వాహక ఇంజనీర్లు, జీవీఎంసీ సెక్రెటరీ, ఎంపీడీవోలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉద్యోగులు సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రస్తరించార్జ్ కరణం రవికుమార్,అభిమానులు కలిసారు.

## అగనంపూడి అభివృద్ధికి జోనల్ వ్యవస్థ ఎంతో..

9వ పేజీ తరువాయి

ఉండడం వల్ల సేవలు ఉపయోగపడతాయని కొనియాడారు. జోనల్ కమిషనర్ మనిషా త్రిపాటి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమానికి అభివృద్ధికి సహకరిస్తామని ప్రజలు కూడా అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గాజువాక ఇంచార్జ్ డిసిసి చైర్మన్ కోన తాతారావు, బిజెపి గాజువాక ఇంచార్జ్ కర్ణం రెడ్డి నర్సింగరావు, కూటమి వార్డు అధ్యక్షులు కర్రీ దశంద్ర, సోమశేఖర్, జగదీష్, మేడిశెట్టి విజయ్, హాస్పిటల్ డైరెక్టర్ దాసరి త్రినాథ్, వార్డు యూత్ ప్రెసిడెంట్ చందు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కర్ణం సత్య రావు, మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి భవాని, వార్డు అధ్యక్షురాలు గీతా అన్నపూర్ణ, అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ సత్యనారాయణ 79వ వార్డు మహిళా అధ్యక్షురాలు హరిత, నాయకులు నెల్లి శ్రీనివాసరావు,గౌరీ మంగరాజు, కారణం అప్పారావు, పలక అచ్చుతూ, పాములు వసంత,. జీవీఎంసీ ఉన్నతాధికారులు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐఎన్ఎల్ సీఎండీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన మనీష్ రాజ్ గుప్తా

9వ పేజీ తరువాయి

నిర్వహించారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తూ ప్లాంట్ ఆపరేషన్లు, ప్రాజెక్టుల అమలు, పరికరాల విశ్వసనీయత పెంపులో ముఖ్యంగా స్టీల్ మెల్టింగ్ షాప్ సామర్థ్యవృద్ధిలో విశేషంగా కృషి చేశారు.2019లో బోకారో స్టీల్ ప్లాంట్‌లో చీఫ్ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టి స్టీల్ మెల్టింగ్ షాప్స్‌కు నాయకత్వం వహించారు. ఆయన నేతృత్వంలో సాంకేతిక అభివృద్ధులు, ప్రక్రియల సరళీకరణ, ఆధునీకరణ ప్రాజెక్టులు విజయవంతంగా అమలయ్యాయి. అనంతరం ఐఐఎస్‌కో స్టీల్ ప్లాంట్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (వర్క్స్)గా పనిచేస్తూ స్థిరత్వం, ఖర్చుల నియంత్రణ, డిజిటలైజేషన్ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేశారు. న్యూఢిల్లీ సెయిల్ కార్పొరేట్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇన్‌చార్జ్ (ఆపరేషన్స్)గా కూడా సేవలందించిన మనీష్ రాజ్ గుప్తా దూరదృష్టి గల నాయకుడిగా, సాంకేతిక నైపుణ్యం,వ్యూహాత్మక అవగాహనతో భారత ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి విశేష సేవలందించారని సెయిల్ వర్గాలు పేర్కొన్నాయి.

## కలెక్టరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త:

విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సంవత్సరం జిల్లాకు అన్ని రంగాల్లో పురోగతి తీసుకురావాలని ఆకాంక్షి ఒచారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేయాలని సూచించారు. బాధ్య తాయుత పాలన, పారదర్శకత, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. వేడుకలలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సా హాలతో వేడుకలను ముగించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ను పలువురు ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పెన్నులు, సంజీవని నిధికి చెక్కులు అందజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వీఎంఆర్డీఏ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలు సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దక్షిణంలో నూతన సంవత్సర సందడి

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరాన్ని దక్షిణ నియోజకవర్గంలో కూటమి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతించారు. తమ అభిమాన నేత జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ వార్డు ల నుంచి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెం క్యాంపు కార్యాలయానికి గురువారం భారీగా తరలివచ్చారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో కూడా శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందరినీ ఘనంగా స్వాగతించి పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షి ఒచారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు పాలనలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోడ్పాటుతో ఆంధ్రప్రదేశ్ లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. పేదల సంక్షేమంతో పాటు ఏపీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలో నియోజకవర్గ పరిధిలోని కూటమి వార్డు శ్రేణులతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి భారీగా నాయకులు తరలివచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ఉన్నత అధికారులు, వివిధ గ్రామ సంఘాల పెద్దలు, వివిధ యూనియన్ల నేతలు శాసనసభ్యులు వంశీకృష్ణ ని కలిశారు.

## జీవీఎంసీ కమిషనర్‌కు నూతన సంవత్సర..

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ కు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జీవీఎంసీ కమిషనర్ బంగ్లాలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి ,ఎస్ ఎస్ వర్మ, డివి రమణమూర్తి ,ఉన్నతాధికారులు ,అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ,పలువురు కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు ,కమిషనర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ అందరితో కలిసి నూతన సంవత్సర కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జిపిఎంసి అద్భుతమైన కార్యక్రమాలైన యోగాంధ్ర 2025, సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ తదితర కార్యక్రమాలకు ప్రధాన పాత్ర పోషించిందని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీవీఎంసీ కి మంచి ఘనత లభించిందన్నారు. 2026వ సంవత్సరంలో కూడా ఐ ఎఫ్ ఆర్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాలు జరుగుతున్నందున ఆ దిశగా జీవీఎంసీ అధికారులు మరింత చిత్తశుద్ధితో విశాఖ నగర అభివృద్ధి శాఖ సేవలను అందించి జీవీఎంసీకి మరింత పేరు ప్రతిష్టలను సాధించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ నూతన సంవత్సరంలో నగర ప్రజలు, జీవీఎంసీ అధికారులు సిబ్బంది సుఖసంతోషాలతో జీవించాలని అలాగే విశాఖ నగర అభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు.

## నూతన సంవత్సర వేళ ..

9వ పేజీ తరువాయి

ఆలయం, మురళీనగర్‌లో గల వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం, తోపాటు మరికొన్ని ఆలయాల్లో లో పూజలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి స్వామివారిని దర్శించుకొని నూతన ఏడాదిలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. ఆలయాల్లో స్వామివార్ల అభిషేకాలు, ప్రత్యేక అలంకారంలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ వర్గాలు చర్యలు తీసుకున్నారు. ప్రతి ప్రముఖ ఆలయాల వద్ద పోలీసులు సైతం బందోబస్తు నిర్వహించి ఎక్కడ ఇటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

## మధురవాడ కోసం మాస్టర్ ప్లాన్ ..

9వ పేజీ తరువాయి

జోన్లు కొనసాగించామని వివరించారు. 2024 ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించిన భీమిలిని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కాలుష్య నియంత్రణ మండలి పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, మాన్యాల సొంబాబు, గరే గుర్నాథ్, కె. అచ్యుతరావు, చెట్టిపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక నూతన జోనల్ కార్యాలయం ప్రారంభం



గాజువాక,డిసెంబర్ 1,ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా గాజువాక నూతన జోనల్ కార్యాలయాన్ని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్, కూటమి నాయకులు కరణంరెడ్డి, నరసింగరావు, కోన తాతారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాను మొత్తం 10 జోన్లుగా విభజించి, జనవరి 1వ తేదీ నుంచి అన్ని జోనల్ కార్యాలయాలను ప్రారంభించినట్లు తెలిపారు. గాజువాక పరిధిలోని 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 86 వార్డులను కలిపి గాజువాక జోన్‌గా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 77, 78, 79, 85 వార్డులతో అగనంపూడి జోన్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పునర్వ్యవస్థీకరణతో ప్రజలకు సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందించగలమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏ.జే. స్టాలిన్, రాజాన రామారావు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ శేషాద్రి, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరువీధి సేవ..

9వ పేజీ తరువాయి



తిరువీధుల్లో ఊరేగించారు. కొత్త సంవత్సరం కావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో తెల్లవారి జాము నుంచే తరలి వచ్చారు . ఈ మేరకు మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్, సుధా డెవలపర్స్ అధినేత ఇందుకూరి సుధారాజు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గోత్రనామాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని నియోజకవర్గ నలుమూల నుంచి వచ్చిన భక్తులకు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు .

## ఇకపై ప్రజల వద్దకే త్రాగునీటి నాణ్యతా పరీక్షలు

### రాష్ట్రంలోనే మొట్టమొదటి మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ వాహనం

### ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త:

ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా రాష్ట్రం లోనే మొట్ట మొదట గా విశాఖ నగరంలో మొబైల్ నీటి పరీక్ష ప్రయోగశాల (మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ) ను ప్రారంభించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖపట్నం వాటర్ సప్లై కంపెనీ (విస్కో) 40 లక్షల సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన మొబైల్ నీటి పరీక్ష ప్రయోగశాలను తొలిత డిఎంఒహెచ్‌కు అప్పగించిన ఈ వాహనాన్ని ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందించేందుకు డి ఎం హెచ్ ఓ వారు జీవీఎంసీ తాగునీటి విభాగానికి నిరంతర నిర్వహణ నిమిత్తం అప్పగించగా ఆ మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ వాహనాన్ని కమిషనర్ బంగ్లా వద్ద కమిషనర్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ముందుగా వాహనంలో నీటి నాణ్యత పరీక్షలకు సంబంధించిన సాంకేతిక పరికరాలను, ప్రయోగశాలను పరిశీలించారు.నగర ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షి తమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా విశాఖ నగర చరిత్రలో తొలిసారిగా ఇంతటి అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ ల్యాబ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ మొబైల్ వాహనంలో శిక్షణ పొందిన ప్రొఫెషనల్ కెమిస్టులు (వెల్ ట్రైనడ్ కెమిస్ట్స్) అందుబాటులో ఉంటారన్నారు. వీరు అత్యాధునిక పరికరాల ద్వారా నీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషిస్తారన్నారు. నగరంలోని అన్ని వార్డుల పరిధిలో ఉన్న నివాస ప్రాంతాల వద్దకే (డోర్ స్టెప్) ఈ వాహనం నేరుగా వెళ్తుందని, ప్రజలు తాము త్రాగే నీరు ఎంతవరకు సురక్షితమో అక్కడికక్కడే తెలుసుకోవచ్చన్నారు. జీవీఎంసీ వాటర్ సప్లై విభాగం ఆధ్వర్యంలో ఈ వాహనం ప్రతి వార్డులో పర్యటించేలా ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు పళ్ళమరాజు, ఏడుకొండలు, కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, శ్రీనివాస్ , ఇతర జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## నగర మేయర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త:



విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు పలువురు కార్పొరేటర్లు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం పెందుర్తిలోని తన నివాసంలో పలువురు కార్పొరేటర్లు తోపాటు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, కాంట్రాక్టర్లు, పలువురు పార్టీ నాయకులు తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 2025లో విశాఖ నగర అభివృద్ధికి, కార్పొరేటర్లు ,జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు విశేష కృషి చేశారని, ఎన్నో మహత్తరమైన కార్యక్రమాలు యోగాంధ్ర 2025, సిఐఐ సమ్మిట్, గిరి ప్రదక్షిణ, చందనోత్సవం, నేవీ డే, జరుపుకున్నామని, 2026 లో కూడా విశాఖ నగర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, ప్రజలకు మంచి సేవలను అందించాలని అలాగే నగర అభివృద్ధి జరగాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు.



నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చీని మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వీ ఎం ఆర్డీ ఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్. (ప్రభాతవార్త విశాఖపట్నం)

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు



అనకాపల్లి, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌కు జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారు లు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు.నూతన సంవత్సరం జిల్లాకు శాంతి, సుభిక్షం, సమృద్ధి తీసుకురావాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో కీలకమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## దక్షిణ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త:



దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం సూర్యాబాగ్ వద్ద దక్షిణ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దక్షిణ జోన్ పరిధిలో ఉండే వార్డులకు సంబంధించిన అధికార యంత్రాంగం జగదాంబ దక్షిణ జోన్ నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డు దారులకు గోధుమపిండి చక్కి ఆటను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలువురు లబ్ధిదారులకు అందజేసి, నియోజకవర్గ పరిధిలో ప్రారంభించారు. రేషన్ ద్వారా గోధుమపిండి చక్కి ఆటను అందజేస్తామని అధికారులు తెలిపారు .అనంతరం యూనిట్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అధికారులు కూటమి శ్రేణులతో నూతన సంవత్సర వేడుకలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ వార్డుల నుంచి వచ్చిన కూటమి నాయకులు ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు : ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి,జనవరి 1 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కేక్ కట్ చేసి, పోలీసు అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీని జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని వివిధ సబ్ డివిజన్ల అధికారులు ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, వి.విష్ణు స్వరూప్, డీఎస్పీలు జి.ఆర్.ఆర్.మోహన్, బి.మోహనరావు, ఈ.శ్రీనివాసులు, ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్సైలు కూడా ఉన్నతాధికారులను కలిసి అభినందనలు తెలియజేశారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విశాఖపట్నంలో నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రతా బాగ్చి, విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టిని వారి కార్యాలయాల్లో కలిశారు. వారికి మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఫూల్‌బాగ్ బ్రాంచ్ (825310), డోర్ నెం. 21-13-9/3

ఫూల్‌బాగ్ రోడ్డు, విజయనగరం-535003, విజయనగరం జిల్లా.

ఫోన్ : 08922-251106, Email: ubin0825310@unionbankofindia.bank.in

**డిమాండ్ నోటీసు** సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

1. టు :

**ఋణగ్రహీతలు:** 1. శ్రీ గుర్రాల శ్రీనివాసరావు S/o. జి వెంకటేశ్వరరావు, డోర్ నెం. 53-33-1, కె ఆర్ ఎం కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం(అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530013. 2. శ్రీ గుర్రాల వెంకటేశ్వరరావు S/o. జి లక్ష్మయ్య, డోర్ నెం. 53-33-1, కె ఆర్ ఎం కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530013.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3) తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 & 2 అయిన మీరు మా ఫూల్‌బాగ్ బ్రాంచ్ (825310) లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది 29.10.2025 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం. 1 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది. 14.11.2025 నాటికి రూ. 25,04,901.59/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ఒక్క రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.

పైన పేర్కొన్న ఖాతా/లలో నెంబర్ 1 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింద ఉన్నాయి:

| ఋణం స్వభావం | అకౌంట్ నెం | మొత్తం బకాయి (రూ.) | వర్తించని వడ్డీ (రూ.) | బ్యాంక్ విధించిన కాస్ట్/ఛార్జీలు. | మొత్తం బకాయిలు (రూ.) |
|---|---|---|---|---|---|
| హౌసింగ్ లోన్-HLPGN | 253130100013560 | రూ. 24,28,487.59 | రూ. 76,414.00 | 0.00 | రూ. 25,04,901.59 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ గుర్రాల శ్రీనివాసరావు, తేది:21.05.2018 న ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని యూనియన్ బ్యాంకువారికి ఈక్విటబుల్ తనఖా పెట్టడం జరిగింది.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

ప్రైమరీ సెక్యూరిటీ: షెడ్యూలు-ఎ: విజయనగరం జిల్లా, విజయనగరం యస్ఆర్ఓ, విజయనగరం మున్సిపాలిటీ, బిట్-2 ఫూల్‌బాగ్ రోడ్ అనగా విజయనగరం-పాలకొండ రోడ్డు కు పడమరవైపు, డోర్ నెం.12-15-1 లైన్, సర్వే నెం. 167 భాగంలో 2348 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: సీర కన్నంనాయుడు యొక్క ఆస్తి, దక్షిణం: రహదారి, పడమర: సీర గణపతి నాయుడు యొక్క ఆస్తి, ఉత్తరం: 40 అ॥ల రోడ్డు. మొత్తం 2348 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 31 చ॥గ॥లు.

షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ లో నిర్మించిన సాయికృపా ఎన్‌క్లేవ్ పేరున బిల్డింగ్ నందు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కారు పార్కింగ్ మరియు నాల్గవ అంతస్తులో ప్లింత్ ఏరియా 960 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని) తో ఆర్‌సిసి స్లాబ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. ఎఫ్‌ఎఫ్-7 కలదు. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: ఫ్లాట్ నెం. ఎఫ్‌ఎఫ్-8.

2. టు :

**ఋణగ్రహీతలు:** 1. శ్రీమతి సీతంశెట్టి సత్య కమల, భర్త: యస్. బాలాజీ, డోర్ నెం. 10-12-6/37, ఫ్లాట్ నెం. 213, రెడ్‌నామ్ గార్డెన్స్, జైలు రోడ్, సాయి టవర్స్-2, దాబాగార్డెన్స్, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530020 & ఫ్లాట్ నెం. ఎఫ్-12, మొదటి అంతస్తు, సాయికృప ఎన్‌క్లేవ్, డోర్ నెం. 12-15-1 లైన్, బిట్-2, ఫూల్‌బాగ్ రోడ్, విజయనగరం, ఎ.పి.-530020. 2. శ్రీ సీతంశెట్టి సంతోష్ సామ్రాట్, తండ్రి: యస్. బాలాజీ, డోర్ నెం. 10-12-6/37, ఫ్లాట్ నెం. 213, రెడ్‌నామ్ గార్డెన్స్, జైలు రోడ్, సాయి టవర్స్-2, దాబాగార్డెన్స్, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530020 & ఫ్లాట్ నెం. ఎఫ్-12, మొదటి అంతస్తు, సాయికృప ఎన్‌క్లేవ్, డోర్ నెం. 12-15-1 లైన్, బిట్-2, ఫూల్‌బాగ్ రోడ్, విజయనగరం, ఎ.పి.-530020. 3. శ్రీ. సీతంశెట్టి బాలాజీ, తండ్రి: యస్. తేజో రావు, డోర్ నెం. 10-12-6/37, ఫ్లాట్ నెం. 213, రెడ్‌నామ్ గార్డెన్స్, జైలు రోడ్, సాయి టవర్స్-2, దాబాగార్డెన్స్, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530020 & ఫ్లాట్ నెం. ఎఫ్-12, మొదటి అంతస్తు, సాయికృప ఎన్‌క్లేవ్, డోర్ నెం. 12-15-1 లైన్, బిట్-2, ఫూల్‌బాగ్ రోడ్, విజయనగరం, ఎ.పి.-530020.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3) తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1, 2 & 3 అయిన మీరు మా ఫూల్‌బాగ్ బ్రాంచ్ (825310) లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది 10.11.2025 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం. 1 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది. 10.12.2025 నాటికి రూ. 22,59,008.10/- (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది రూపాయలు మరియు పది పైసలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.

పైన పేర్కొన్న ఖాతా/లలో నెంబర్ 1 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింద ఉన్నాయి:

| ఋణం స్వభావం | అకౌంట్ నెం | మొత్తం బకాయి (రూ.) | వర్తించని వడ్డీ (రూ.) | బ్యాంక్ విధించిన కాస్ట్/ఛార్జీలు. | మొత్తం బకాయిలు (రూ.) |
|---|---|---|---|---|---|
| హౌసింగ్ లోన్- HLPGN | 253130100002175 | రూ. 21,99,844.12 | రూ. 59,163.98 | 0.00 | రూ. 22,59,008.10 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ సీతంశెట్టి బాలాజీ & శ్రీ సీతంశెట్టి సత్య కమల, తేది:19.12.2015న ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని యూనియన్ బ్యాంకువారికి ఈక్విటబుల్ తనఖా పెట్టడం జరిగింది.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

ప్రైమరీ సెక్యూరిటీ: షెడ్యూలు-ఎ: విజయనగరం జిల్లా, విజయనగరం యస్ఆర్ఓ, విజయనగరం మున్సిపాలిటీ, బిట్-2 ఫూల్‌బాగ్ రోడ్ అనగా విజయనగరం-పాలకొండ రోడ్డు కు పడమరవైపు, డోర్ నెం.12-15-1 లైన్, సర్వేనెం. 167 భాగంలో 2348 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: సీర కన్నంనాయుడు యొక్క ఆస్తి, దక్షిణం: రహదారి, పడమర: సీర గణపతి నాయుడు యొక్క ఆస్తి, ఉత్తరం: 40 అ॥ల రోడ్డు. మొత్తం 2348 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 33 చ॥గ॥లు.

షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ లో నిర్మించిన సాయి కృపా ఎన్‌క్లేవ్ పేరు గల బిల్డింగ్ నందు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కారు పార్కింగ్ మరియు మొదటి అంతస్తులో ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని) తో ఆర్‌సిసి స్లాబ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. ఎఫ్-12 కలదు. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: ఫ్లాట్ నెం. ఎఫ్-11, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.

3. టు :

**ఋణగ్రహీతలు:** 1. శ్రీ సీతంశెట్టి బాలాజీ, తండ్రి: యస్. తేజోరావు, డోర్ నెం. 10-12-6/37, ఫ్లాట్ నెం. 213, రెడ్‌నామ్ గార్డెన్స్, జైలు రోడ్, సాయి టవర్స్-2, దాబాగార్డెన్స్, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి -530020. **హామీదారులు:** 1. శ్రీ అర్రెపు రాజా సన్యాసి సెట్టి, తండ్రి: ఎ. కేశవరావు లేటు, హెచ్.నెం. 11-4-42, చిన్నవీధి, రామాలయం గుడి దగ్గర, ఎఎమ్ఎల్ కాలేజ్, అనకాపల్లి మండలం, అనకాపల్లి, ఎ.పి-531001.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3) తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 అయిన మీరు మా ఫూల్‌బాగ్ బ్రాంచ్ (825310) లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది 10.11.2025 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం. 1 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది. 10.12.2025 నాటికి రూ. 18,94,851.14 (అక్షరాల పద్దెనిమిది లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల యాభై ఒక్క రూపాయల పద్నాలుగు పైసలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.

పైన పేర్కొన్న ఖాతా/లలో నెంబర్ 1 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింద ఉన్నాయి:

| ఋణం స్వభావం | అకౌంట్ నెం | మొత్తం బకాయి (రూ.) | వర్తించని వడ్డీ (రూ.) | బ్యాంక్ విధించిన కాస్ట్/ఛార్జీలు. | మొత్తం బకాయిలు (రూ.) |
|---|---|---|---|---|---|
| ప్రాపర్టీ టర్మ్ లోన్- PTL | 253130100011605 | రూ. 18,46,887.16 | రూ. 47,963.98 | 0.00 | రూ. 18,94,851.14 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ సీతంశెట్టి బాలాజీ, తేది:02.01.2018న ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని యూనియన్ బ్యాంకువారికి ఈక్విటబుల్ తనఖా పెట్టడం జరిగింది.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

ప్రైమరీ సెక్యూరిటీ: షెడ్యూలు-ఎ: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మహారాణిపేట, టి.యస్.నెంలు. 1090 మరియు 1091లో బ్లాక్ నెం. 31 ప్రకారం విస్తీర్ణం 595 చ॥గ॥ల నందు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 300 చ॥గ॥లలో 28.33 చ॥గ॥ల స్థలంలో షణ్ముఖ టవర్స్ నాల్గవ అంతస్తులో విస్తీర్ణం 800 చ॥అ॥ల ఫ్లాట్ నెం. 2 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ॥అ॥ల కారు పార్కింగ్‌తో డోర్ నెం. 16-4-17, అసెస్‌మెంట్ నెం. 28338, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 192866 తో షణ్ముఖ టవర్స్ నందు ఉమ్మడి హక్కులు మరియు సాధారణ సౌకర్యాలు. నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 2 హద్దులు: తూర్పు: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.3 మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: ఉమ్మడి వరండా.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన పైన పేర్కొన్న బకాయితో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్ధారించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది.

మీరు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 14.11.2025 & 10.12.2025, స్థలం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




# ఘనంగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు జన్మదిన వేడుకలు..







**ఎలమంచిలి, జనవరి 01, ప్రభాతవార్త:**
మాజీ పార్లమెంట్ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవి కుమార్. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజామహేష్, ఎర్రవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సేనా పతి తులసీరామ్, టిడిపి నాయకులు సేనాపతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన ధూళి రంగనాయకులు..**
మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చలపతిరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావును సాలువాతో ఘనంగా సత్కరించారు



ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎరిపిల్లి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి లాలం తాతబాబు, మండల ప్రధాన కార్యదర్శి కర్రెడ్ల ఈశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు అజయ్, హరిపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అప్పలనాయుడు, కోన అప్పలనాయుడు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన దాడి రమేష్..**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు జన్మదిన సందర్భంగా చలపతిరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాడి రమేష్. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కొత్తలంక రాజేష్, కర్రెడ్ల మల్లికార్జునరావు, బాబురావు, వీరు నాయుడు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన దంట్ల వెంకటస్వామి..**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు జన్మదిన సందర్భంగా చలపతిరావుకు జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి.

## ఘనంగా పప్పల చలపతిరావు పుట్టినరోజు వేడుకలు



(రాంబిల్లి జనవరి 1, ప్రభాతవార్త) మండలంలో దిమిలి గ్రామంలో గురువారం మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, పిఎసిఎస్ చైర్మన్ ఎరిపిల్లి చిట్టిబాబు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, తెదేపా మండల కమిటీ మాజీ కార్యదర్శి లాలం తాతబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎరిపిల్లి అజయ్ చలపతిరావును సత్కరించి పుట్టినరోజు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చలపతిరావును దిమిలి లో ఆయన స్వగృహంలో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించారు, కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు, మండలంలో పలు గ్రామాల్లో పెద్దలు, చిన్నారులు, యువత ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలను ముగించారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి బి వర్మ రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భూపతిరాజు రవిరాజు, మరియు పిన్నమరాజు రవిరాజు పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావును కలిసిన టిడిపి నాయకులు



**( నక్కపల్లి, ప్రభాతవార్త )**
రాష్ట్ర మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావును పాయకరావుపేట నియోజకవర్గం నకు చెందిన టిడిపి ముఖ్య నాయకులు విశాఖపట్నంలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో కర్రీ వెంకట సత్య నారాయణ,అల్లాడ తాతారావు, నున్న కాశీ విశ్వనాథ్, స్కూల్ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్ లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలకు వస్త్రాలు పంపిణీ.!



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
నూతన సంవత్సరం సందర్భంగా ముగిసిన క్రిస్మస్ వేడుకలలో నక్కపల్లి పట్టణంలో ఉన్న పాస్టర్ అబ్రహం చర్చిలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఈ 2026 సంవత్సరం అందరికీ శుభం కలగాలని లోక రక్షకుడు కాపుదల ఉండాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పాస్టర్ అబ్రహామును రామకృష్ణ సత్కరించారు.

## మంచినీటి ట్యాంకుపర్పాటుకు ముందుకొచ్చిన జనసైనికులు



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
మండలంలోని జానకయ్య పేట గ్రామంలో నూతన సంవత్సర సందర్భంగా వాటర్ ట్యాంక్ ను కొత్త కాలనీ లో జనసైనికులు నిర్మించి ప్రారంభించారు జన సైనికులు సొంత నిధులతో ఏర్పాటు చేసుకొని హృదయం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు మేరకు ఆయన ఆశయాలు మేరకు ముందుకు తీసుకు వెళ్తున్నట్లు జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పంపన బోయిన తులసిరావు, చందక నానాజీ, మామిడి అప్పలరాజు, గింజల తాతరాజులు తెలిపారు.

## చోడవరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**చోడవరం, జనవరి 1, ప్రభాతవార్త:**
చోడవరంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది అనేకమంది ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ కార్యకర్తలు కూటమి నాయకులు ఎమ్మెల్యే రాజును కలసి పుష్ప గుచ్చాలతో సాలువలు కప్పి కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అర్ధరాత్రి నుండి కార్యకర్తలు బాణాసంచా పేల్చి కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు. నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు రావడం వలన కొంత మేరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఇంతలో కార్యకర్తలు ఇటువంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

## పిఆర్‌టియు నూతన సంవత్సర డైరీ, క్యాలెండరును ఆవిష్కరించిన కొప్పిశెట్టి

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
పి ఆర్ టి యు నూతన సంవత్సర డైరీ తోపాటు క్యాలెండర్ను తెలుగుదేశం పార్టీ పాయకరావు పేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా సంఘం నాయకులు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులు తోడపు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ, ఉపాధ్యక్షులు సి. హెచ్. ప్రసాద్, కార్యదర్శిలు బి. వి. రమణ, ఎస్. వి. రమణ కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాసరావు, జి. లచ్చబాబు, ఎం. నీలకంఠ కుమార్, వి. శేఖర్,ఎస్. రమేష్,టి. గోపి,పి.నూకరాజు,జి. నాగదుర్గ, ఆర్. రాజేష్, సి. హెచ్. శ్రీను, ఎం. సత్యనారాయణ, పాపారావు, సుబ్బారావు, రాజు, రామకృష్ణ, సురేష్, బి.వి. రమణ పాల్గొన్నారు.



## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

**కసింకోట, జనవరి 1, ప్రభాతవార్త;**
ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు కసింకోట మండలంలో ప్రశాంతంగా జరిగాయి. డిసెంబరు 31 రాత్రి కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణ రావు, మనోజ్ కుమార్ మండలంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో మద్యం తాగిన బై కర్లు రోడ్లపైకి రాకుండా చేశారు. అల్లర్లకు, అసాంఘిక కార్యక్రమాలకు చెక్కుపెట్టి నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగేటట్లు చొరవ తీసుకున్నారు. గురువారం ఉదయం మండల ప్రజలు తమ సమీపంలో గల దేవాలయాలకు వెళ్లి దేవుళ్లను దేవతలను దర్శించుకున్నారు. బంధువులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## పింఛనుదారులు ఉప ఖజానా అధికారి కార్యాలయంలో సేవలు సద్వినియోగపరచుకోండి

**చోడవరం, జనవరి 1, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి ఒకటో తేదీ నుండి ఫిబ్రవరి నెల వరకు జీవన ప్రమాణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్) సబ్ ట్రెజరీ కార్యాలయంలో సమర్పించవలసి ఉన్నది ఇందుకుగాను సబ్ ట్రెజరీ అధికారిని శ్రీమతి ఎల్ మీనా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క పింఛనుదారుడు తమ ఐరిష్ (ఫేస్) ద్వారా వెరిఫికేషన్ చేసి జీవన ప్రమాణ పత్రాలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు ఉప ఖజానా పరిధిలో గల పింఛనుదారులందరూ సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు జనవరి ఒకటో తేదీ నుండి ఫిబ్రవరి నెల ఆఖరి వరకు సేవలు వినియోగంలో ఉంటాయని తెలిపారు. ఇందుకుగాను పింఛనుదారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీరనాల చినబాబు, దక్షిణామూర్తి, టీవీ రమణ, సిరికి దేవానంద్, గొర్ల మూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణకే గుడ్డ సంచులు పంపిణీ

**చోడవరం, జనవరి 1, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగానే నూతన సంవత్సరం సందర్భంగా గుడ్డ సంచులు పంపిణీ చేయడం జరిగిందని చోడవరం కేంద్రంగా గత మూడేళ్లుగా వివిధ సేవలందిస్తున్న సద్భావ టీం పేర్కొంది. గురువారం చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల సద్భావ ఫ్రిజ్ వద్ద వారు క్యాలెండర్ తో కూడిన వెయ్యి గుడ్డ సంచులను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా పర్యావరణం పరిరక్షణ కోసం వివరించారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని చెప్పారు. సద్భావ టీం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా 33వ కార్యక్రమంగా గుడ్డ సంచుల పంపిణీ చేపట్టామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొప్పాక రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, సబ్ రిజిస్టర్ గీతాలక్ష్మి, స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పి సాంబ, కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు,సద్భావ టీం సభ్యులు కుమారి రజిని, విజయ, ఉపాధ్యాయల శ్రీనివాసరావు, పసుమర్తి శ్రీనివాస్, పుట్ట శ్రీనివాస్, ఎస్ ఎల్ పి డి మూర్తి, పిఎస్ఎన్ మూర్తి, డాక్టర్ శకుంతులురావు రేపాక రమేష్ చంద్ర శేఖర నార్ల లక్ష్మణ్ ఉప్పల శ్రీరామ్ వియ్యపు అప్పారావు దేవర అప్పలరాజు పసుమర్తి రాము కరణం నరసింహమూర్తి సంకీర్తి , జ్యోతిర్మయి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డేరు గెడ్డపై కంచె..

**గొలుగొండ జనవరి 1, ప్రభాతవార్త**



బొడ్డేరు నదిలో కంచెలు వేస్తున్న స్థానిక రైతులు... తొలగించే ప్రయత్నం చేస్తే భౌతికదాడులంటూ హెచ్చరికలు.. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక తరలింపు పై ఎటువంటి ఆంక్షలు విధించకపోయినా స్థానిక రైతులు కొంతమంది పెద్దలు మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నారు. కొత్త మల్లంపేట రెవెన్యూ ను అనుకొని ఉన్న బొడ్డేరు గడ్డకు అడ్డంగా కంచె నిర్మాణం చేశారు. ఇద్దరు రైతులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కంచెల విధించి ఇసుక తరలించరాదని చుట్టుపక్క గ్రామాలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రాంతీయ భావాన్ని నదులపై తీసుకురావడం సమంజసం కాదని అవసరానికి తగిన ఇసుకను ఎక్కడి నుంచైనా తరలించుకోవచ్చు అని ప్రభుత్వం పూర్తి ఆదేశాలు ఉన్న హక్కుదారులు మాత్రం అడ్డంకులు వేస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ పోలీస్ అధికారులు స్పందించి ఇటువంటి ఆంక్షలు ఎదురుగా కాకుండా లబ్ధిదారులకు అన్ని ప్రాంతాల నుంచి అవసరానికి తగిన ఇసుక సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని పరివాహక ప్రాంతాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌లను మర్యాదపూర్వక కలిసిన "వివి రమణ"

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



నర్సీపట్నం,అడ్డ రోడ్డు ఉమ్మడి డివిజన్లకు ఆర్డీవోగా బాధ్యత నిర్వహిస్తున్న వివి రమణ గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయ కృష్ణలను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ఆర్డిఓ వివి రమణను అభినందించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

**- కేక్ కట్ చేసిన ఆడారి ఆనంద్ కుమార్..**


**ఎలమంచిలి, జనవరి 1, ప్రభాతవార్త:**



పట్టణంలోని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ ఆడారి రామకుమారి ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ కేక్ కట్ చేసి సహచరులకు కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్, పిల్లా రమా కుమారులకు పలువురు నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడారి వెంకట్, దొడ్డి వెంకటేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కరణం రవికుమార్..

**ఎలమంచిలి, జనవరి 01, ప్రభాతవార్త:**



అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నివాసం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ . ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్, ఎర్రవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సేనాపతి తులసీరామ్, టిడిపి నాయకులు సేనాపతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**మాకవరపాలెం జనవరి 1 ప్రభాతవార్త :**



మాకవరపాలెం మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు 2026 సంవత్సర ప్రారంభం జనవరి 1వ తేదీ సందర్భంగా ప్రజలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యాలయంలో సిబ్బంది ఉన్నతాధికారులకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ బి.వెంకటరమణకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేయగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చాయి సుధకు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు సీతారామలక్ష్మి, శ్రీనివాస్ లకు సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఎం.ఎల్.హెచ్.పీలు, పుష్పగుచ్చారు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయ సంఘం ఏపీటిఎఫ్ నాయకులు తోటి ఉపాధ్యాయులను ఉన్నత స్థాయి అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారి సీతా రామలక్ష్మి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభమైన కొత్త ఏడాది అందరికీ మంచి ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలని, ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఎంపీహెచ్వో సత్తిబాబు, సూపర్వైజర్ ప్రభాకర్, ఆరోగ్య సిబ్బంది శివ, తదితరులు పాల్గొన్నారు.

## వస్త్రాలు పంపిణీ

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండవాక గ్రామములో ఉన్న చర్చిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. చర్చిలో పాస్టర్ ఆధ్వర్యంలో ఎంపిటిసి నాగేశ్వరరావు చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల చేసి పంపిణీ చేశారు. పాస్టర్ సుధీర్, పాస్టర్ అమ్మ కల్పన, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ఎస్.రాయవరం ప్రభాతవార్త**
నెల 2న మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశాన్ని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని సూచించారు.

## వీసం రామకృష్ణ ఇంటి వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)





వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపినందుకు నియోజకవర్గం నలుమూలలతోపాటు నక్కపల్లి మండలంలో ఉన్న అధికారులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసంనానాజీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో చైతన్యతో పాటు ఏవో సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, పంచాయతీ కార్యదర్శులు పివి రాజశేఖర్, సత్యం ,వీఆర్వోలు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. తరలివచ్చిన అధికారులు నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులతో వీసం కాంప్లెక్స్ కళకళలాడింది.

## వీసం రామకృష్ణను సత్కరించిన వేంపాడు వైకాపా నాయకులు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణను మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినంపూడి సురేష్ రాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. సత్కరించిన వారిలో వేంపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## పీఆర్టియు పెదగుమ్ములూరులో సంక్రాంతి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ఎస్. రాయవరం, ప్రభాతవార్త




పీఆర్టియు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల పోస్టర్‌ను ఆర్జేడీ విజయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరు మోడల్ ప్రైమరీ స్కూల్‌లో జరగనుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం గ్రాండ్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పీఆర్టియు విశాఖ జిల్లా అధ్యక్షులు మద్దు శ్రీను గారు, అనకాపల్లి జిల్లా పీఆర్టియు అధ్యక్షులు గోపీనాథ్, ఇతర పీఆర్టియు నాయకులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు రూ.10,000 నగదు బహుమతులతో పాటు మెడల్స్ అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ విద్యా సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆర్జేడీ విజయ్ భాస్కర్ సూచించారు.

## నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కళకళలాడిన "సీరం" వ్యవసాయ క్షేత్రం

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహామూర్తి వ్యవసాయ క్షేత్రం కళకళ లాడింది. మండలం నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు అభిమానులతో సందడిగా కనిపించింది. తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు మూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

## నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నర్సీపట్నం,జనవరి 01,ప్రభాతవార్త



నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి, జనసేన పార్టీ ఆవిర్భావానికి ప్రతీకగా జనసేన జెండా రంగుల్లో కేక్ను కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పార్టీ శ్రేణులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత. నూతన సంవత్సరం ప్రజాసేవకు మరింత శక్తినివ్వాలన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేనను మరింత బలోపేతం చేస్తామన్నారు. యువత, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో కళకళలాడిన టిడిపి కార్యాలయం శుభాకాంక్షలు తెలిపిన "కొప్పిశెట్టి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కొప్పిశెట్టి వెంకటేష్ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుక లు బుధవారం నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు అనుబంధ సంఘాల నాయకులు లతోపాటు తరలివచ్చిన అభిమానులతో కళకళలాడింది. కొప్పిశెట్టి వెంకటేష్ నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబానికి క్షేమం కలగాలని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటికి చేరుకున్న వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు నాయకులకు వెంకటేష్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గానికి చెందిన అధికారులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## దాడి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా పప్పల చలపతిరావు జన్మదిన వేడుకలు

ఎలమంచిలి, జనవరి 1, ప్రభాతవార్త:



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు 80 వ జన్మదిన వేడుకలు జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. కార్యాలయంలో పప్పల చలపతిరావు తో కేక్ కట్ చేయించి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చలపతిరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దంస్ల వెంకటస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూనవరం మండలం నూతన ఎంపీడీవోగా ఆశీర్వాదం


కూనవరం, జనవరి 1, ప్రభాతవార్త



కూనవరం మండల పరిషత్ నూతన ఎంపీడీవోగా ఆశీర్వాదం గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈయన ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై ఇక్కడకు రావడం జరిగింది. ఇప్పటివరకు డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ రావడం జరిగింది.

## పోలవరం నూతన జిల్లా కేంద్రంలో వార్త క్యాలండరు ఆవిష్కరణ

రంపచోడవరం / రాజవొమ్మంగి, జనవరి 1, ప్రభాతవార్త





రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం పేరుతో నూతన ఏర్పడిన విషయం తెలిసిందే. నూతన సంవత్సర సందర్భంగా కొత్త జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్ర రిపోర్టర్ పద్మరాజు ఆధ్వర్యంలో వార్త నూతన 2026 సం. క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సొళ్ల బొజ్జిరెడ్డి, ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు రుక్మాంగద య్య, డిఎస్పీ సాయిప్రశాంత్, జిల్లా వైద్యాధికారి (ఎఫ్.ఏసి) డా. సరిత, క్యాలండర్ ను ఆవిష్కరణ చేసారు. నిజాలను నిర్భయంగా వ్రాస్తే వార్త జాతీయ పత్రిక సమాజంలో ప్రత్యేకంగా గుర్తింపు ఉందని పి. ఓ స్మరణ్ రాజ్ అన్నారు. క్షేత్రస్థాయి లో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి అధికారులు వివరణతో వార్త వ్రాయడం వల్ల అధికారులు, ప్రజలు లో పత్రికలు పట్ల విశ్వసనీయత మరింత పెరుగుతుందని పలువురు అన్నారు.



## లోతేరులో పోలీసు ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అరకులోయ జనవరి 1, ప్రభాతవార్త :



అరకులోయ మండలంలోని లోతేరు గ్రామంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు పోలీసు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయివి మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన లోతేరులో నూతన సంవత్సర వేడుకలను అరకులోయ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. గోపాలరావు గిరిజనుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, గ్రామంలోని గిరిజనులకు స్వీట్లు పంచిపెట్టారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ అన్ని విధాలుగా కలిసిరావాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని సబ్ ఇన్‌స్పెక్టర్ ఆకాంక్షించారు. కాగా పోలీస్ అధికారులు తమ గ్రామానికి వచ్చి, తమతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం పట్ల లోతేరు గ్రామ గిరిజనులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పోలీస్ శాఖ-ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత పెంచిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## పోలవరం జిల్లా వైద్యాధికారి (ఎఫ్ ఏ.సి) గా డా. సరిత

రాజవొమ్మంగి, జనవరి 1, ప్రభాతవార్త



రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంగా పోలవరం నూతన జిల్లా ప్రారంభమయిన విషయం తెలిసిందే. జిల్లా వైద్యాధికారి ( ఎఫ్. ఏ. సి )గా ప్రస్తుత అడిషినల్ డి. యం. అండ్ హెచ్ ఓ డా. సరిత ను విధులను నిర్వహిస్తున్నారు. గత ఏడాది అక్టోబరు నెలలో రంపచోడవరం డివిజన్ అడిషినల్ డి. యం. అండ్ హెచ్. ఓ గా డా. సరిత విధుల్లోకి చేరారు. నూతన జిల్లాలో గల 12 మండలాల్లో 29 ప్రభుత్వ ఆసుపత్రులు పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు డా. సరిత చూస్తున్నారు. 29 ఆసుపత్రుల్లో మూడు సి. హెచ్. సి లు, ఒక ఏరియా ఆసుపత్రి ఉంది.



## రహదారి నిబంధనలను విధిగా పాటించాలి

**- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి (కలెక్టరేట్), జనవరి 01, ప్రభాతవార్త



రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో తన కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాలను ప్రారంభించి, గోడ పత్రికలను, కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారిపై జాగ్రత్తగా వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చుని, జరుగుతున్న ప్రమాదాలలో 90 శాతం నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాలు జనవరి 01 నుంచి నుండి 31 వరకు జరుగుతాయని, ఈ నెల రోజుల పాటు రహదారి భద్రతా నియమాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన చోదకులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా కమిషనర్ జి. మనోహర్, మోటారు వాహన ఇన్స్పెక్టర్లు, సహాయ మోటారు వాహన ఇన్స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యకోటి వాహనం, హంస వాహనాలపై స్వామివారి తిరువీధి సేవలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలం లోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం రాపత్తు అధ్యయన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం ఉదయం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్యా పూజాది కార్యక్రమములు యధావిధిగా నిర్వహించిన తర్వాత స్వామివారి ఉత్సవ మూర్తులను పుణ్యకోటి వాహనము పైన, గోదాదేవి అమ్మవారిని పల్లకీలోను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద అంబరమే తన్నీరే శూరే అరం శెయ్యం 17వ పాశురముతో ప్రత్యేక నీరాజనములు, సమర్పించి తీర్థ గోష్టి భక్తులు అందరికీ ప్రసాద వినియోగము నిర్వహించారు. రాపత్తు అధ్యయన ఉత్సవాలలో భాగంగా మూడవరోజు రాత్రి అధ్యాపక స్వామి నాలాయిర దివ్య ప్రబంధ పారాయణ చేయుచుండగా హంస వాహనంపై స్వామివారి మాడ వీదులలో తిరువీధి సేవ నిర్వహించారు. శ్రీవైష్ణవ గోష్టి సభ్యులచే ఆలయంలో తిరువాయ్ మొజి, ఇయర్పా ద్రవిడ వేద ప్రబంధ పారాయణలు నిర్వహించారు. అనంతరం విశేష ప్రసాదని వేదనలు తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాద వినియోగము నిర్వహించారు.

## వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ఎస్. రాయవరం ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్.రాయ వరం మండలం అడ్డురోడ్డు ప్రాంతంలోని వైసీపీ క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులుకి నియోజకవర్గం లోని పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

## కమ్మని కలలకు ఆహ్వానం.. చక్కని చెలిమికి శ్రీకారం..!

**- ఘనంగా న్యూఇయర్ సంబరాలు.. రాజేంద్రపాలెంలో డాన్స్ పోటీలు**

కొయ్యూరు జనవరి 1, ప్రభాతవార్త



కమ్మని కలలకు ఆహ్వానం.. చక్కని చెలిమికి శ్రీకారం.. హ్యాపీ న్యూ ఇయర్.. అంటూ బుధవారం, గురువారం లలో నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా సాగాయి. 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2026 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ యువత పెద్ద ఎత్తున సెలెబ్రేషన్స్ చేసుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ, నచ్చిన రీతిలో సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఇంటి ముంగిట న్యూ ఇయర్ ఆహ్వానం పలుకుతూ వేసిన రంగవల్లికలు అందరినీ ఆకట్టుకున్నాయి. గురువారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు కళామందిరంలో స్థానిక సర్పంచ్ పీతా సింహాచలం నేతృత్వంలో డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన పీట హేమ,పాటి రాధిక, ఈరోజు వసంత్ లకు గడుతూరి శివకుమార్, దూరి అక్కయ్య, షేక్ హిమామ్ ల సహకారంతో సర్పంచ్ పీతా సింహాచలం ప్రైజ్ మనీ అందించారు. అలాగే స్థానిక వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ అందించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు షేక్ బషీర్ ఖాన్, కొట్టేటి భాస్కరరావు,కొర్రు పుల్లారావు, కాకర చిన్నారావు, చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సామూహిక వివాహాలు ధరకాస్తులు ఇవ్వండి..

రాజవొమ్మంగి, జనవరి 01, ప్రభాతవార్త



ఉచిత సామూహిక వివాహాలకు ధరకాస్తులు ఇవ్వాలని దాన ధర్మ చారిటబుల్ ట్రస్టు సభ్యులు తాము సూరిబాబు తెలియజేస్తున్నారు. దాన ధర్మ చారిటబుల్ ట్రస్టు వికాస తరంగణి అనుసంధానంతో వివాహనికి సిద్ధంగా ఉన్న నిరుపేద గిరిజనులకు ఉచితంగా హిందూ సాంప్రదాయ పద్ధతుల్లో 216 జంటలకు ఒకేసారి సామూహికంగా వివాహలను ధరకాస్తులు ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ధరకాస్తు పత్రాలను మండల తహసీల్దారు ఏ. సత్యనారాయణ చేతులు మీదుగా ప్రారంబించడం జరిగిందని దాన ధర్మ చారిటబుల్ ట్రస్టు సభ్యులు తాము సూరిబాబు తెలిపారు. ఉచిత వివాహ ధరకాస్తులు కావాల్సిన వారు 9492238605, 9490290520 ను సంప్రదించాలని సూరిబాబు వెల్లడించారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు ఏ. సత్యనారాయణ, తాము సూరిబాబు, ఈకా శ్రీను, బొరగా రామకృష్ణ, ఈకా నాగరాజు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ల ఆవిష్కరణ

కొయ్యూరు, జనవరి1 ప్రభాతవార్త



పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ(1) ఎల్. రాంబాబు చేతులు మీదుగా గురువారం పి ఆర్ టి యు 2026 సంవత్సర క్యాలెండర్ను పి ఆర్ టి యు ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ముందుగా 2026 నూతన సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. అటుపై ఎంఈఓ చేతుల మీదుగానే డైరీలు, క్యాలెండర్లు, పాకెట్ క్యాలెండర్స్ ను ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లాల కన్వీనర్ మరియు రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ డిజి నాద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేంపాటి తలుపులు, జనరల్ సెక్రెటరీ గోర పంతులు, గౌరవ అధ్యక్షులు కుంచె మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు లకే సురేష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు ఎస్ సుభద్రమ్మ , మహిళా ప్రధాన కార్యదర్శి కె. వాసంతి ,మండల కార్యదర్శులు ఈ. సతీష్, కే సత్తిబాబు, గోపాలకృష్ణ, ఎల్ శ్రీనివాస్, వై. నాయుడు బాబు, ఎల్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జే.కే ట్రస్ట్ చైర్మన్ రూ :3000. వితరణ..

చింతూరు జనవరి 1 ప్రభాతవార్త



మండలం లోని కుమ్మురు గ్రామానికి చెందిన మిడియం రత్తమ్మ అనే గిరిజన మహిళ అనారోగ్యంతో మృతి చెందినది. కుటుంబానికి పెద్ద మరణించటంతో ఆ కుటుంబానికి ఆసరాగా ఆర్థిక సాయాన్ని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే.కే.సి.ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ గురువారం కుటుం సభ్యులు మీడియం మహేష్ కు రూ 3000 అందజేశారు.ఈ కార్యక్రమంలో కుమ్ము రు గ్రామపెద్దలు అణిగి చంద్రయ్య,మార్కెట్ కమిటీ సభ్యులు పి.సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## యు టి. ఎఫ్ డైరీ. క్యాలండర్ ఆవిష్కరణ

రాజవొమ్మంగి, జనవరి 1, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం విద్యా వనరుల కేంద్రంలో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా యు. టి. ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోలగాని శ్రీను, కానెం శ్రీను అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారులు కారం సత్యనారాయణ దొర, తూము సూరయ్యరెడ్డి వారి చేతుల మీదుగా యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ అధ్యాపకదర్శిని ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, మండలంలో గల ప్రజాప్రతినిధులు, అధికారులను యు. టి. ఎఫ్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి యుటిఎఫ్ డైరీ క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. శ్రీను, కె. శ్రీను సహజ అధ్యక్షురాలు కోడూరి లోవరాజు, మహిళ కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, కార్యదర్సులు నీలాద్రి రాజబాబు, చిట్టిబాబు, రమేష్ , సతీష్, గణేష్, జిల్లా కౌన్సిలర్స్ మిరియాల సత్యవతి, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ దాసరి పైడిమల్లి, జిల్లా కౌన్సిలర్ మిరియాల రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు వనభాల రమణ , వారాత్రి రమేష్, సింగిరెడ్డి సత్యనారాయణ, సింగిరెడ్డి విజయ కుమారి, సాధనపల్లి సత్యనారాయణ, విద్యాశాఖ సి. ఆర్పీ లు శ్రీనివాస్, సతీష్, మంగరాజు, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..!

**- 10 లక్షలు ఆస్తి నష్టం - తక్షణ సహాయం అందజేసిన జె.కె.పి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్**

కూనవరం, జనవరి 1, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కూనవరంలో గురువారం రోజున విద్యుత్ షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమై సుమారు 10 లక్షల రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. స్థానికంగా నివాసం ఉంటున్న వేములపల్లి రామారావు పనుల మీద బయటకు వెళ్ళిన సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ తో ప్రమాదం సంభవించి ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులతో పాటు, నగదు, బట్టలు మొత్తం సర్వస్వం అగ్నికి ఆహుతి కావడంతో బాధిత కుటుంబం కట్టుబట్టలతో బయటపడ్డారు. అగ్నిమాపక శకటం వచ్చి మంటలను నివారించారు. సంఘటన తెలిసిన వెంటనే స్థానిక తహసిల్దార్ ధర్మేంద్ర, వీఆర్వో వెంకన్న సందర్శించి పంచనామా నిర్వహించారు.ఇదిలా ఉండగా అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన భాధిత కుటుంబాన్ని జె.కె.పి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ సందర్శించి తక్షణ సహాయం క్రింద 50 కిలోల బియ్యం, రూ. 5 వేల రూపాయలు నగదు అందజేశారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు యడవల్లి భాస్కర్, పొడియం అప్పారావు, చెలకాని ఉమ, స్థానికులు పాల్గొన్నారు.

## 5వ వార్డు నెకోలెన్ రెల్లివీధిలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్

సాలూరు జనవరి 1 ప్రభాతవార్త



సాలూరు పట్టణ 5వ వార్డులో నిర్మలమైన మేరీమాత దళ సభ్యుడు నిమ్మకాయల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ వేడుకలు నిర్వహించగా జనసేన నాయకుడు మాజీ కౌన్సిలర్ గుమ్మ.నాగార్జునచేతుల మీదుగా కేక్ కట్ చేసి వార్డ్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా అక్కడ యూత్ నాగార్జునకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతు 2026 కొత్త ఏడాది ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఏసుప్రభు ఇంకా నిర్మలమైన మేరీమాత ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. సాండి. ప్రసాద్, దేవి,సువర్ణమ్మ, సరోజని, కుమారి, మల్లిక, అలాగే యూత్ లీడర్స్ సంజు, ముఖేష్, తిలక్, జీవన్, ఆకాష్, మణిబాబు, వెంకట్రావు, సామన్న,నాగరాజు,వెంకటి పెద్దఎత్తున వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆచరించి చూపిస్తేనే అందరూ వింటారు.. అదే ప్రకృతి వ్యవసాయ విధానం

### రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.టి.బాబూరావు నాయుడు

గరుగుబిల్లి, జనవరి 01, ప్రభాతవార్త



తోటపల్లి జట్టుట్రస్ట్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన ప్రకృతి వ్యవసాయ క్షేత్ర స్థాయి కార్యకర్తలతో మమేకమవుతూ అనేక విషయాలను చర్చించారు. ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల పనితీరును సమీక్షించారు. రైతులతో ఏ విధంగా అనుసంధానం అవ్వాలి, ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా విస్తరణ చేయాలి, రైతుల ఆర్థిక అభివృద్ధికి ఏఏ మార్గాల అవలంబించాలి అనే విషయాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం మునుముందుకు సాగేందుకు కావలసిన విధానాలను తీర్మానం చేశారు. గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, మక్కువ, పాచిపెంట, సాలూరు మండలాల ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వారి పనితీరును పరిశీలించారు. వారి స్వీయ అనుభవాలను అడిగి లోటుపాట్లను తెలుసుకున్నారు. రైతులతో వారు మెలగే తీరును క్షేత్ర స్థాయిలో వివిధ పద్ధతులను, వారు అధ్యయనం చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ప్రహరాజ్, సిలబస్ కన్సల్టెంట్ టి.శివాజీ, రైతు సాధికార సంస్థ స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.దేవుళ్ళు, ఉత్తరాంధ్ర రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ జి.హేమసుందర్, ప్రకృతి వ్యవసాయ సాహిత్య రచయిత రౌతు వాసుదేవరావు, ఎన్. ఎఫ్.ఏలు. మాస్టర్ ట్రైనర్లు, మండల ఇంఛార్జులు, మోడల్ మేకర్స్, ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

బొబ్బిలి, జనవరి 1, ప్రభాతవార్త



ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు బొబ్బిలిలో ఘనంగా జరుపుకున్నారు గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు బొబ్బిలి కోటలో ఆర్‌వీఎస్ సుజయ్ కృష్ణ రంగారావు మాజీ మంత్రి. ప్రస్తుత శాసనసభ్యులు ఆర్‌వీఎస్ కే రంగారావు (బేబీ నాయన) కోటలో విశేష జన సందోహం మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. జిల్లా స్థాయి నాయకులతో పాటు నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు అన్నదమ్ములు ఇద్దరికీ తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్నప్ప నాయుడు. తన సోదరుడు ఎస్ వేణుగోపాల్ నాయుడు కు జిల్లాలో ఉన్న కార్యకర్తలు ఉద్యోగులు అభిమానులు పెద్ద స్థాయిలో అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ బాబు కూడా మున్సిపల్ సిబ్బంది ప్రజల శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన నాయకులతో నియోజకవర్గ ఇన్చార్జ్ అప్పలస్వామికి పార్టీ కార్యకర్తలు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు పట్టణంలో పలువురు ప్రముఖులు తూము భాస్కరరావు తూముల అమృతవల్లి. ఇంటి గోపాలరావు తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శ్రీభామారావుకు డి.ఎస్.పి భవ్య రెడ్డి. సీఐ కే సతీష్ కుమార్ కు ఎంపీడీవో రవికుమార్ కు తాసిల్దార్ శ్రీను కు తమ శాఖ అధికారులు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు కోటలోవివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దత్తిరాజేరు జనవరి 1 ప్రభాతవార్త



దత్తిరాజేరు మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు మండల పరిషత్ అధ్యక్షులు సింహాద్రి అప్పలనాయుడు కు జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరికి అధికారులు సచివాలయ ఉద్యోగస్తులు సర్పంచ్లు ఎంపిటిసిలు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై బొకేతోనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 కొత్త సంవత్సరంలో అడుగుపెట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలోని ఆరోగ్యంగాఉండాలని ప్రజా ప్రతినిధులకి విజయాలు కలగాలని అధికారులకు పదోన్నతులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

## వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బ్రహ్మకుమారిలు సత్కారం

గరివిడి జనవరి,1 ప్రభాతవార్త



మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు మధ్య విద్యావర్షమైన అంశాల పైన,వివిధ ఆటలోను నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గరివిడి ఓం శాంతి కేంద్ర బ్రహ్మ కుమార్ లత దుస్సాలు వతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. విద్యార్థుల ప్రతిభ ను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయని బ్రహ్మ కుమారి లత పేర్కొన్నారు. విద్యార్థులకు సత్కరించడం పట్ల పలువురు బ్రహ్మకుమారీలను అభినందించారు. కార్యక్రమంలో భోగాపురం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### డీసీఎంఎస్ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో విశేష జన సందోహం

శృంగవరపుకోట,జనవరి1,ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకలు ఎస్.కోటలో గురువారం ఘనంగా జరిగాయి. ముఖ్యంగా ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ క్యాంపు కార్యాలయం విశేష జన సందోహంతో నిండిపోయింది. జిల్లాతో పాటు ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గంలో యువనేత డీసీఎంఎస్ చైర్మన్ గొంపకృష్ణకు ముందునుండి ప్రజల మద్దతు అధికంగా ఉండటంతో ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అత్యధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పలువురు టీడీపీ సర్పంచ్,ఎంపీటీసీలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కళా సమక్షంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గరివిడి జనవరి1,ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యం,ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కళా తొలుత కార్యకర్తలు, నాయకులు, ప్రజానీకానికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గరివిడి టీడీపీ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే కళాకు నియోజకవర్గ దేశం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కుప్పిరెడ్డి త్రిమూర్తులు రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, మాజీ ఎంపిపి పైల బలరాం, టిడిపి నాయకులు ఎస్.సురేష్, రౌతు కామునాయుడు, తాడ్డి సన్యాసి నాయుడు, నియోజక వర్గం లోగల అధికారులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త సంవత్సరం వేళ సీనియర్ పెన్షనర్లకు సత్కారం

గరివిడి జనవరి,1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం వేళ గరివిడి పెన్షనర్ల సమావేశ భవనం లో సీనియర్ పెన్షనర్లు పి.వి.రమణ, కళ్యాణం పాపారావు, నడుపూరు సింహాచలంలకు ఘన సత్కారం జరిగింది. గరివిడి పెన్షనర్ల భవనం లో పెన్షనర్లు అంతా కలుసుకున్నారు. ఒకరికి ఒకరు ఆప్యాయంగా పలుకరించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీనియర్లును సత్కరించుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు యజ్జపురపు సత్యం,కార్యదర్శి బార్నాల మోహనరావు, మాజీ అధ్యక్షులు వివిఎస్ఎన్ ఎస్ రాజు దొంతాడ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, జనవరి1, ప్రభాతవార్త:



పురపాలక సంఘంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పురపాలక సంఘానికి సమకూర్చిన డంపర్ బిన్ (చెత్త తొట్టెలు) లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతో చక్కటి ఆరోగ్యం సొంతమవుతుందని దానిని గుర్తించి ప్రభుత్వం అనేక స్వచ్ఛత కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతని ఎమ్మెల్యే అన్నారు. చెత్తను ఐదు బయట పారేయకుండా చెత్త తొట్టెలో వేస్తే పురపాలకు సిబ్బంది వచ్చి దానిని డంపింగ్ యార్డుకు తరలిస్తారని అప్పుడు పరిసరాలు బాగుంటాయని అన్నారు. పురపాలక సంఘంలో చెత్త సేకరణ ఇతర పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పావని, పుర అధికారులు నాయకులు పాల్గొన్నారు.



## కొత్త సంవత్సరం వేళ విషాదం...ఒకరు మృతి

కొత్తవలస జనవరి 1, ప్రభాతవార్త

మండలంలో అర్ధనపాలెం వద్ద అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. కొత్తవలస మండలంలోని కొత్తసుంకరపాలెం గ్రామంనకు చెందిన జి.నాగేశ్వరావు (32) విశాఖపట్నంలోని ప్రైవేట్ కంపెనీలో డ్యూటీ ముగుంచుకొని ఇంటికి వస్తున్నాడు. గ్రామంనకు దగ్గరలో ఆరాధన పాలెం వద్ద లారీ డీ కొనడంతో నాగేశ్వరావ్ అక్కడకక్కడే మృత్తి చెందేడు.మృతినికి భార్య,పాప యున్నారు.. కొత్తవలస సిఐ షణ్ముకరరావు సిబ్బందితో అక్కడకు చేరుకొని వివరాలు చెకరించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు టెలిపారు.

## వైకాపా శ్రేణులు మధ్య ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గరివిడి జనవరి,1 ప్రభాతవార్త



గ్రరివిడి లోగల మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో వైకాపా శ్రేణులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కేకు కట్ చేసి వేడుకలను ఉత్సాహ వాతావరణంలో నిర్వహించి,కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. శాసన మండలి విపక్ష నేత బొత్స సత్య నారాయణ కుమార్తె, వైకాపా యువ నేత డా.బొత్స అనూష నేతృత్వంలో జరిగిన వేడుకల్లో నియోజకవర్గ వైకాపా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనూష ప్రజానీకానికి, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వర రావు,కోట్ల విశ్వేశ్వర రావు, సూర్యనారాయణ రాజు, సిరువూరి వెంకట రమణ రాజు, చాణక్య లక్ష్మీ, వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, ఇప్పిలి అనంత్, కొనిసి కృష్ణం నాయుడు, ముల్లు రాంబాబు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ,పొన్నాడ కుమార్ తదితర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, మీసాల విశ్వేశ్వర రావు, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యంలకు నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు, శుభాకాంక్షలు తెలిపారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో వెల్లువెత్తిన అభిమానం : మాజీ డిసీఎం

సాలూరు జనవరి 1 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో జనవరి ఫస్ట్ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజకదొరకు కొత్త సంవత్సరంలో శుభాకాంక్షలు తెలియజేయడాని నియోజకవర్గం నాయకులు, ప్రజలు, అభిమానులు, మహిళలు ఆయన నివాసం వద్ద వెల్లువెత్తారు. అందులో భాగంగా గురువారం ఉదయం అక్కడికి చేరుకుని మాజీ డిసీంకు బోకేలు అందజేసి అభిమానం చాటుకున్నారు.అలాగే ఆయన చేతులు మీదుగా కేక్ కట్ చేసి అందరికి కరచాలం చేస్తు న్యూ ఇయర్ విషెష్ తెలియజేసారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతు ఈ 2026 ఏడాది అందరికి మంచిజరగాలని ఆ భగవంతుడు చల్లగా చూడాలని కోరారు. అంతేకాకుండా తనపై ఇంతటి అభిమానం చూపించిన ప్రతీ ఒక్కరకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. వైస్ ఎంపీపీ రెడ్డి.సురేష్, బంకురు శ్రీను,దండి అనంతకుమారి, బలగ.రాధ తదితరులు పాల్గొన్నారు.

## పక్కింటి వ్యక్తి తిట్లు భరించలేక మహిళా ఆత్మహత్య

రామభద్రపురం,జనవరి 1 ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో గల కొట్టక్కి గ్రామంలో ఒక మహిళ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు రామభద్రపురం పోలీస్ వారు చెప్పియున్నారు నిన్నను (31132025 ) ఉదయం 10:00 గంటలకు గడ్డి మందు త్రాగి నట్టు మృతిరాలు భర్త బాలరాజు రిపోర్ట్ చేసినట్టు చెప్పిరి మృతురాలి ఇంటిపక్కనే వయసు ఎక్కువైనా వ్యక్తి రోజు దూర్బాషాలాడుట వలన మృతురాలు భరించలేక గడ్డి మందు తాగినట్టు చెప్పిరి మృతురాలి పేరు చొక్కాపు రవాణానమ్మ వైఫ్ అఫ్ బాలరాజు (32) కె. వెలమ భర్త వ్యవసాయకుడు, ఇద్దరు ఆడపిల్లలు ఈమె మనస్తపం చెంది గడ్డి మందు తాగగా భర్త సాలూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించిరి అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడం వలన విజయనగరం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించిరి అక్కడ చికిత్స పొందుతూ 112026 నఉదయం 9:గంటలకు మరణించింది కేసు నమోదు ఎస్ఐ వెలమల ప్రసాద్ రావు చేసి ధర్యాప్తు చేస్తన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కురుపాం, జనవరి1ప్రభాతవార్త



ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురంలో గల క్యాంపు కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ వేడుకలకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి ప్రజలు పోటెత్తడంతో క్యాంపు కార్యాలయం ఆవరణ ఉదయం ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు కార్యకర్తలు, అభిమానులు పోటీ పడ్డారు. పుష్పగుచ్ఛాలు, పుస్తకాలు, పెన్నులు అందజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. నూతన సంవత్సరంలో కురుపాం నియోజకవర్గ అభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సక్రమంగా అమలు చేస్తామని తెలిపారు.నూతన సంవత్సర వేడుకలు పండుగ వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఏంసి చైర్‌పర్సన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

పార్వతీపురం, జనవరి 1,ప్రభాతవార్త:



2026 నూతన సంవత్సర వేడుకలు మండలంలో నర్సిపురం గ్రామంలో స్థానిక ఏఎంసీ చైర్ పర్సన్ గొట్టాపు గౌరీ ఇంటి వద్ద అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరిపారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులందరూ ఈ ఏడాది సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ రైతులకు ఏఎంసీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ప్రభుత్వ సహకారం, స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర సహకారంతో ఏఎంసి నీ అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతులకు మంచి చేయడంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టాపు వెంకటరమణ, ఏఎంసి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మెరకముడిదాం, జనవరి 1,ప్రభాతవార్త:



2026 నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. పార్టీలకతీతంగా నాయకులు, అధికారులు మండల నాయకులని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గర్భాం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసి నాయుడ్ని, ఏంసి చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్ని, మండల అధ్యక్ష ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావును, మాజీ డిసిఎంస్ చైర్మన్ సిరివూరి రమణరాజును, అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావును, మండల స్థాయి అధికారులు,గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు మండల నాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకొని మండల నాయకులతో కలిపి ఫోటోలు దిగారు.

## మండల ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ గేదెల

లక్కవరపుకోట జనవరి 1 ప్రభాతవార్త



ఎల్ కోట మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎంపీపీ వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో ఎంపీపీ కేక్ కోసి వేడుకలు ప్రారంభించారు. ఎంపీడిఓ ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల అధికారులు ఎంపీపీకి పుష్ప గుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ వైస్ ఎంపీపీలు శ్రీను రాజు అవాల శ్యామల ఎంపీటీసీ లు యడ్ల కిషోర్ కుమార్ ఇతర ఎంపీటీసీ లు సర్పంచ్ లు ముఖ్య నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## జడ్పీలో ఘనంగా వేడుకలు

విజయనగరం, జనవరి 1, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకి పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ఎమ్మెల్యే కోళ్ల నివాసం వద్ద ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు.. తరలి వచ్చిన జన సందోహం

లక్కవరపుకోట జనవరి 1 ప్రభాతవార్త)



ఎల్ కోట మండల కేంద్రం లోని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నివాసం వద్ద గురువారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ నలు మూలల నుంచి నాయకులు కార్యకర్తలు అధికారులు అభిమానులు తరలి రాగా వారందరి సమక్షంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు కేక్ కట్ చేసి అందరికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కొత్త ఏడాది ప్రజలకు మంచి ఆరోగ్యం అభివృద్ధిని ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు పలువురికి చెందిన క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఇంటి పరిసర ప్రాంతాల్లో వాహనాలు ప్రజల రాక పోకలతో సందడి వాతావరణం నెలకొంది నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున కేకులు కట్ చేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

### ప్రజలు సుఖసంతోషాలతో వర్థిల్లాలి : మంత్రి "కొండపల్లి శ్రీనివాస్'

గజపతినగరం, జనవరి 1 (ప్రభాతవార్త)



2026 నూతన సంవత్సర వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక పైన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఈ ఏడాది సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ శాఖల అధికారులు,ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలాగే మాజీ మంత్రి జనసేన పిఏసి సభ్యురాలు పడాల అరుణ, మాజీ ఎమ్మెల్యే కే. ఏ.నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకృష్ణ లను ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు కొండపల్లి కొండలరావు, మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, రాపాక అచ్చమనాయుడు, కొండపల్లి భాస్కరరావు మాజీ మండలపార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మ నాయుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న మేరంగిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కురుపాం, జనవరి1 ప్రభాతవార్త



మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీ వాణి చిన్న మేరంగి కోట వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. గురువారం ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యేతో పాటు వైసిపి జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షతరాజ్‌లు కలసి కార్యకర్తలు అభిమానులు మధ్యకేక్ కట్ చేశారు. నియోజకవర్గలో గల ఐదు మండలాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా వైసీపీ నాయకులు కార్యకర్తలు అత్యధికంగా వచ్చి పుష్పగిచ్చాలు అందజేశారు వచ్చిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి,పరీక్షత్ రాజు తాము అన్ని వేళల ప్రజలు వెంటే ఉంటామని తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

భోగాపురం (ప్రభాత వార్త):




నూతన సంవత్సర సందర్భంగా భోగాపురం మండలంలో వైఎస్‌సిపి నాయకులు జరుపుకున్నారు. అందులో భాగంగా మండలంలో ఉప్పాడ పేట గ్రామంలో భోగాపురం మండలం వైసీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్య నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ఉన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు బారి సంఖ్యలో వచ్చి మండల కన్వీనర్‌తో మండల ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డికి, ఏ రావివలస సర్పంచ్ ఉప్పాడ శివ రెడ్డికి, సవరవిల్లి సర్పంచ్ ఉప్పాడ విజయ్ భాస్కర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారత ప్రభుత్వ రంగ సంస్థ

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఫూల్‌బాగ్ బ్రాంచ్ (825310), డోర్ నెం. 21-13-9/3

ఫూల్‌బాగ్ రోడ్డు, విజయనగరం-535003, విజయనగరం జిల్లా.

ఫోన్ : 08922-251106, Email: ubin0825310@unionbankofindia.bank.in

**డిమాండ్ నోటీసు** సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

1. టు :

ఋణగ్రహీతలు: 1. శ్రీ గుర్రాల శ్రీనివాసరావు S/o. జి వెంకటేశ్వరరావు, డోర్ నెం. 53-33-1, కె ఆర్ ఎం కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం(అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530013. 2. శ్రీ గుర్రాల వెంకటేశ్వరరావు S/o. జి లక్ష్మయ్య, డోర్ నెం. 53-33-1, కె ఆర్ ఎం కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530013.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3) తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 & 2 అయిన మీరు మా ఫూల్‌బాగ్ బ్రాంచ్ (825310) లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది 29.10.2025 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం. 1 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది. 14.11.2025 నాటికి రూ. 25,04,901.59/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ఒక్క రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.

పైన పేర్కొన్న ఖాతా/లలో నెంబర్ 1 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింద ఉన్నాయి:

| ఋణం స్వభావం | అకౌంట్ నెం | మొత్తం బకాయి (రూ.) | వర్తించని వడ్డీ (రూ.) | బ్యాంక్ విధించిన కాస్ట్/ఛార్జీలు. | మొత్తం బకాయిలు (రూ.) |
|---|---|---|---|---|---|
| హౌసింగ్ లోన్-HLPGN | 253130100013560 | రూ. 24,28,487.59 | రూ. 76,414.00 | 0.00 | రూ. 25,04,901.59 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ గుర్రాల శ్రీనివాసరావు, తేది:21.05.2018 న ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని యూనియన్ బ్యాంకువారికి ఈక్విటబుల్ తనఖా పెట్టడం జరిగింది.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

ప్రైమరీ సెక్యూరిటీ: షెడ్యూలు-ఎ: విజయనగరం జిల్లా, విజయనగరం యస్ఆర్ఓ, విజయనగరం మున్సిపాలిటీ, బిట్-2 ఫూల్‌బాగ్ రోడ్ అనగా విజయనగరం-పాలకొండ రోడ్డు కు పడమరవైపు, డోర్ నెం.12-15-1 లైన్, సర్వే నెం. 167 భాగంలో 2348 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: సీర కన్నంనాయుడు యొక్క ఆస్తి, దక్షిణం: రహదారి, పడమర: సీర గణపతి నాయుడు యొక్క ఆస్తి, ఉత్తరం: 40 అ॥ల రోడ్డు. మొత్తం 2348 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 31 చ॥గ॥లు.

షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ లో నిర్మించిన సాయికృపా ఎన్‌క్లేవ్ పేరున బిల్డింగ్ నందు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కారు పార్కింగ్ మరియు నాల్గువ అంతస్తులో ప్లింత్ ఏరియా 960 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని) తో ఆర్‌సిసి స్లాబ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-7 కలదు. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-8.

2. టు :

ఋణగ్రహీతలు: 1. శ్రీమతి సీతంశెట్టి సత్య కమల, భర్త: యస్. బాలాజీ, డోర్ నెం. 10-12-6/37, ఫ్లాట్ నెం. 213, రెడ్‌నామ్ గార్డెన్స్, జైలు రోడ్, సాయి టవర్స్-2, దాబాగార్డెన్స్, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530020 & ఫ్లాట్ నెం. ఎఫ్-12, మొదటి అంతస్తు, సాయికృప ఎన్‌క్లేవ్, డోర్ నెం. 12-15-1 లైన్, బిట్-2, ఫూల్‌బాగ్ రోడ్, విజయనగరం, ఎ.పి.-530020. 2. శ్రీ సీతంశెట్టి సంతోష్ సామ్రాట్, తండ్రి: యస్. బాలాజీ, డోర్ నెం. 10-12-6/37, ఫ్లాట్ నెం. 213, రెడ్‌నామ్ గార్డెన్స్, జైలు రోడ్, సాయి టవర్స్-2, దాబాగార్డెన్స్, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530020 & ఫ్లాట్ నెం. ఎఫ్-12, మొదటి అంతస్తు, సాయికృప ఎన్‌క్లేవ్, డోర్ నెం. 12-15-1 లైన్, బిట్-2, ఫూల్‌బాగ్ రోడ్, విజయనగరం, ఎ.పి.-530020. 3. శ్రీ. సీతంశెట్టి బాలాజీ, తండ్రి: యస్. తేజో రావు, డోర్ నెం. 10-12-6/37, ఫ్లాట్ నెం. 213, రెడ్‌నామ్ గార్డెన్స్, జైలు రోడ్, సాయి టవర్స్-2, దాబాగార్డెన్స్, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం, ఎ.పి.-530020 & ఫ్లాట్ నెం. ఎఫ్-12, మొదటి అంతస్తు, సాయికృప ఎన్‌క్లేవ్, డోర్ నెం. 12-15-1 లైన్, బిట్-2, ఫూల్‌బాగ్ రోడ్, విజయనగరం, ఎ.పి.-530020.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3) తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1, 2 & 3 అయిన మీరు మా ఫూల్‌బాగ్ బ్రాంచ్ (825310) లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది 10.11.2025 న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం. 1 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది. 10.12.2025 నాటికి రూ. 22,59,008.10/- (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది రూపాయలు మరియు పది పైసలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది.

పైన పేర్కొన్న ఖాతా/లలో నెంబర్ 1 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింద ఉన్నాయి:

| ఋణం స్వభావం | అకౌంట్ నెం | మొత్తం బకాయి (రూ.) | వర్తించని వడ్డీ (రూ.) | బ్యాంక్ విధించిన కాస్ట్/ఛార్జీలు | మొత్తం బకాయిలు (రూ.) |
|---|---|---|---|---|---|
| హౌసింగ్ లోన్- HLPGN | 253130100002175 | రూ. 21,99,844.12 | రూ. 59,163.98 | 0.00 | రూ. 22,59,008.10 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ సీతంశెట్టి బాలాజీ & శ్రీ సీతంశెట్టి సత్య కమల, తేది:19.12.2015న ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని యూనియన్ బ్యాంకువారికి ఈక్విటబుల్ తనఖా పెట్టడం జరిగింది.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

ప్రైమరీ సెక్యూరిటీ: షెడ్యూలు-ఎ: విజయనగరం జిల్లా, విజయనగరం యస్ఆర్ఓ, విజయనగరం మున్సిపాలిటీ, బిట్-2 ఫూల్‌బాగ్ రోడ్ అనగా విజయనగరం-పాలకొండ రోడ్డు కు పడమరవైపు, డోర్ నెం.12-15-1 లైన్, సర్వేనెం. 167 భాగంలో 2348 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: సీర కన్నంనాయుడు యొక్క ఆస్తి, దక్షిణం: రహదారి, పడమర: సీర గణపతి నాయుడు యొక్క ఆస్తి, ఉత్తరం: 40 అ॥ల రోడ్డు. మొత్తం 2348 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 33 చ॥గ॥లు.

షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ లో నిర్మించిన సాయి కృపా ఎన్‌క్లేవ్ పేరు గల బిల్డింగ్ నందు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కారు పార్కింగ్ మరియు మొదటి అంతస్తులో ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని) తో ఆర్‌సిసి స్లాబ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. ఎఫ్-12 కలదు. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: ఫ్లాట్ నెం. ఎఫ్-11, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన పైన పేర్కొన్న బకాయితో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్ధారించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది.

మీరు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 14.11.2025 & 10.12.2025, స్థలం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### అభిమానులతో కిక్కిరిసిన రాజపురం గ్రామం

**వీరఘట్టం, జనవరి 1 ప్రభాతవార్త**

మండలంలోని ఎం.రాజపురం గ్రామంలో పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆయన స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను కార్యకర్తలు, అభిమానులు, అధికారుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే అభిమానులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు విశేషంగా రావడంతో ఎం.రాజపురం గ్రామం జనసంద్రంగా మారింది. అయితే ముందుగానే కూటమి నాయకులు ఊహించి భారీగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. దీని కారణంగా ఎటువంటి తొక్కిసలాట లేకుండా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు వీలు పడింది. అయితే ముందుగానే ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని పోలీసులు ఊహించి వన్ వే ట్రాఫిక్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలోకి వెళ్లే వాహనాలు రాజపురం జంక్షన్ నుండి రాగా అక్కడ నుండి బయటికి వెళ్లే వాహనాలను కత్తుల కవిటి, రేగులపాడు గ్రామాల మీదుగా మెయిన్ రోడ్డుకు మళ్ళించారు. దీంతో ఎటువంటి ట్రాఫిక్ సమస్య లేకుండా వీలు పడింది. కార్యకర్తలు, కూటమి నాయకులు, మహిళలు, వివిధ శాఖల అధికారులు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారందరికీ భోజన సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు.

## ఐటీడీఏలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సీతంపేట, జనవరి 1 ప్రభాతవార్త**



నూతన సంవత్సర వేడుకలు గురువారం సీతంపేట ఐటిడిఏలో ఘనంగా జరుపుకున్నారు. పిఓ సూపర్ స్వప్నల్ జగన్నాధకు వివిధ శాఖలకు చెందిన అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ 2025లో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేశారని అదే రీతిలో 2026 సంవత్సరంలో కూడా ఐటీడీఏకు మంచి పేరు తీసుకొచ్చి పాలనాపరంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడి అన్న దొర, ఏపీవో చిన్నబాబు, పీహెచ్ఓ వెంకట గణేష్. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ పార్వతి, ఏవో సునీల్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ : తహసీల్దార్ కిరణ్‌కుమార్

**రణస్థలం, జనవరి 1 ప్రభాతవార్త :**



మండలంలోని భూముల రీ సర్వే జరిగిన 24 గ్రామాలకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు శుక్రవారం నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. రైతులు వారి వద్ద ఉన్న పాత పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ అధికారులకు అందజేసి కొత్త పుస్తకాలను పొందవచ్చునని ఆయన తెలిపారు. అలాగే కొత్త పట్టాదారు పాసుపుస్తకాల్లో రైతులకు సంబంధించిన భూముల వివరాలు తప్పుగా నమోదు అయినచో వాటిని సచివాలయం నందు దరఖాస్తు చేసుకొన్న యెడల కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. భూములకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్నచో తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి సేవలు పొందాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన గురునాథ్‌రెడ్డి

**రణస్థలం, జనవరి 1 ప్రభాతవార్త :**



ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును మండలంలోని బంటుపల్లి పంచాయతీ పరిధిలో గల నడుకుదిటిపాలెంలో ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై బీజేపీ మండల నాయకులు జీరు గురునాథ్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ చింపి వేయడంతో జనసైనికులు ఆగ్రహం

**కంచిలి, జనవరి 1 ప్రభాతవార్త:**



జాడుపూడి గ్రామంలో 2026వ నూతన సంవత్సరం సందర్భంగా జాడుపూడి జనసైనికులు సుమారుగా 40 మంది సభ్యులతో కూడిన ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి శివాలయం వెనుక సర్వీస్ రోడ్డు పక్కన డిసెంబర్ 31 రాత్రి 10 గంటలకి పెట్టడం జరిగింది. అయితే కొంతమంది సంఘ విద్రోహ శక్తులు 1వ తారీకు హేకువ జామున సుమారు 3 నుంచి 4 గంటల మధ్యన ఫ్లెక్సీ చింపి వేయడం జరిగింది. ఈ సంఘటన చూసిన జనసైనికులు కోపంతో రగిలిపోయి తీవ్ర ఆవేదానికి గురయ్యారు. వెంటనే ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజుకు తెలిపారు. రాజు నామమాత్రపు స్పందనతో జనసైనికులు నిరుత్సాహపడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకాడారు. దీంతో జనసైనికులు ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చి ఎలాగైనా సంఘ విద్రోహ శక్తులకి శిక్ష పడాలనే ఉద్దేశ్యంతో పత్రికల ద్వారా జరిగిన పైశాచిక దుస్థితిని సమాజానికి తెలియజేయాలని దీనిపై అధికారులు స్పందించాలని దృఢ సంకల్పంతో పత్రికల ముందు జనసైనికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఒకే పేజీలో రెండు భాషల్లో 2026 క్యాలెండర్

**కంచిలి, జనవరి 1 ప్రభాతవార్త**



ఒకే పేజీలో రెండు భాషలలో, రెండు విధాలుగా అంటే టేబుల్ క్యాలెండర్ ఇంగ్లీషులో, అరచేతిలో 2026 క్యాలెండర్‌ను తెలుగులో తయారు చేసిన గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ 2026 సంవత్సరపు కాలమానిని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.రాజేంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 12 నెలలకు సంబంధించిన ఈ క్యాలెండర్ ఒకే పేజీలో ప్రతి వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో ఉందని, నిరంతరం ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న మద్దు తిరుపతి రావు మాస్టర్ కృషి అభినందనీయమని అన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సమాజానికి మార్గదర్శి ఉపాధ్యాయుడు : ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

**కవిటి, జనవరి 1 (ప్రభాతవార్త):**



సమాజానికి మార్గదర్శిగా నిలిచేది ఉపాధ్యాయుడేనని ప్రభుత్వ విప్, ఇచ్చాపురం శాసనసభ సభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. గురువారం రామయ్యపుట్టుగ లోని తన క్యాంప్ కార్యాలయంలో, డీఎస్సీ-2018 నియామకం పొందిన ఒరియా ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో రూపొందించిన అపోటా నూతన సంవత్సర వార్షిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. సమాజంలో ఎంత గొప్ప స్థాయిలో ఉన్న వారైనా ఉపాధ్యాయుల వద్ద విద్యను అభ్యసించిన వారేనని ఆయన తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, వాటికి ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందిస్తే విద్యాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఒరియా డీఐ దుర్గాప్రసాద్ చౌదరి, అపోటా రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ పాడి, ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలై, ఇచ్చాపురం బాపూజీ పాటగర్ అధ్యక్షుడు రఘునాథ్ గౌడ్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కవిటి, జనవరి 1 (ప్రభాతవార్త)**



మండలవ్యాప్తంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రామయ్య పుట్టుగ గ్రామంలో ఉన్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు డా.బెందాళం అశోక్ క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. వేలాదిమంది అభిమానులు, పార్టీ నాయకులు, అధికారులు హాజరై నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బల్లిపుట్టుగ గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ విజయ సాయిరాజ్ క్యాంప్ కార్యాలయంలో, కొత్తపుట్టుగ గ్రామంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇదే విధంగా శిలగాం గ్రామంలో ఎంపీపీ కడియాల పద్మప్రకాశ్ స్వగ్రామంలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు

**పాతపట్నం, జనవరి 1 ప్రభాతవార్త:**



ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు స్థానిక బీజేపీ క్యాంపు కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకల్లో గురువారం పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం 8 గంటల నుండి భారీ సంఖ్యలో పెద్ద ఎత్తున చేరుకొని సిరిపురం తేజేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, బీజేపీ శ్రేణులకు, కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ సలాన శరత్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, పడాల షణ్ముఖరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**పాతపట్నం, జనవరి 1 ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి శుభాకాంక్షలు తెలియ జేయుటకు అభిమానులు, ప్రజలు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు పోటెత్తారు. అందరి మధ్యలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు 2026 నూతన సంవత్సర వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించి గజమాలలతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు, అభిమాను లకు, అధికారులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరంలో అందరికీ కలిసి రావాలని సుఖసంతోషాలు ప్రజల జీవితాల్లో నెలకొనాలని ఆకాంక్షించారు.

## నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**పాతపట్నం, జనవరి 1 ప్రభాతవార్త:**



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి శుభాకాంక్షలు తెలియ జేయుటకు అభిమానులు, ప్రజలు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పోటెత్తారు. అందరి మధ్యలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు 2026 నూతన సంవత్సర వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్చాలు, సాలువాలతో సన్మానించి గజమాలలతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు, అభిమానులకు, అధికారులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరంలో అందరికీ కలిసి రావాలని సుఖసంతోషాలు ప్రజల జీవితాల్లో నెలకొనాలని ఆకాంక్షించారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

**ఇచ్ఛాపురం, జనవరి 1 ప్రభాతవార్త:**

కాన్ఫడేరేషన్ ఆఫ్ లైసెన్స్ ఇంజనీర్స్ సర్వేయర్స్ అండ్ ఆర్కిటెక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం పురపాలక సంఘం కమిషనర్ నల్లి రమేష్ నూతన సంవత్సర 2026 డైరీని ఆవిష్కరించారు. సెల్సా జోన్1 జోనల్ కో ఆర్డినేటర్ వేదుల సంతోష్ కుమార్, మున్సిపల్ ఏఈ కిషోర్ కుమార్, ఇన్‌చార్జ్ టిపిబివో చంటి మరియు పట్టణ ప్రణాళిక సెక్రటరీ లలిత్ కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే 'కూన'కు జనాల తాకిడి

**ఆముదాలవలస, జనవరి 1 (ప్రభాతవార్త)**



ఆముదాలవలస ఎమ్మెల్యే పియుసి చైర్మన్, కూన రవి కుమార్ కార్యాలయం వద్ద గురువారం నూతన సంవత్సర వేడుకలకు శుభాకాంక్షలు తెలపడానికి నియోజకవర్గంలో ప్రజలతో పాటు, జిల్లాలో ఉన్న ప్రజలందరితోపాటు ఇతర జిల్లాలో ఉన్న కార్యకర్తలు, అభిమానులు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేయడానికి ప్రజలు రావడంతో పట్టణంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. టిడిపి కార్యకర్తలు వన్ వే జంక్షన్ నుంచి ప్రజలు క్యూ లైన్‌లో ఉండడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు తగిన ఏర్పాట్లు చేయడంతో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే రవికుమార్‌కు శుభాకాంక్షలు పలువురు నేతలు తెలియజేశారు. ఎమ్మెల్యే రవికుమార్‌తో పాటు భార్య మాజీ ఎంపీపీ కూన ప్రమీలకు పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు నియోజవర్గంలో వైకాపా నాయకులు, పలువురు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి ఇంటి వద్ద నియోజవర్గం సంబంధించిన కాంగ్రెస్ కార్యకర్తలు, బొడ్డేపల్లి అభిమానులు ఆమె నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ తన కార్యాలయం వద్ద నియోజకవర్గంలో ఉన్న వైకాపా కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు, వచ్చి చింతాడ రవికుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు తన కార్యాలయం వద్ద వైకాపా అభిమానులు, కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న ప్రజలు వచ్చి కోట గోవిందరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ నివాసం వద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది, పట్టణంలో ఉన్న ప్రజలు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత తొగరం గ్రామంలో జిల్లాలో ఉన్న టిడిపి కార్యకర్తలు, అభిమానులు వచ్చి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహనరావు తన కార్యాలయం వద్ద జనసేన నాయకులు, నియోజవర్గం పవన్ కళ్యాణ్ అభిమానులు, కార్యకర్తలు వచ్చి రామ్మోహన్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైకాపా మండల పార్టీ నాయకుడు, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి తోగారం గ్రామంలో పలువురు నేతలు, కార్యకర్తలు, వైకాపాయ అభిమానులు, అధికారులు, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**ఇచ్ఛాపురం, జనవరి 1 ప్రభాతవార్త**

మున్సిపాలిటీలో సురంగి రాజా మైదానం ఎదురుగా వైఎస్ఆర్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ ఆఫీస్‌లో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు అభిమానులు మధ్య కేక్ కట్ చేసిన వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి(పార్లమెంట్) మరియు సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డికి తినిపించారు. నియోజకవర్గంలోని కార్యకర్తలకు అభిమానులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గం యువజన అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్ ఎంపీపీలు జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్‌లు, ఎంపీటీసీ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ విక్రాంత్ ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**వీరఘట్టం, జనవరి 1 ప్రభాతవార్త**



ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఇంట నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. విక్రాంత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాలకొండలోని ఆయన స్వగృహానికి రావడంతో ఆ ప్రాంతమంతా జనాలతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచే పోటీపడి ఆయన అనుచరులు తరలి రావడంతో ఎక్కడ ఎటువంటి తొక్కిసలాటలు జరగకుండా పార్టీ అభిమానులు ముందుగానే ఊహించి ఏర్పాట్లు చేశారు. పాతపట్నం, పాలకొండ, రాజాం నియోజకవర్గాల నుండి వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు, మహిళలు వివిధ శాఖల అధికారులు భారీగా తరలివచ్చి ఎమ్మెల్సీ విక్రాంత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలవలస ధవలేశ్వరరావు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు.

## హైదరాబాద్‌లో ఓండ్రుజోలు గ్రామీయుల ఆత్మీయ సమ్మేళనం



**కొత్తూరు, జనవరి 1 (ప్రభాతవార్త)**

పొట్టకూటి కోసం, ఉద్యోగ రీత్యా నగరానికి వచ్చిన ఓండ్రుజోలు గ్రామానికి చెందిన వారిని ఒక్క వేదికపైకి తీసుకువచ్చి, స్వగ్రామ వాతావరణం కలిగించడంలో విజయవంతమైన కార్యక్రమం నగరంలో జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రముఖ సామాజికవేత్త, ఎంపీహెచ్ డెవలపర్స్ అధినేత, టీడీపీ యువ నాయకుడు భామిడి రాజు శ్రీకారం చుట్టారు. దీర్ఘకాలం తర్వాత ఓండ్రుజోలు గ్రామస్తులంతా ఒకచోట కలిసిన ఈ వేడుక ఉత్సాహంగా సాగింది. గ్రామ ప్రజల మధ్య ఐక్యతను ప్రోత్సహించేందుకు భామిడి రాజు తీసుకున్న ఈ చొరవను పాల్గొన్న వారంతా ప్రశంసించారు. ఈ సందర్భంగా భామిడి రాజు మాట్లాడుతూ, మనం ఎక్కడ ఉన్నా సొంత ఊరు, సొంత మనుషులను మరిచిపోకూడదు. కష్టసుఖాల్లో ఒకరికొకరం తోడుగా ఉంటూ గ్రామంతో అనుబంధాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కొత్త సంవత్సరం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ ఐక్యతకు భామిడి రాజు చేస్తున్న కృషిని గ్రామస్తులు అభినందించారు.

## కేంద్ర, రాష్ట్ర మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**పాతపట్నం, జనవరి 1 ప్రభాతవార్త**



కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడుని వారి స్వగ్రామమైన నిమ్మాడలో గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలియజేశారు.

# శ్రీకాకుళం వార్త



## మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**ఆమదాలవలస, జనవరి 1,ప్రభాతవార్త**

ఆమదాలవలస మున్సిపాల్టీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, 13వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ తమ్మినేని విద్యాసాగర్ దంపతులు నూతన సంవత్సరం సందర్భంగా దుస్తులను పంపిణీ చేశారు. ప్రతీ ఏడాది సంక్రాంతి సందర్భంగా దుస్తులను కార్మికులకు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ఏడాది కార్మికులందరికీ ఈ దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతీ రోజూ పరిశుభ్రతకు కృషి చేస్తున్న కార్మికులను ఆదుకోవడం బాధ్యతగా గుర్తించాలన్నారు. వార్డుల్లో పారిశుధ్య మెరుగుకు శ్రమిస్తున్న కార్మికులకు తగిన దుస్తులు పంపిణీ చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు.

## ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షల వెల్లువ

**రణస్థలం, జనవరి 1 ప్రభాతవార్త**



నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కోష్ఠ శ్రీ కృష్ణ మందిరం సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, బంటుపల్లి పంచాయతీ పరిధిలో గల నడుకుదిటి పాలెంలో తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావులకు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు.

## డైరెక్టర్ రాముకు శుభాకాంక్షలు తెలిపిన రజక సంఘం



**రణస్థలం, జనవరి 1 ప్రభాతవార్త**

రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రామును మండల కేంద్రంలోని ఆయన నివాసం వద్ద రజక సంఘం సభ్యులు గురువారం కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ట అప్పలనాయుడు గొర్లె. ఈశ్వరరావు. కోరాడ. రమణ కరగాన దుర్గారావు, జోగ సత్యం, సోపేటి రామారావు, దమరసింగి సినిమా మహాలక్ష్ము, శీల సురేష్ విజయనగరం రజక సంఘం నాయకులు కెల్లా సత్యం, తమాడ అచ్చన్న, ఎలూదుటి నాగరాజు సలాది అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుల ఇంట నూతన సంవత్సర సందడి

**వీరఘట్టం, జనవరి 1 ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగా ఆయా నాయకుల ఇంట అభిమానులు సందడి చేశారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, ఆయన సతీమణి తోటపల్లి ప్రాజెక్టు చైర్మన్ పొదిలాపు విజయ రమణి, ఆయన సోదరి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు కె.లలిత కుమారి స్వగృహం కంబరలోను, వీరఘట్టం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్ స్వగృహం కొట్టుగుమడలోను నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వారికి కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, అభిమానులు విచ్చేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం

**కవిటి, జనవరి 1 ప్రభాతవార్త:**



మండలంలోని తొత్తిడిపుట్టుగ గ్రామానికి చెందిన నిరుపేదలైన పొడియ జమున కుటుంబానికి కుసుంపురం మాతృమూర్తి యువజన సేవా సంఘం అండగా నిలిచింది. పండగ పూట ఆ కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించింది. సంఘం గౌరవ సభ్యులు బత్తిని గోపాలరావు (ఎన్ఆర్ఐ) నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మోహన్, చలపతి, ప్రదీప్, రమేష్, బలక శ్రీను మాస్టర్, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## నిజాలు నిర్భయంగా రాసే పత్రిక 'వార్త'

### -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అశోక్ బాబు, చైర్పర్సన్ విజయ సాయిరాజ్



**కంచిలి, జనవరి 1 ప్రభాతవార్త**

నేటి సమాజంలో నిజాలను నిర్భయంగా రాసే పత్రిక వార్తాపత్రిక అని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు, వైయస్సార్ పార్టీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఇన్‌చార్జ్ పిరియా విజయ సాయి రాజ్ అన్నారు. గురువారం 2026 వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వార్తాపత్రిక ప్రచురించే సమాచారాలు ప్రజలకు చాలా ఆకట్టుకుంటాయని, పార్టీలకతీతంగా వార్తలు ప్రచురిస్తారని అన్నారు. ప్రస్తుతం సమాజంలో సోషల్ మీడియా స్పీడుగా ఉన్నప్పటికీ వార్తాపత్రిక మాత్రం ఆదరణ తగ్గడం లేదని అన్నారు. ప్రతిరోజు ఉదయం స్పష్టమైన సమాచారం కావాలంటే వార్తాపత్రికలు మాత్రమే చదవాలని అన్నారు. ప్రియా సాయిరాజ్, ఇప్పిలి కృష్ణారావు, మాదిన రామారావు తెలుగుదేశం, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన సంద్రమైన నిమ్మాడ

### మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్

**కోటబొమ్మాళి, జనవరి 1, ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పాడిపరిశ్రమ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర విమానాయ శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుల స్వగ్రామమైన నిమ్మాడలో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా జనసంద్రమైంది. ఉదయం 5 గంటల నుండే దేశం కార్యకర్తలు, నేతలు, అభిమానులు, అధికారులు మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. నిమ్మాడ వీది పోడవున ఉదయం నుండి సాయంత్రం 2 గంటల వరకు ప్రజలు బారులు తీరారు. వారిద్దరికి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన కుటుంబసభ్యులు కింజరాపు హరివరప్రసాద్‌తో కలిసి ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్‌ను కట్ చేసారు. కాగా మంత్రులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ ఆహ్మద్‌ఖాన్, శ్రీకాకుళం, టెక్కలి ఆర్‌డీవోలు సాయిప్రత్యుష, కృష్ణమూర్తి నిమ్మాడలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాకుళం, పలాస, ఇచ్ఛాపురం, పాతపట్నం శాసనసభ్యులు గొండు శంకర్, గౌతు శిరీష, బెందాళం అశోక్, మామిడి గోవిందరావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివసనాయుడు తదితరులు మంత్రులకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పిలుపు మేరకు బొకేలు, శాలువాల స్థానంలో నోటు పుస్తకాలు కొనుగోలు చేసి పేదల పిల్లలకు చేయూత ఇచ్చేలా కార్యకర్తలు అభిమానులు ముందుకు వచ్చారు. వారి చొరవను రాష్ట్ర మంత్రి అచ్చెన్న, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. జిల్లా ప్రగతికి అన్ని వేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న తెలిపారు. జిల్లాను అభివృద్ధి పదంలో తీసుకు వెళ్లేందుకు తమ కృషి చేస్తానని అన్నారు. విద్య వైద్య ఉపాధి రంగాలకు తొలి ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు వెల్లడిరచారు. అలాగే రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్‌లకు పలువురు టీడీపీ నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్‌కు మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తహసీల్ధార్ అప్పలరాజుకు వీఆర్వోలు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఆయా పంచాయతీ సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ఆయా గ్రామాల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైకాపా కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**పాతపట్నం, జనవరి 1 ప్రభాతవార్త:**



స్థానిక వైకాపా కార్యాలయంలో వైయస్సార్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున రెడ్డి శాంతికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు విచ్చేశారు. పార్టీ శ్రేణులు, అభిమానులు సమక్షంలో ఆమె కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. 2026 నూతన సంవత్సరంలో పార్టీ శ్రేణులకు, నియోజకవర్గ ప్రజలకు అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు.



## విశాఖ ఉక్కు పరిరక్షణకు కృషి చేయాలి

గాజువాక,జనవరి 1,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ గృహంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు పూర్తైన సందర్భంగా మాధవ్ నాయకత్వాన్ని ప్రశంసించారు. సారథ్యం యాత్ర, అటల్-మోదీ సువరిపాలన బస్సు యాత్రలతో పాటు వివిధ కార్యక్రమాల ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు కృషి చేయాలని మాధవ్‌ను విజ్ఞప్తి చేశారు. ఉక్కు కార్మికులు, అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

## అభివృద్ధి....సంక్షేమం తెదేపాతోనే సాధ్యం

గాజువాక,జనవరి 1,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా గాజువాక నియోజకవర్గం 71వ వార్డులో పెన్షన్ల పంపిణీ చేపట్టారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ రాజాన రామారావు మాట్లాడుతూ అభివృద్ధి.. సంక్షేమం తెదేపాతోనే సాధ్యం అని అన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాప్ రావు శ్రీనివాస రావు, వార్డ్ సీనియర్ నాయకులు, జనసేన ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళ ఇంట నూతన సంవత్సర సందడి

గాజువాక,జనవరి 1,ప్రభాతవార్త



నూతన సంవత్సరం సందర్భంగా సీతమ్మధార మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్ళ విజయప్రసాద్ నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ పరిశీలకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణబాబు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

### పేద విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

గాజువాక,జనవరి 1,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గణబాబు నివాసంలో నూతన సంవత్సర సందర్భంగా శుక్రవారం మర్యాదపూర్వక భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు రామ్మోహన్ నాయుడు గణబాబును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత ఉమ్మడి కూటమి కోఆర్డినేటర్ విశ్వనాధుల దినకర్, హరి సూరిలతో పాటు యువత పాల్గొన్నారు.

## విశాఖ రేంజ్ ఐజీగా బాధ్యతలు చేపట్టిన గోపినాథ్ జట్టి

### పదోన్నతి అనంతరం బాధ్యతల స్వీకారం - శుభాకాంక్షలు తెలిపిన రేంజ్ ఎస్పీలు -రేంజ్ పోలీసు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖపట్నం రేంజ్ డీఐజీగా విధులు నిర్వహిస్తున్న గోపినాథ్ జట్టి పదోన్నతిపై గురువారం ఇక్కడ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుగా బాధ్యతలు స్వీకరించారు. రేంజ్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన పోలీసు అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీలు**

ఐజీగా బాధ్యతలు చేపట్టిన గోపినాథ్ జట్టిని రేంజ్ పరిధిలోని వివిధ జిల్లాల ఎస్పీలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఐజీకి పూల మొక్కలను అందజేసి నూతన సంవత్సర, పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తుహిన్ సిన్హా (అనకాపల్లి జిల్లా ఎస్పీ), అమిత్ బర్దర్ (అల్లూరి సీతారామరాజు జిల్లా), కె.వి.మహేశ్వర్ రెడ్డి (శ్రీకాకుళం జిల్లా), ఎస్.వి.మాధవరెడ్డి (మన్యం పార్వతీపురం జిల్లా), ఎ.ఆర్.దామోదర్ (విజయనగరం జిల్లా) రేంజ్ పరిధిలోని డీఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. అనంతరం ఐజీ రేంజ్ పోలీసు కార్యాలయంలో కేక్ కట్ చేసి సిబ్బంది మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది, క్యాంపు కార్యాలయ సిబ్బంది, ఇతర శాఖల ప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఐజీ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి, నూతన సంవత్సరంలో రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఐజీ గోపినాథ్ జట్టి మాట్లాడుతూ రేంజ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు పెద్దపీట వేస్తామని, పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## జర్నలిస్టులు ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి కృషి చేయాలి : పీ.ఎం.పాలెం సీఐ గేదెల బాలకృష్ణ

### సమాజ జాగృతంలో జర్నలిస్టులు కీలకం: పీఎంపాలెం ఎస్సై రాము జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి -సీనియర్ పాత్రికేయులు పిళ్లా విజయ్ కుమార్, చిరికి సత్యనారాయణ, కంటి విజయ్ కుమార్, మానం శ్రీనివాసరావు జర్నలిస్టుల ఆరోగ్యంపై ఎస్పీఆర్డబ్ల్యూఏ దృష్టి :స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ ఎస్పీఆర్డబ్ల్యూఏ మధురవాడ యూనిట్ సభ్యులకు డైరీలు, స్వీట్లు పంపిణీ


(విశాఖ క్రైమ్ - (ప్రభాతవార్త)



జర్నలిజం వృత్తి పవిత్రమైనదని, సేవా రంగానికి సంబంధించినదని ప్రజలను మేల్కొల్పే కథనాలను ప్రచురించాలని ప్రజలను పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గేదెల బాలకృష్ణ సూచించారు. బుధవారం ఇందులో భాగంగా మధురవాడలోని మా మీడియా హాల్‌లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మధురవాడ యూనిట్ సభ్యులకు డైరీలు, స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా సిఐ బాలకృష్ణ హాజరై ప్రసంగించారు. ఆరోగ్యకరమైన సమాజానికి ప్రజలకు ఉపయోగపడే అనేక అంశాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పీఎంపాలెం ఎస్ఐ రాము మాట్లాడుతూ సమాజాన్ని జాగృతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని అన్నారు. సీనియర్ పత్రికేయులు సీనియర్ పాత్రికేయులు పిళ్లా విజయ్ కుమార్, చిరికి సత్యనారాయణ, కంటి విజయ్‌కుమార్, మానం శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ జర్నలిస్టులు ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజానికి ఆరోగ్యకరమైన వార్తలు అందించ గలుగుతారని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్యం పై ఎస్పీఆర్డబ్ల్యూఏ దృష్టి సారించిందని అన్నారు. నిత్యం వార్తా సేకరణలో జర్నలిస్టులు ఒత్తిడి లోనై అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. కావున ఎస్పీఆర్డబ్ల్యూఏ వైద్యులతో సంప్రదింపు లు జరిపిందని, రానున్న మూడు నెలల్లో అసోసియేషన్ సభ్యులకు వైద్య పరీక్షలు, చికిత్సలు జరిపించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా అసోసియేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పీఎంపాలెం సీఐ బాలకృష్ణ, ఎస్సై రాముల చేతుల మీదుగా మధురవాడ యూనిట్ సభ్యులకు డైరీలు, స్వీట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ తరపున అతిథులను దుస్సాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, పలువురు సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## విశాఖలో నాకాబంది 83 ముఖ్య కూడళ్ల వద్ద తనిఖీలు..పలు కేసులు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు బుధవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు దృష్టిలో ఉంచుకొని నగరంలోని అన్ని ముఖ్యమైన కూడళ్ల వద్ద నాఖా బంధి, వాహన తనిఖీలు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల లో ఎటువంటి ఆపశ్రతులు జరుగకుండా ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు నిర్వహించడం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనం నడపడం, నిరక్ష ్యంగా డ్రైవింగ్,అధిక లోడ్ ఉన్న వాహనాలు, వాహన రికార్డుల పరిశీలన, ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు కట్టడికి, ముమ్మర తనిఖీలను నిర్వహించారు. మీ.83 ముఖ్య కూడళ్లలో జరిగిన ఈ తనిఖీలలో మొత్తం 2721 వాహనాలు తనిఖీ చేశారు. 99 బహిరంగ మద్యపానం కేసులు, 644 మోటార్ వెహికల్ కేసులు నమోదు చేశారు.2 వాహనాలను సీజ్ చేశారు. తనిఖీలలో హెల్మెట్లు లేని 506 ద్విచక్రవాహనదారులపై, 1 సక్రమంగా లేని నంబర్ ప్లేట్ గల వాహనాలపై, 34 ట్రిబుల్ రైడింగ్‌లపై, 257 డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై, ఇతర 103 మోటార్ వెహికల్ కేసులు నమోదు చేశారు.

## గాజువాక నూతన జోనల్ కార్యాలయం ప్రారంభం



గాజువాక,డిసెంబర్ 1,ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా గాజువాక నూతన జోనల్ కార్యాలయాన్ని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. జీవీఎంసీ కమిషనర్, కూటమి నాయకులు కరణం రెడ్డి, నరసింగరావు, కోన తాతారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాను మొత్తం 10 జోన్లుగా విభజించి, జనవరి 1వ తేదీ నుంచి అన్ని జోనల్ కార్యాలయాలను ప్రారంభించినట్లు తెలిపారు. గాజువాక పరిధిలోని 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 86 వార్డులను కలిపి గాజువాక జోన్‌గా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 77, 78, 79, 85 వార్డులతో అగనంపూడి జోన్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పునర్వ్యవస్థీకరణతో ప్రజలకు సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందించగలమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏ.జే. స్టాలిన్, రాజాన రామారావు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ శేషాద్రి, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గాజువాక,జనవరి 1,ప్రభాతవార్త



పాత కర్నవానిపాలెం బీజేపీ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ముద్రించిన నూతన సంవత్సర డైరీలు, పెన్నులను పార్టీ నాయకులకు అందజేశారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, విశాఖ నార్త్ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పరశురాం రాజును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశామని కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు శశిధరన్ పిల్లై, గూటూరు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను ప్రమాద రహిత జిల్లాగా మార్చాలి

మాధవధార,జనవరి 1,ప్రభాతవార్త



జనవరి 01 జాతీయ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం 2026లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ చేతులు మీదుగా జాతీయ రహదారి భద్రత కరపత్రం విడుదల చేశారు. ప్రమాదాలు జరగకుండా విశాఖ జిల్లాను ప్రమాదరహిత జిల్లాగా మార్చేలా రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉప రవాణా కమీషనర్ ఆర్‌సిహెచ్ శ్రీనివాస్‌తో కలిసి పలు విషయాలు చర్చించారు. రోడ్ మార్కింగ్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాలకు ఆదేశించారు. వాహన కాలుష్యం నివారణకై చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణతో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన అనే పిలుపుతో ప్రజలలో రోడ్ సేఫ్టీ మీద అవగాహన పెంచాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు, పాదాచారులకు, స్కూలు పిల్లలకు భద్రత కల్పించాలని సూచించారు. పోలీస్ శాఖ, రవాణాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తూ, రహదారి నియమ నిబంధనలు ఉల్లంఘించిన డ్రైవర్, లైసెన్స్‌ను మూడు నెలలపాటు సస్పెన్షన్ చేయాలనీ సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నెల రోజులపాటు రోడ్డు భద్రత కార్యక్రమాలను అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించాలన్నారు.

## అప్పన్న అలంకరణలు అపురూపం

### సింహాద్రినాథుడు అత్యంత మహిమాన్వితుడు -క్యాలెండర్ ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

విశాఖపట్నం,జనవరి 1,ప్రభాతవార్త



ప్రపంచంలోనే వరాహ నారసింహ అవతారాలతో కూడిన సింహాద్రినాథుడు అత్యంత మహిమాన్వితు డని ఏపీ బీజేపీ చీఫ్ పివిఎన్ మాధవ్ అన్నారు.. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు.. ప్రత్యేక ఆహ్వానితులు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబుప్రతి ఏటా మాదిరిగానే రూపకల్పన చేసిన వార్షిక 2026 క్యాలెండర్‌ను నూతన సంవత్సరం పురస్కరించుకొని గురువారం మాధవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మద్దిలపాలెంలోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాధవ్ మాట్లాడుతూ ఏడాది పొడవునా దేవస్థానంలో జరిగే ఉత్సవాలు వాటి అలంకరణలు క్యాలెండర్‌లో పొందుపరచడం అభినందనీయమన్నారు. ఇటువంటి క్యాలెండర్‌ల వల్ల ప్రజల్లో మరింత ఆధ్యాత్మిక భక్తి భావం పెరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ నిత్యం స్వామిని ఈ ఫోటోలు ద్వారా ఆరాధించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు సింహాద్రినాథుడు ఇలవేల్పు అని.. కూటమి ప్రభుత్వ హయాంలో సింహాచలం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే భక్తుల కోసం దేవస్థానం అన్ని విధాల ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సింహాచలంలో జన్మించిన తనకు స్వామిని నిత్యం సేవించుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు.. అలాగే ప్రతి ఏటా అప్పన్న అలంకరణలతో కూడిన క్యాలెండర్ రూపకల్పన చేసి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మాధవ్‌ను గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే వెలగపూడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు



ఆరిలోవ, జనవరి 1, ప్రభాతవార్తన

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం విశాఖ తూర్పు నియోజక వర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబును 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్య నారాయణ, వార్డు అధ్యక్షులు ఏడు వాక సన్యాసిరావు ఆధ్వర్యంలో వార్డు నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, తెలుగు యువత అధ్యక్షులు వడిసెల శ్రీను, తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, తురకపూడి మోహన్ కృష్ణ, యల్లమిల్లి రామకృష్ణ,రెడ్డి రాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు.

## బీజేపీ అధ్యక్షులకు పద్మనాభం మండల బిజెపి ఇన్చార్జ్, అధ్యక్షుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

పద్మనాభం, జనవరి 1, ప్రభాతవార్తన



నూతన ఆంగ్ల సంవత్సర సంవత్సర సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశురామరాజులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పద్మనాభం మండల బిజెపి ఇన్చార్జి రూపాకుల రవికుమార్, మండల అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో మండల బీజేపీ ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో పద్మనాభం బిజెపి మండల ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకట్రావు, క్రియాశీల సభ్యులు చప్ప కృష్ణ, గంగిరెడ్ల సురేష్ పాల్గొన్నారు.

## విఎంఆర్డిఏ చైర్మన్‌కు పుస్తకాలు పెన్నులతో శుభాకాంక్షలు



విశాఖపట్నం, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలు విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో విఎంఆర్డిఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ పిలుపు మేరకు సీనియర్ జర్నలిస్ట్ నాయుడు హాజరై, చైర్మన్‌కు పుస్తకాలు, పెన్నులు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విఎంఆర్డిఏ ఆధ్వర్యం లో విశాఖ నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సీనియర్ జర్నలిస్ట్ అభినందించారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా జరుగుతున్న చర్యలు ప్రశంసనీయమని తెలిపారు. అలాగే, విశాఖపట్నం పర్యాటక పరంగా దేశంలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతుందనే నమ్మకాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. విఎంఆర్డిఏ చేపడుతున్న ప్రణాళికాబద్ధ మైన అభివృద్ధి పనులు నగరానికి మరింత గుర్తింపు తీసుకువస్తాయని పేర్కొన్నారు.



## పేదలకు దుప్పట్లు పంపిణీ

ఆరిలోవ, జనవరి 1, ప్రభాతవార్త

పాత డైరీఫార్మ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ నగర్‌లో గురువారం ఆనంద్ మార్గ ఆశ్రమంలో నూతన సంవత్సరం పురస్కరించుకుని 350 దుప్పట్లు పేదలకు పంపిణీ చేశారు. అనంతరం ధ్యాన శిబిరం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆచార్య సౌమ్యనం ద అవధూత ఆధ్వర్యంలో జరిగింది. నగరంలో ఉన్న ఆనంద మార్గ సభ్యులు భజన, ధ్యానం కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. ఆచార్య సౌమ్యంద మాట్లాడుతూ మానవ జన్మ చాలా విలువైనదని దాన్ని సార్థకత చేసుకోవాలని కోరారు. స్మార్ట్ వార్త సంపాదకులు పూజారి రవి, ఆనంద్ మార్గ్ సీనియర్ సభ్యులు వైఎస్ ్రాజు, వై.ఎస్.రాజు, ఆర్‌ఏ పాత్రో, ఉష, చలం కళ్యాణి, పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. సభ్యులందరూ సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. ఆనంద వాణిని సభ్యులు చదివారు.

## పద్మనాభంలో భక్తి శ్రద్ధలతో కుంతీమాధవస్వామి నవనీతోత్సం

పద్మనాభం,జనవరి 1, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో అనంతపద్మనాభస్వామి కొండ దిగువన వేంచేసియున్న కుంతీమాధవస్వామి ఆలయంలో గురువారం ఆలయ ఈఒ.పిఎల్ఎన్ రాజు ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో స్వామి వారికి నవనీతోత్సవంను భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. ముందుగా స్వామివారికి ఆలయ అర్చకులు సీతారామాంజనేయస్వామి, వెంకటాచారులు, పవనకుమార్ సుమారు ఇరవై కేజీల వెన్నతో ఆకర్షణీయంగా అలంకరించారు.అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ తాలాడ పాప, ఎంపీటీసీ లక్ష్మి ్మ, నాయకులు పద్మనాభం, ఎర్రినాయుడు, ఎర్రిబాబు, పైడిరాజు, సన్నిబాబు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఆంగ్ల నూతన సంవత్సరంపై తగ్గిన జోష్



పద్మనాభం, జనవరి 1, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామీణ ప్రాంతాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలలో ప్రజలకు, యువతీ యువకు లకు జోష కానరావడం లేదు. గతంలో వారం రోజుల ముందుగా ఈ నూతన సంవత్సర వేడుకలకు చేసుకున్న ఏర్పాట్లు ఈ సంవత్సరం బుధవారం రాత్రి, గురువారం కానరాలేదు. అలాగే గ్రామాలలో ప్రతి వీదిలలో ఉన్న సిసీ రోడ్లు పలు రకాల రంగవల్లతో కనిపించేవి. నేడు మొక్కుబడిగా రంగవల్లు వేసారు. ఇలాగున ఈ ఆంగ్ల సంవత్సరంపై మోజు తగ్గాలని పెద్దలు కోరుకుంటున్నారు. అయితే మండ వైసీపీ కార్యాలయంలో ఎంపీపి రాంబాబు, పార్టి అధ్యక్షుడు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వెడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటచేసారు. అధికారులు ఎంపీపి కె.రాంబాబుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ అధ్యక్షులు మాధవకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పద్మనాభం నాయకులు

పద్మనాభం, జనవరి 1, ప్రభాతవార్త



రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎల్ఎన్ మాధవకి గురు వారం విశాఖపట్నంలో పద్మనాభం మండల బిజెపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షరాలు తమటపు నాగమణి, నాయకులు రవికుమార్, సోమేశ్వరరావు, వెంకటరావు, పేర్రాజు, శ్రీనివాసరావు, పాలూరి క్రష్ణారావు, హంస మహేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## నార్త్ జోన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



మాధవధార, జనవరి 1, ప్రభాతవార్త

విశాఖ నగర అభివృద్ధి దిశగా, జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వస్థీకరణ చేయడం జరిగిందని ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం మాధవధార వుడా కాలనీలో గల నార్త్ జోనల్ కార్యాలయాన్ని జోనల్ కమిషనర్ రాము, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి ప్రారంభించారు. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాల యాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా మాధవదార కూడా కాలనీలో నూతనంగా నార్త్ జోన్ జోనల్ కార్యాలయాన్ని జీవీఎంసీ కమిషనర్‌తో కలిసి ప్రారంభించా మని తెలిపారు. ప్రజలకు చేరువలో రాజకీయ నాయకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫలాలు అందరికీ అందుతాయిని తెలిపారు. అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లా డుతూ జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాల యంలో ప్రజలు ప్రభుత్వం అందించిన సేవలను వినియోగించుకోవాలని, అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సేవలను ప్రజలకు అందించేలా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. నార్త్ జోను నూతనంగా ఏర్పాటు అయినందున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా సచివాలయ కార్యదర్శులు ప్రజలకు తెలియపరచాలని కమిషనర్ ఆదేశించారు. త్వరలో జరగబోయే నార్త్ జోన్ జోనల్ స్థాయి సమీక్షకు, ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు తెలియపరచి నార్త్ జోన్‌లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర ప్రతిపాదనలకు సంబంధించి నివేదికలను తయారుచేసి సిద్ధంగా ఉంచాలని జోనల్ కమిషనర్ రాముకు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో నార్త్ జోన్ జోనల్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అగనంపూడి హాస్పిటల్ శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులకు బట్టలు పంపిణీ

అగనంపూడి, జనవరి 1, ప్రభాతవార్త




అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో నూతన సంవత్సరం సందర్భంగా వార్డు మాజీ కార్పొరేటర్ దుల్ల లక్ష్మీ ్మ రామ నాయుడు, హాస్పటల్ సూపరెంటెంట్ గోపికృష్ణ చేతుల మీదగా శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందికి బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మదర్ తెరిసా నివాళులర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్‌లో పేద ప్రజలకు అనేక సేవలు చేస్తున్న సిబ్బందికి ప్రతి సంవత్సరం కూడా బట్టలు ఇవ్వడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లిపాక అప్పారావు, కోసూరి తత్తరావ్ అట్ట అప్పారావు, డొక్కా రమేష్, కొర్రారి జగదీష్, బొబ్బరి పెంటారావు, కరణం శ్రీను, కారణం సన్నీ అతి ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన జిల్లా కలెక్టర్



అనకాపల్లి జనవరి 1, ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ న్ అన్నారు. గురువారం సబ్బవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం వసతిగృహంలో విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులతో ఉంటే ఎక్కడలేని ఆనందం ఉంటుందని, వారందరూ సంతోషంగా ఉండాలని ప్రభుత్వం అధికారుల యొక్క సంకల్పం ఉంటుందన్నారు. విద్యార్థులతో గడపడం ఎంతో సంతోషంగా ఉందని పిల్లలు చూస్తుంటే ఎక్కడలేని ఆనందం నాకు కలుగుతుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి అవసరాలు ఉన్న నేను తీర్చేందుకు సిద్ధంగా ఉంటానని జిల్లా అధికారులు కూడా ఎప్పటికప్పుడు వారి బాగోగులు చూసుకుంటారని ఆమె తెలిపారు. ఆమెతోపాటు జిల్లా అధికారులు స్థానిక రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి ఎంవీపీ కాలనీ లోని ఆయన నివాసానికి గురువారం జనం పోటెత్తారు. నాయకులు, కార్యకర్తలు, అధికారులు, శ్రేయోభిలాషులతో గంటా కార్యాలయం కిటకిటలాడింది (విశాఖపట్నం, ప్రభాతవార్త)

ong-6_ong-6.qxd 1/1/2026 11:09 PM Page 1







# చిత్తశుద్ధితో పునరంకితమై విధులు నిర్వర్తించండి

- ప్రభుత్వానికి జిల్లాకు మంచి జరిగే విధంగా అధికారులు పనిచేయాలి: కలెక్టర్
- కలెక్టర్‌కు వెల్లువెత్తిన న్యూ ఇయర్ శుభాకాంక్షలు

**పాడేరు,జనవరి 1: ప్రభాతవార్త:**
అల్లూరి జిల్లా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో, నిభద్దతతో విధులకు పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం తన క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరం(2026) ప్రారంబం నేపధ్యంలో జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల ప్రజల పట్ల ప్రేమాభిమానాలు ప్రదర్శించి వారికి కావలసిన సేవలు అందించటానికి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి అన్ని శాఖాల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారానికి దిసాగా పని చేయాలని కోరారు. కలెక్టర్‌ను పుష్పగుచ్చాం మిచ్చి కలసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు, అభినం దనలు తెలిపిన వారిలో జిల్లా సూపర్ ఇంటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్, స్థానిక ప్రజా ప్రతిని ధులు, ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటి డిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా, ఇంచార్జి డిఆర్ఓ అంబే ద్కర్, ఇంచార్జి ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వ రరావు, సర్వే అండ్ లాండ్స్ అధికారి, వారి సిబ్బంది, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది, రెవిన్యూ పరిపాలనాధికారి, వారి సిబ్బంది, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సంఘలు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, ఫారెస్ట్,పోలీస్ వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్, కాఫీ శాఖ అధికారులు వారి సిబ్బంది, జిల్లా పంచాయతి అధికారి, వారి సిబ్బంది, ఐటిడిఎ కార్యాలయపు సహాయ ప్రాజెక్ట్





అధికారి,వారి సిబ్బంది, డిఆర్డిఎ పిడి, వారి సిబ్బంది, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు వారి సిబ్బంది, జిల్లా విశ్వశాఖాదికారి వారి సిబ్బంది, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలు 2026 కరపత్రాలు, రెవిన్యూ శాఖ నూతన డైరీ, 2026 సంవత్సర గోడ కేలండర్లను ప్రారంభించి జిల్లా కలెక్టర్ విడుదల చేసారు.

## అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఎటపాక: జనవరి 1 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని నెల్లి పాక గ్రామంలో వెంచియున్న భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం భక్తుల ఆరాధ్య దైవం అయిన శ్రీ త్రిముఖ ప్రసన్న దుర్గా దేవి అమ్మవారి ఆలయం లో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారుజామున అమ్మవారికి గోపూజ, పంచామృతల తో అభిషేకం అనంతరం విశేషమైన కుంకుమ పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి వారి కోరికలు తీర్చాలి అని నూతన సంవత్సరంలో ఆయుషరోగ్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలి అని అమ్మవారిని కోరుకున్నారు. ఈ పూజ కార్యక్రమం లో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడేరు సర్పంచ్ ఉషా రాణి,సుబ్బారావుకు శుభాకాంక్షలు వెల్లువ



**పాడేరు,జనవరి1, ప్రభాతవార్త:**
నూతన సంవత్సరం సందర్భంగా పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొత్తగల్లి ఉషారాణి కి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు లకు ప్రజా ప్రతినిధులు,వార్డు మెంబర్లు,తెలుగుదేశం పార్టీ నాయకులు,పాడేరు పట్టణ వర్తకులు,వివిధ శాఖల ఉద్యోగులు పులబోకెలకు అందజేసి శాలువాలు కప్పి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.దీంతో పంచాయితీ కార్యాలయం కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి రాము నాయుడు, పలువురు ఉద్యోగులు,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ శుభాకాంక్షలు వెల్లువ



**పాడేరు,జనవరి1, ప్రభాతవార్త**
పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నూతన సంవత్సరం శుభాకాంక్షలు వెల్లు వెత్తాయి.పాడేరు పట్టణం తలారిసింగిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నివాసానికి వై సి పి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు,ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ శాఖల ఉద్యోగులు, స్థానిక వ్యాపారులు తదితరులు వెళ్లి పులబోకెలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరిస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**డుంబ్రిగుడ: జనవరి: 01: (ప్రభాతవార్త):**
మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి అల్లూరి యూత్ సభ్యులు కేకును కట్ చేసి ఒకరికొకరు తీపిని పంచుకుంటూ వేడుకలను జరుపుకోగా, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలతో క్రైస్తవ సోదరి, సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మండల అధికారులకు సచివాలయ సిబ్బంది సత్కారించారు.

## పలువురు నేతలకు శుభాకాంక్షలు తెలిపిన దారేల సర్పంచ్ పాంగి

**ముంచంగి పుట్టు జనవరి 1 (ప్రభాతవార్త)**
2026 నూతన సంవత్సరం సందర్భంగా అనకాపల్లి జిల్లా కేంద్రం లో అనకాపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ , మాజీ మంత్రి గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, పాడేరు టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి లను పాడేరు డివిజన్ నాయకులు, దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి







పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు, మాజీ సర్పంచ్ వాసుదేవ్, టిడిపి నాయకులు కర్ర అప్పిబాబు, మురళి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.టీ.ఎఫ్.క్యాలెండర్ ఆవిష్కరణ



**గూడెంకొత్తవీధి,జనవరి 1 (ప్రభాతవార్త)**
మండలంలోని ఉపాధ్యాయ యూనియన్ సంఘం (ఏ.పి.టి.ఎఫ్) క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గూడెం కొత్తవీధి మండల విద్యాశాఖ అధికారులు డి.గోవింద పడాల్, కే.రామన్న,మాజీ మండల విద్యాశాఖ అధికారి టి.సత్యనారాయణ లకు పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు ఏ.పి.టీ.ఎఫ్ డైరీ ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.టీ.ఎఫ్ జి.కె వీధి మండల అధ్యక్షులు కే.పెద్దబ్బాయి, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ,మహిళా అధ్యక్షురాలు ఎస్.రాజేశ్వరి మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం కొత్త జిల్లాపై మహిళలకు ఎంపీడీవో అవగాహన..




**అడ్డతీగల, జనవరి 1, ప్రభాతవార్త**
అడ్డతీగల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు కొత్త జిల్లా కొత్త సంవత్సరం ప్రగతికి నాంది అనే విషయం పై ప్రజలలో చైతన్యం కలిగించే విషయమై ఎంపీడీవో కుమార్ అవగాహన కల్పించారు. కొత్త జిల్లా పోలవరం వలన పరిపాలన పరంగా మంచి అభివృధి చెందే అవకాశం ఉన్నదని మహిళలకు తెలియజేశారు. గతంలో పాడేరు వెళ్లి మన సమస్యలు చెప్పుకొని తిరిగి వచ్ఛ్నేదుకు చాలా వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్ళమని, ఇప్పుడు ఆ విధమైన దూరం తగ్గి మన సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని ఎంపీడీవో తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లోని మోలిక సదుపాయాలు కూడా వేగంగా నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఉందని ఎంపీడీవో తెలిపారు. అంతే కాకుండా జిల్లా అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం, బి.అప్పారావు సీసీలు వివోఏలు డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

- గిరిజనుల అభివృద్ధికి మరింత కట్టుబాటుగా ముందుకు సాగుతాం
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,జనవరి1, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పాడేరు ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ అధికారులు,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, గత ఏడాది గిరిజనుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పన, సహకార సంస్థ బలోపేతం దిశగా చేపట్టిన కార్యక్రమాలకు ప్రజల నుంచి లభించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో గిరిజనుల ఆర్థిక అభివృద్ధి, స్వావలంబన, మార్కెటింగ్ సదుపాయాల విస్తరణ, సహకార సంస్థల ద్వారా మెరుగైన ధరలు కల్పించేలా మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ, గిరిజన ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అన్ని వర్గాల సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరం గిరిజన కుటుంబాలకు శుభప్రదంగా, అభివృద్ధికి దారితీసేదిగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు సాయిరాం రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు, రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ సుబ్బారావు, సర్పంచులు బాకూరు వెంకట రమణ రాజు, పాండురంగ స్వామి, శశి భూషణ్ నాయుడు, సత్యనారాయణ కంబిడి సరోజ, ఎఎం సివైస్ చైర్మన్ జ్ఞనా ప్రకాష్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ సర్పంచులు రామలింగం వాసుదేవరావు వంతల పూర్ణ వెంకట్రావు చెడ్డ లక్ష్మి మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న మాజీ ఎంపీటీసీ నూకరాజు టీడీపీ మహిళా నాయకులు ద్రౌపతి కలవతి నూకరత్నం ధీన కుమారి సౌజన్య విజయకుమారి సూర్యకాంతం జనసేన వీర మహిళా రత్న ప్రియా టీడీపీ నాయకులు మాంద్యగురు స్వామి రమేష్ మురళి త్రినాధ్ అచ్చిబాబు నరసయ్య సురేష్ కమలాకర్ మహేష్ అభీమానులు కార్యకర్తలు శ్రేయభిలాసులు తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## నిరుపేద పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**గూడెం కొత్త వీధి జనవరి 1 (ప్రభాతవార్త)**



మండలంలోని రింతాడ గ్రామంలో పాంగి రాజు,చిన్నారి, దంపతులు పొట్టు కూటి కోసం పిల్లలను వాళ అమ్మమ్మ చెంత వదిలి వెళ్ళటం జరిగిందని. ఈ విషయం తెలుసుకున్న మన్యపుత్ర యువజన సంఘం సభ్యులు ఆ నిరుపేద పిల్లలకు బట్టలు, నిత్యవసర సరుకులను ఈ నూతన సంవత్సరను పురస్కరించుకొని వారికి అందజేశారు. రింతాడ పంచాయతీ ఇంద్రానగర్ కొత్తూరు గ్రామానికి చెందిన పాంగి రాజు,చిన్నారి దంపతులు బాపట్ల జిల్లా చిన్నగంజంలో రొయ్యల చెరువు పనికి వెళ్ళగా, పిల్లలను అమ్మమ్మ ముక్త వద్ద వదిలి వెళ్ళటంతో కటిక పేదరికంలో ఉన్న విషయం తెలుసుకున్న మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు సోమేశ్ కుమార్ (ఉప సర్పంచ్) సంఘ కార్యదర్శి రాజేష్ కుమార్ (పిశా కార్యదర్శి) సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు మరియు సంఘ సభ్యులు చంద్రశేఖర్,శివాజీ పిల్లలకు చేయూతను అందించడం జరిగింది. ప్రభుత్వం తరపున వీరి తల్లిదండ్రులకు గాని పిల్లలకు గాని ఎటువంటి ప్రాథమిక ధ్రువపత్రాలు లేకపోవటంతో ప్రభుత్వ అధికారులు దీని మీద స్పందించి ఈ పిల్లలకు ధ్రువపత్రాలు మంజూరు చేసి వారి విద్యను అభ్యసించేందుకు అన్ని రకాలుగా చేతివ్వాలని జిల్లా కలెక్టర్ మరియు శిశు సంరక్షణ శాఖ వారిని కోరుతున్నట్టుగా తెలిపారు.

## ప్రజల భాగ్య సామ్యంతో జిల్లా అభివృద్ధికి అధికారులు పునారంకితం కావాలి

- జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్,పీ ఓ తిరుమణి శ్రీపూజ

**పాడేరు,జనవరి1, ప్రభాతవార్త:**



జిల్లా అభివృద్ధికి ప్రజలతో కలిసి అధికారులు, సిబ్బంది పునరంకితం కావాలని జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం తన క్యాంప్ కార్యాలయంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని (2026) ఆహ్వానించిన నేపధ్యంలో జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది జాయింట్ కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో పుష్ప గుచ్ఛలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చేరే విధంగా అన్ని శాఖాల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఇందుకు ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలతో ప్రభుత్వ అభివృద్ధి పథకాలు అమలుకు కృషి చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారానికి అందరు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వారికి పుష్పగుచ్చాం మిచ్చి కలసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన వారిలో స్థానిక ప్రజా ప్రతినిధులు,ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి, పరిపాలన అధికారి, సిబ్బంది,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది, రెవిన్యూ పరిపాలనాధికారి, వారి సిబ్బంది, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల సంఘలు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, ఫారెస్ట్,పోలీస్ వ్యవసాయ, ఉద్యా నవన, సెరికల్చర్, కాఫీ శాఖ అధికారులు వారి సిబ్బంది, జిల్లా పంచాయతి అధికారి, వారి సిబ్బంది, డిఆర్డిఎ పిడి, వారి సిబ్బంది, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు వారి సిబ్బంది, జిల్లా విశ్వశాఖాదికారి వారి సిబ్బంది, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓను శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు నాయకులు



**డుంబ్రిగుడ: జనవరి:01:(ప్రభాతవార్త):**
మండల కేంద్రంలో గురువారం సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి ( డీఈఓ) రామకృష్ణను స్థానిక ఎంఈఓ 2 జి గేన్ను, పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అంద జేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది గిరి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటుపడాలని ఆయన సూచించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గిరి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఏ చిన్ని బాబు, కార్యదర్శి పోలన్న, నాయకులు ఎస్ రాజు,టి రాజు,ఏ కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకీ నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



**పాడేరు,జనవరి1, ప్రభాతవార్త:**
నూతన సంవత్సరం శుభ సందర్భంగా పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు కీ పలు పార్టీల ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పలు గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయ, ఉద్యోగ ప్రజా సంఘాల నాయకులు, మీడియా మిత్రులు,అభిమానులు, కార్మికులు, కుటుంబ సభ్యులు స్నేహితులు మరియు శ్రేయభిలాసులు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు,

## పోలవరం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి




**రంపచోడవరం. జనవరి 1, ప్రభాతవార్త**
నూతన జిల్లా పోలవరంలో అధికారులు, సిబ్బంది తమ ఆఫీస్ కార్యాలయాలలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం స్థానిక జిల్లా నీటి యాజమాన్యం సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాలో గిరిజన ఆదివాసీలు జీవన ప్రమాణాలు పెంచడానికి వనరులు పుష్కలంగా ఉన్నాయని సమృద్ధిగా ఉన్న ఈ వనరులను నిబంధనలు మేరకు ప్రజల ప్రజల అవసరాలకు వినియోగిస్తే గిరిజన అభివృద్ధి సాధ్యమని అన్నారు. పోలవరం 12 మండలాలలో ఉపాధిహామీ పథకం క్షేత్రస్థాయిలో అమలుకు మంచి అవకాశం ఉన్నందున సిబ్బంది సహకారంతో గ్రామీణ శ్రామికుల అభివృద్ధికి కృషి జరగాలని అన్నారు. రానున్నారోజుల్లో ఉపాధిహామీ పథకం అమలులో పోలవరం జిల్లాని రాష్టంలో ప్రధమస్థానంలో ఉంచడానికి సిబ్బంది అందరు సహకరించాలని శ్రీనివాస విశ్వనాథ్ పిలుపునిచ్చారు. కార్యమంలో ఏపీఓలు సత్యనారాయణ, స్వామి, రెడ్డిబాబు, ప్రకాష్, చినబాబు, సురేష్ తదితరులు ఉన్నారు

## పోలవరం జిల్లా స్థానిక గిరిజనులకు మేలు: కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు,జనవరి1, ప్రభాతవార్త:**
అల్లూరి జిల్లా విభజనపై కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లాల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ మీడియాతో మాట్లాడారు. కొత్తగా ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పడిన పోలవరం జిల్లా వల్ల రంపచోడవరం పరిసరాల ప్రజలకు పరిపాలన సౌలభ్యం ఉంటుందన్నారు. అలాగే చింతూరు డివిజన్ 4 మండలాల ముంపు పరిధిలో ప్రభుత్వ పునరావాస పరిహారాలు వెంటవెంటనే ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. పోలవరం జిల్లా 12 మండలాల తో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కొత్త జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వం ఐదు కోట్లు మంజూరు చేసిందని రంపచోడవరంలో ఐటిడిఏ, పీఎంఆర్సి భవనాలు వినియోగించుకుంటామని చెప్పారు. అలాగే అల్లూరి జిల్లా 11 మండలాలకు కుదిరించబడిందని దీనితో ఏడు లక్షల జనాభా కలిగిన గిరిజనులకు పరిపాలన సౌలభ్యం సులభముగా ఉంటుందన్నారు. ప్రజలు జిల్లా విభజన వలన ఎంతో లాభం కలుగుతుందని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ..




**ముంచంగిపుట్టు జనవరి 1(ప్రభాతవార్త)**
అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారులు 1, 2 క్రిష్ణ మూర్తి, త్రినాథరావు సంయుక్తంగా యుటిఎఫ్ 2026 దైనందిని, క్యాలెండర్, స్టిక్కర్స్ జీవో బుక్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండలాధ్యక్షులు రాజు మాట్లాడుతూ: ఈ సంవత్సరం విద్యాశాఖకు మంచి ఫలితాలు రావాలని అదేవిధంగా విద్యారంగ సమస్యల పట్ల మరింత పోరాటాలు చేసి ఉపాధ్యాయులకు రావాల్సిన న్యాయబద్ధమైన డిఏలు, పెండింగ్ బకాయిలు, పిఆర్సి సాధన, టెట్ నుంచి మినహాయింపు, సిపిఎస్ రద్దు తదితర వాటిపై సమరశీల పోరాటాలు సాగిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కార్యాలయ అధిపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రాజు, ఎస్ గోపి, కార్యవర్గం ఏ.ధనుపతి, కే శ్రీనివాసమూర్తి, ఆర్ పుందరీ, కే సూర్యనారాయణ, కే.తిరుపతిరావు, కే. దాసయ్య, రంజిత్ జిల్లా కార్యదర్శి జి.ప్రసాద్ పాల్గొన్నారు.

## యూనిటి ఫర్ చారిటి ట్రస్ట్ పాల డబ్బాల వితరణ




**డుంబ్రిగుడ: జనవరి: 01: (ప్రభాతవార్త):**
తల్లి అనారోగ్యం బారిన పడడంతోపాటు తల్లిపాలకు దూరమైన చంటి బిడ్డకు పాల డబ్బాలను యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు ప్రతినిధులు అరుకులో వితరణ చేశారు. గుంటగన్నెల పంచాయతీ కూనపుట్టు గ్రామానికి బాలింతరాలు కాంతమ్మ అనారోగ్యం బారిన పడింది తల్లిపాలకు దూరమైన చంటి బిడ్డ పాలకు దూరమవ్వడంతో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర ట్రస్టు దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ట్రస్టు ప్రతినిధులు నీలి నారాయణ, మేరి జోస్పిన్ బాధిత కుటుంబానికి పాల డబ్బాలను వితరణ చేశారు. ప్రతినెల చంటి బిడ్డకు పాల డబ్బాలను పంపిణీ చేస్తామని వారన్నారు. ఆ సంఘం నాయకుడు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.